
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



22-2-80
75

కలకలలాడే
ముఖ కళకోసం కలికి కంటికి కాటుక




everest/79/SH/117-tl

శింగార్
డీలక్స్ కాజల్ (కాటుక)

దక్షిణభారతీయస్త్రీల కళ్ళల్లో కోటికాంతులను విరియింపజేసేందుకు

లోకంపోకడ



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 – 1972]
శుక్రవారం : 22-2-'80
సిద్ధార్థినామ సం. ఫాల్గుణ శు. సప్తమి
సంపుటము 73 : సంచిక 26
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అన్నిటికన్నా ఎక్కువ శుభ్రత,
అన్నిటికన్నా తక్కువ ధరకు



ఇతర అన్ని డిటర్జెంట్ బార్లకంటే ఎంతో
ఎక్కువ ఉత్తమమైనది, ఎంతో ఎక్కువ
ఆదానిచ్చేది మరియు సబ్బులకంటే 1½ రెట్లు
ఎక్కువ శక్తివంతమైనది.

నీలి రంగు 卐 స్వస్తిక్
డిటర్జెంట్ ఉతుకే బార్

ఒక మారు స్వస్తిక్ బార్... మరి ఎప్పటికీ స్వస్తిక్ బార్

Shilpi DM 32 A/79 Tel.

సీరియల్

దిగిరాని స్వర్గాలు

ఆకెళ్ల వెంకట సూర్యనారాయణ * కెవస్సీ

13

తండ్రి నుదుటి మీద చేయి వేసి చూసింది రాధ. ఒళ్ళు కాలిపోతోంది. పది రోజులుగా మంచం దిగలేదు రామయ్య. ఇంట్లో ఉన్న కాస్తో కూస్తో డబ్బూ, అమ్మగలిగిన వస్తువులూ అన్నీ వెళ్ళిపోయాయి. ఏం చెయ్యాలో తోచటం లేదు రాధకు. ఏం చెయ్యటం? ఏదిదారి?? అన్నయ్యకు టెలిగ్రాం ఇస్తే? దానికైనా డబ్బు కావాలి!

గీతనుకాని, కుసుమనిగాని అడగాలనిపించినా, అంతరాత్మ అంగీకరించలేదు. ఏనాడూ ఏ పరిస్థితిలోనూ ఎవరినీ అర్థించలేదు రాధ.

మళ్ళీ తండ్రి నుదుటిమీద చెయ్యేసి చూసింది. లోపలి కెళ్ళి పరిపడే గుడ్డ తడిపి నుదుటి మీద వేసింది.

తెల్లవారబోతోంది. కాస్తే వయితే డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళొచ్చు. కానీ డబ్బెలా?

నీరసంగా కదిలాయి రామయ్య పెదవులు. అతనేదో అంటున్నాడు చెవి ఆనించి విన్నా, స్పష్టంగా ఏమీ వినిపించలేదు. అర్థం కాలేదు.

రాధ కళ్ళవెంట నీళ్ళు కాలువలు కట్టాయి. ఏదో ఒకటి చెయ్యాలి! తండ్రిని బ్రతికించుకోవాలి! పక్కింటి సుబ్బమ్మగారిని పిలిచింది రాధ.

"నాన్నగారిని కాస్త చూస్తూ ఉండండి. పది నిమిషాల్లో వచ్చేస్తాను!"

"ఎక్కడికమ్మా రాధా? డాక్టరు దగ్గిరికా?"

తలవూపి వీధిలోకి వచ్చేసిందికాని, ఎక్కడికెళ్ళాలో అప్పటికింకా నిర్ణయించుకోలేదు రాధ. వెంకటాచలం వరప్రసాదరావు గాత్రలకి వెళ్ళాడు ఎలగూ గీత దగ్గరకుండదు గనక అడిగి లాభం లేదు. కుసుమ దగ్గర

(గత సంచిక తరువాయి)

వుండవచ్చు. అడిగితే కుసుమనే అడగాలి. గబగబా కుసుమావాళ్ళ బంగళాకేసి నడిచింది రాధ. ఆమె మనసులో లక్ష ఆలోచనలూ... కోటి భయాలూ. తిన్నగా బంగళా గేటు దగ్గర ఆగింది.

ముగ్గులు పెడుతున్న మంగమ్మ, అంత తెల్లారగట్టే వచ్చిన రాధను చూసి ఆశ్చర్యపోతూ "రండమ్మా!..." అంది.

"వుందా కుసుం."

"వుందారమ్మా..."

లోపలికి నడిచింది రాధ. ఇంకా ఎవరూ నిద్ర లేచినట్లు లేదు. మేడ దిక్కుతో తూంటే భారతి కనిపించింది.

"అరె—రాధా... పొద్దున్నేవొచ్చేవు..."

"కుసుం—"

జరిగిన కథ—5 : రాధ, కుసుమ, గీత, ప్రాణస్నేహితులు. రాధతండ్రి రామయ్య కూతురు పెండ్లి చేయలేని స్థితిలో వుంటాడు. కుసుమ సంపన్నురాలయినా తాను ఒక మనసున్న, సామాన్యమైన మనిషిని చేసుకుంటాననుంటుంది. గీత ఒక ఉన్నతాధికారిని చేసుకోవాలనుకుంటుంది. సహాయం చేసే స్థితిలోవున్నా, చేయలేనని ఉత్తరం వ్రాస్తాడు రాధ అన్న రామం. బలవంతం చేయబోయిన గీత అన్న బొబ్జి బారి నుండి బయట పడుతుంది రాధ. గీతను ప్రేమిస్తున్నానని ఆమె వెంట పడుతుంటాడు ప్రతాప్. రాధ పెండ్లి ఆగిపోతుంది. ప్రతాప్ తల్లిదండ్రులు కుసుమను చూసుకోవటానికివస్తున్నారని చెప్తాడు లక్షింపతి. ప్రతాప్‌తో గీత పెళ్ళి నిశ్చయమవుతుంది. రామారావును పెళ్ళి చేసుకొంటానని తన తండ్రితో చెబుతుంది కుసుమ.

"మేడమీదుంది—"

"పిలుస్తారా?..."

రాధవంక ఆశ్చర్యంగా చూస్తూనే మేడ దిక్కిన భారతి, అయిదు నిమిషాల్లో తిరిగొచ్చింది.

"లేచింది కుసుం. కాని, తలుపు తియ్యటం లేదు."

"నేనొచ్చానని చెప్పారా?"

"చెప్పేను. అయినా, తలుపు తీయటం లేదు."

రాధ ఆశ్చర్యపోయింది. కుసుమ అలా ఎప్పుడూ చెయ్యలేదు.

"నేను ట్రై చెయ్యనా?"

"చూడు రాధా."

గబగబా మేడెక్కి. "కుసుమా — కుసుమా" అంటూ తలుపు తట్టింది రాధ.

"అందరూ అయింది. ఇహ నీ రాయబారమా?"

"అదేమిటి కుసుం."

"నువ్వుచెప్పినానరే, నా నిశ్చయం మారదు."

"నేను వచ్చిన పనివేరు. ముందు తలుపు తియ్యి."

"నీ ఎత్తులు నాకు తెలియనివా? సారీ, అయాం నాటిన్ మూడ్స్. యుకెన్‌గో."

ఆ తర్వాత ఎన్నిసార్లు పిలిచినా జవాబులేదు.

"అదీ వరస. రాత్రినుంచి పట్టుబట్టి కూచుంది. తలుపు తీయదు. ఇంట్లో అందరూ బ్రతిమిలాడేరు. నువ్వేంచెప్పినా వినేలాలేదు ప్రస్తుతం" అంది భారతి.

రాధ నిట్టూర్చి "ఎందువల్లా?" అంది.

సమాధానం చెప్పలేదు భారతి. ఇంటికోడలుగా ఆ విషయాలన్నీ పైవారికి చెప్పవచ్చునో లేదో తేల్చుకోలేక అలాగే ఉండిపోయిందామె.

క్షణంలో ఆమె ఇబ్బంది గ్రహించిన రాధ మెల్లదిగుతూ, 'పోనీ ఈమెనే డబ్బు అడిగితేనో' అనుకుంది.

అంతలోనే ఆ వూహను మళ్ళించేసింది.

'ఇంటికోడలు. స్వతంత్రించి డబ్బు ఎలా ఇవ్వగలుగుతుంది?' అనుకుంటూ తొందరగా వెలుపలికి నడిచింది.

తీరా ఇల్లు చేరుకునేసరికి ఆమె గుండె జల్లుమంది. ఇంటికి తాళం వేసుంది.

* * *

తాళం వేసి ఉన్న ఇంటి తలుపుల కేసి

చూస్తూ ఉండగానే రాధ మనసులో అశ అందోళనలూ, కోటి భయాలూ చోటు చేసుకున్నాయి. చప్పున ఏదో స్ఫురించి, పక్కింటి వేపు పరుగెత్తాయామె కాళ్ళు. గుమ్మంలోనే ఎదురయారు బామ్మగారు.

"బామ్మగారూ !-"

"అమ్మా- రాధా- మరే-"

"నాన్నగారి కెలా వుందండి... ఇల్లు తాళం..."

"మరే, నువ్వలా వెళ్ళావమ్మా రాధా. నేను మీనాన్నగారి పడకదగ్గరే కూచున్నాను. మాటా పలుకూ లేకుండా ఆయనలా శూన్యపు చూపు చూస్తూనే ఉన్నారు. ఐదు నిమిషాల కోసారి మాత్రం గొంతు లోంచి ఏదో గురగుర శబ్దం వినిపించేది. నాకు కాళ్ళూ చేతులూ చల్లబడి పోయాయనుకో."

"అసలింతకి ఇంటికి తాళం..."

"అదే చెప్తున్నా. చాలా గాభరా పడి పోయానమ్మా, నేను కూడా మీ నాన్న నా కండిషన్లో చూసి... అంతలో వొచ్చాడా అబ్బాయి. ఆపద్బాంధవుళ్ళా రావటమంటే అదే కాబోల్నుమరి. 'మాష్టారూ' అంటూ అలా గుమ్మంలో వొచ్చి నిల్చున్నాడా... ఇలా లోపల ఈయనున్న పరిస్థితి చూశాడా.. గాభరా పడిపోతూ- ఏమైందండీ- అంటూ లోపలికొచ్చాడు..."

"అబ్బాయా? ఎవరండీ అతనూ...?"

"అబ్బాయంటే మరీ కుర్రాడేంకాదు. పేరు... పేరు కూడా ఏదో చెప్పాడమ్మా."

"ఎవరూ? ఎలా వుంటాడూ?"

"ఇదివర కోసారి అతను మీ ఇంటికి రావటం కూడా చూశానమ్మా."

"ఎవరో గుర్తు రావటంలేదండీ బామ్మ గారూ. ఇంతకీ నాన్నగారు..."

"నాన్నగార్ని ఆ అబ్బాయే తీసుకెళ్ళాడమ్మా. ఈయన కళ చూస్తుంటే నాకు కళ్ళు తేలిపోయాయంటే నమ్మ. ఆ అబ్బాయే రిక్షా తెప్పించి హాస్పిటల్‌కి తీసుకెళ్ళాడు."

"ఏ హాస్పిటల్‌కి."

"ఇంకెక్కడికి? పెద్దాస్పత్రికే అయి ఉంటుంది."

"అతని పేరు, అదే ఆ అబ్బాయిపేరు గుర్తురావటంలేదా మీకు?"

"అదేనమ్మా చూస్తున్నా ఇంతసేపట్నుంచీ. రాధమ్మా, అయితే హాస్పిటల్ కెళ్తున్నావా నువ్విప్పుడు"

"వెళ్తున్నానండీ బామ్మగారూ."

"మరేం ఖంగారుపడకులే రాధమ్మా. నిమ్మళంగా వెళ్ళిరా. ఆ కుర్రాడు మరుకైన వాడే. మీ నాన్నను హాస్పిటల్లో జాగర్తగానే జేర్పించి ఉంటాడ్లే."


వెనకనుంచి బామ్మగారి మాటలు వినిపిస్తూ ఉండగానే, తొందర తొందరగా అడుగులు వేస్తూ రోడ్డుమీది కొచ్చేసింది రాధ.

పదునెక్కిన సూర్యకిరణాలు ఆమె కళనూ ఊహలనూ, ఆరాటాన్నీ పొడుస్తూ కెలుకుతూ హింసిస్తున్నాయి.

మనసులో లేని మనసుతో, పరుగులాంటి నడకతో, నుదుటినుంచి ముత్యాల్లా పొర్లుతున్న చెమటతో హాస్పిటల్ చేరుకుంది రాధ.

హాస్పిటల్ మెయిన్ ఎంట్రెన్సుకి ఎడం వేపునే ఉంది కాజువాలిటీ వార్డు.

చీడీలెక్కి లోపలికి వెళ్ళబోయిన రాధ కేసి పలకరింపుగా చూశాడు, కాజువాలిటీ వరండాలో అసహనంగా పచార్లు చేస్తున్న యువకుడు.



"ఇతనెక్కడో చూశాను' అనుకుంటూ ఉండగానే స్ఫురించింది రాధకు— అతను ఇదివరలో తండ్రితో మాట్లాడటానికి తమ ఇంటికి వచ్చినట్టు.

"రాధ మీరే కదూ" అన్నాడాయువకుడు, రాధ నోరు తెరిచేలోపల.

"అవును- మీరు — మూర్తి అనుకుంటాను" అంది సరిగ్గా గుర్తుచేసుకుంటూ.

"అవును. పొద్దున వేరే ఒక ఇన్వెస్టిగేషన్ కోసమని మీ ఇంటికి వచ్చాను." రాధ ముఖంలో ఆత్రుత గమనించాడతను. "నాన్నగారు బెడ్‌లో ఉన్నారు. చీఫ్ ఫిజీషియనూ, హౌస్ సర్జన్లూ అటెండ్ చేస్తున్నారు మరో గంటదాకా ఆయన్ని డిస్టర్బ్ చెయ్యకూడదన్నారు."

"సమయానికొచ్చారు మీరు. చాలా థేంక్స్!"

"అదేం మాట. రామయ్యగారు నాకు చేసిన ఉపకారంలో ఇదెంత? అయినా అవన్నీ ఇప్పుడా."

"పొద్దుట్నుంచి భయపడుతూనే ఉన్నాను. రాత్రి నాన్నగారి పరిస్థితి ఏమీ బాగలేదు. హాస్పిటల్‌కి తీసుకురావాలని నేనే అనుకున్నాను." డబ్బు లేకపోయిన కారణం అతనికి చెప్పటానికి జంకింది రాధ. "తప్పనిసరై నాక ఫ్రెండ్ ఇంటికి వెళ్ళొచ్చింది పొద్దునే."

రాధ గొంతులోని వణుకునూ, జంకునూ సరిగానే అర్థం చేసుకున్నట్టు తల ఊపాడు మూర్తి.

"సమయానికి మీరు రాబట్టి సరిపోయింది."

"ఐ డోంట్ థింక్ దేర్ విల్ బి ఏనీథింగ్ సీరియస్ అబౌట్ హిజ్ కండిషన్-" అన్నాడు మూర్తి, వివర్తో అంటున్నట్టు.

తండ్రికే ఆపదా రాకూడదని మనసులోనే కోటి దేవుళ్ళకి మొక్కుకుంది రాధ.

అటుగా వచ్చిన సిస్టర్‌ని, లోపలి పేషెంట్ గురించి వాకబు చేశాడు మూర్తి.

"ఫరవాలేదుట. అయినా మీ నాన్నగార్ని మనం చూడాలంటే, మరో అరగంటయినా ఆగాలి. ప్లీజ్ రాధగారూ! అలా దిగులు పడకండి. ఆయనకేం ఆపదుండదు ఇలాంటప్పుడే మనం ధైర్యంగా వుండాలి! ముందు మీరలా కూర్చోండి."

దిగిరాని స్వర్గాలు

బెంచిమీద కూచున్న రాధ ఆలోచనలు కట్టుతప్పిన గుర్రాల్లా విచ్చలవిడిగా పరుగులు తీస్తున్నాయి. వరండాలోనే అటూ ఇటూ తిరుగుతూ గడిపాడు మూర్తి.

రెండు మూడు సార్లు హడావుడిగా వచ్చిన సిస్టర్‌తో మాట్లాడాడు మూర్తి.

ఒకసారి ఆమె మందుల చీటీ అతని చేతుల్లో పెట్టింది.

అతను జేబు తడుముకున్నాడు. డబ్బు ఎంతుందో చూసుకుని, వెళ్ళిపోయాడు. మరో పావుగంటకి మందులతో తిరిగొచ్చాడు.

ముసుగులో చుక్కలు

చంద్రికానందస్వామి
వేదాంతోపన్యాసం
విడతెరిపిలేకుండా
దంచేస్తుంటే—
కునికిపాట్లు పడుతున్నాయి
తెల్లని ముసుగువేసుకున్న
చుక్కలు!
వేదాంతం పరాకుపంచి
తలక్రిందుగా కొబ్బరిచెట్టు
చెరువులోపాతిన చంద్రుడు
కాయలుకోసుకు చక్కాపోయాడు!

వెన్నెలకలువ

రాత్రి తెల్లవార్లూ
అలా చూస్తూ కూర్చున్నా—
కాసారజలాలు
దోసిళ్ళకొద్దీ జుర్రుకున్న
చంద్రుడు
తెల్లారిపోయినా
కలువపూవుగా మారిపోనేలేదు!

— సోమసుందర్

అంతా చూస్తూ ఉండటం కన్నా, ఏమీ కల్పించుకుని చెయ్యలేని స్థితి రాధది.

గంట అనుకున్నది గంటన్నరై, ఇక పేషంటుకేం ఫర్వాలేదన్నారు డాక్టర్లు.

మంచం మీద అపస్మారక స్థితిలో తండ్రిని చూసిన రాధకి, కడుపులో చెయ్యేసి దేవేసినట్లయింది.

"నాన్నా!" అంటూ ఏడవబోయింది.

"ప్లీజ్, రాధగారూ!" అన్న మూర్తి స్వరం ఆమె భుజాల మీదుగా వినిపించింది.

"చదువుకున్నవారు. మీరూ ఇలా బెంబేలు పడిపోతే ఎలా? మీ నాన్నగారికి వచ్చింది మరీ ప్రమాదకరమైన జబ్బేం కాదుట. కొద్దిరోజుల క్రితం ఏదో మెంటల్ షాక్ లాంటిది తగిలి ఉండాలనీ, అది లోపల్లోపలే పెరుగుతూ వచ్చి, ఇలా జ్వరంతో బాటుగా మనిషిని పడగొట్టిందనీ అంటున్నారు డాక్టర్లు. సైకియాట్రిక్ వార్డులో వారం రోజులు బెడ్‌రెస్ట్ కావాలన్నారు. అంతే. మీరేం బెంగపడిపోకండి. హి విల్ బి ఆల్ రైట్ విదిన్ నో టైమ్."

అతని మాటలతో కొంచెం ఊరటగా అనిపించింది రాధకి.

దీర్ఘనిద్రలో ఉన్నట్టు మంచంమీద పడి ఉన్న తండ్రికేసి చూడాలంటేనే ఏంతో భయం వేసింది.

తండ్రికి ఎదురైన మెంటల్ షాక్ ఏమిటి? లోపల్లోపలే పెరుగుతూ వచ్చిన ఆ మానసిక రుగ్మత ఏమిటి?

ఎక్కువ ఆలోచన అవసరం లేకుండానే, సులువుగా దొరికింది రాధకి సమాధానం.

పెళ్ళి!

అప్పుడు తన పెళ్ళే తండ్రి పాలిటి ఒక మహా సమస్యగా పరిణమించింది. పరిష్కారమైపోతుందనుకున్న ఆ సమస్య మరీ వికృతంగా తోచింది తండ్రికి. ముఖ్యంగా కుదిరిపోయిన సంబంధం తప్పిపోయే పరిస్థితి ఏర్పడటంతో. షాకే! అది గొప్ప షాకే!

తండ్రి మళ్ళీ పెళ్ళి విషయం ప్రస్తావించకుండా, ఎప్పటికప్పుడు వారిస్తూ వచ్చింది తను. కనీసం ఆ విషయం చెప్పుకోవటానికైనా ఎవరూ లేకపోయారు రాధకు. అక్కయ్య రాజేశ్వరి, అన్నయ్య రామం ఎవ్వరూ తండ్రికేసి, తనకేసి చూడరు.

నో మోర్! ఇక్కడివారి సమస్యలు వారికసలు సమస్యలుగా తోచవు. ఇలాంటి దుర్భరమైన పరిస్థితుల్లో తండ్రికి సహజంగానె

"రాధగారూ!..."

"ఊఁ..." అంది రాధ, ఉలిక్కిపడి ఆలోచనల్లోంచి తేరుకుంటూ.

"నో- నో- అలా గ్లూమీగా ఉండకండి. మీ నాన్నగారికేం ఫరవాలేదు మరో గంటకి స్పృహ వస్తుందంటున్నారు డాక్టరుగారు. మరేం భయం లేదు. రండి అలా కేంటీన్‌దాకా వెళ్ళి కాఫీ తాగొద్దాం."

"వూఁ వొద్దండి- నాకేమీ వొద్దు"- రాధ గొంతులో ఏడుపు జీర అలాగే ఉంది.

"పొద్దునే ఏమన్నా తిన్నారా?"

"వూఁ? ఆ- తిన్నాను."

"అబ్సర్డ్. నేను అడగటమే రిడిక్యులస్‌గా వుంది- ముందు మీరు లేవండి."

మరోమాట లేకుండా నడిచిందామె మూర్తి వెంట. హాస్పిటల్ వాతావరణమూ, మనుషుల రాకపోకలూ ఏమాత్రమూ కదిలించటం లేదామెను.

తండ్రి కోలుకోవాలి- సమ్మంధం తప్పిపోకముందు మనిషి ఉల్లాసంగా ఉండాలి.

కోటి దేవుళ్ళకి మొక్కుకుంటోంది రాధ, మనసులో.

కాఫీకోసం పిలిచి, టిఫిన్ తెప్పించిన మూర్తి వేపు వింతగానైనా చూడలేదు రాధ.

మౌనంగా టిఫిన్ ముగించింది.

"సారీ! మీకు చాలా ట్రబులైపోయింది" అంది, చాలా సేపటికి. "పొద్దున్నే ఎలా వచ్చారసలు మీరింటికి?"

"వేరే ఒక మిత్రుడి ఉద్యోగ ప్రయత్నంలోంచి రికమెండ్ చెయ్యగల మరో పెద్దమనిషి- ప్రస్తుతం ఎక్కడున్నారో తెలియదు మేష్టారుగారడిగితే తెలుస్తుందేమోనని వొచ్చాను."

కాఫీ పానకంలా ఉంది. తాగేసింది రాధ మౌనంగా.

మూర్తి చేసిన సాయానికి మాటల్లో కృతజ్ఞత ఎలా చెప్పాలో ఎంత ప్రయత్నించినా తోచటంలేదు

"మీ సాయానికి మాటల్లో థేంక్స్ చెప్పలేను." అందామె చివరికి- "మందులకి ఎంతయింది?" అంది వెంటనే.

"నా పరిస్థితి మరీ గొప్పగా వెలిగిపోవటంలేదులెండి. మందులు కొన్న డబ్బు తర్వాత మీ దగ్గర్నుంచి నేనే అడిగి తీసుకుంటాను." నిర్మొహమాటంగా అన్నాడతను.

మొదట ఆ ధోరణి ఎబ్బెట్టుగా అనిపించినా, ఆ మాటల వెనుక ధ్వనించిన నిజాయితీకి చకితురాలయింది రాధ.

ఇద్దరూ హాస్పిటల్‌లోకెళ్ళేసరికి. రామయ్యను కాజువాలిటీనుంచి సైకియాట్రీ వార్డులోకి తీసుకెళ్ళే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

డాక్టర్‌కి కృతజ్ఞతలు తెలుపుకుని, రామయ్యను తీసుకెళ్తున్న ట్రాలీవెంటే రాధతో బాటు నడిచాడు మూర్తి.

సైకియాట్రీ వార్డులో చాలా బెడ్స్ ఖాళీగనే ఉన్నాయి. రద్దీ కూడా అట్టే లేదు.

బెడ్‌లో పడుకోబెట్టిన అరగంటకి రామయ్యకి స్పృహ వచ్చింది.

కళ్ళు తెరిచి తనకేసి తండ్రి చూస్తూ గురుపట్టిన మెరుపు ఆ కళ్ళలో కనిపించగానే మూర్తి ఆపాలని చూస్తున్నా ఆగకుండా, "నాన్నా!" అంటూ తండ్రిని వాటేసుకుంది రాధ.

14

మధ్యాహ్నం కావొస్తోంది. మంగమ్మకు ఏమీ తోచటం లేదు. మాణిక్యాంబకూ ఏం చెయ్యటానికీ పాలుపోవటం లేదు. అప్పటికి లెక్కలేనన్నిసార్లు మేడమెట్లు ఎక్కటమూ, దిగటమూ, కుసుమ గది తలుపులు బాదటమూ, పిలవటమూ జరిగింది. చాలా సేపు జవాబు లేదు. ఆ తర్వాత కసుర్లు వినిపించాయి, విసుర్లు వినిపించాయి. కాఫీ కూడా తాగకుండా ఇంతసేపటిదాకా కుసుమ తన గదిలోనే ఉండటం మంగమ్మకూ మాణిక్యాంబకూ ఇదే తొలి అనుభవం.

ఏదో బిజినెస్ కాన్ఫరెన్సుందంటూ పొద్దునే హడావుడిగా వెళ్ళిపోయాడు లక్షింపతి. కాన్ఫరెన్సు జరిగే చోటికి ఫోను మీద ఫోను చేస్తోంది మాణిక్యాంబ. లక్షింపతి దొరకటం లేదు. దొరికినా తీరుబడిగా మాట్లాట్టం లేదు.

"నే నింకోసారెళ్ళి పిలిచొస్తానుండండమ్మా" అంటూ మేడెక్కి వెళ్ళింది మంగమ్మ.

బల్లమీద ఫోను మోగింది. రిసీవర్ తీసి "హలో" అంది మాణిక్యాంబ.

"నేను లక్షింపతిని, అమ్మాయి మేడ దిగిందా?"

"మేం లక్షసార్లు ఎక్కటమూ దిగటమూ అయింది. మీ ముద్దుల కూతురు కసరటం తప్ప- నో ఫ్రెండ్లీ యబుల్ రెస్పాన్స్."

"ఇంటికి రమ్మంటావా?"


"వొద్దు అక్కడే ఉండిపోండి. ఏ అపరాత్రికో అయినా రాకపోతారా? నేనూ ఒక గదిలో దూరి తలుపేసుకుంటాను. ఎలా వెలుపలికి రప్పిస్తారో చూస్తాను."

"పుణ్యముంటుంది. అంతపనీ చెయ్యకు. ఈ కాన్ఫరెన్స్‌తో అయామ్ రెరిబ్లీ ఫెడప్. నో అరగంటలో వచ్చేస్తున్నాను."

"థేంక్యూ, మచ్. మీ పార్ట్‌నర్స్‌తో ఎమర్జెన్సీ మీటింగేదీ తగులుకోదని ఆశిస్తాను."

"ప్రే టు ది ఆల్ మైటీ గాడ్! సీ యూ."

జాత్తు పీక్కోవలసిన సన్నివేశాల్లో ఆ



దిగిరాని స్వరాలు

ఆలుమగల మధ్య సరస సంభాషణ నడవటం వారి దాంపత్య జీవితంలోని విచిత్రం!

మేడమీంచి ఉమారమంటూ దిగొచ్చింది మంగమ్మ.

"ఏం మంగమ్మా?"

"నాకేం బాగులేదండి."

"ఏవిట?"

"ఇంకోమారొచ్చి తలుపుతట్టి పిలిస్తే బుర్ర బద్దలు కొడతానన్నారమ్మాయి గోరు."

"నే వెళ్తే నా బుర్రా బద్దలు కొడుతుందంటావా?"

"ఏమో తెలవదండి"

"అడిగి కనుక్కోలేక పోయావా? పోనీ అలా బుర్రలు బద్దలు కొట్టటానికైనా అమ్మాయి తలుపు తీస్తే బాగుణ్ను. ఏం పిల్లలో బాబూ, ప్రాణాలు తోడేస్తారు."

"అమ్మాయిగారు పాపం మనసు కష్టపెట్టుకున్నట్టున్నారండి."

"తెలుస్తూనే ఉంది. అయినా ఇక్కడ మా మనసు కష్టాలు చూసేదెవరని?... అయినా ఆయనగాని నేనుగాని అమ్మాయిని ఏమన్నామని? ... కనిపెంచిన పిల్ల కాస్త కంట్రోల్లో ఉండాలనుకోవటం తప్పా... ఎంతసేపూ తన ఊహలూ కలలూ ఆ గొడవలేగాని...ఇవతల మా గొడవలేమైనా పట్టించుకుంటోందా అమ్మాయి?... సినిమాలూ, ఇంగ్లీషూ తెలుగూ రొమాన్సు నవలలూ చదివి బొత్తిగా ఇంగితజ్ఞానం పోగొట్టుకుంటున్నారీ ఆడపిల్లలు... మోడరన్ గర్ల్స్!..."

మంగమ్మా మాణిక్యాంబా అలా మాట్లాడుకుంటూ ఉండగానే, పోర్టికోలో కారాగింది.

బ్రీఫ్ కేస్‌తో డ్రైవర్ వెంటరాగా, చకచకా వచ్చాడు లక్ష్మీపతి.

"బ్లేజర్ కోటు విప్పి మంగమ్మ చేతి కందించి– "జ్యూస్" అన్నాడు.

"ఏమంటోంది అమ్మాయి?"

"మీరే అడగండి చెప్తుంది."

లెమన్ జ్యూస్ సిప్ చేస్తూనే ఇద్దరు ముగ్గురికి ఫోన్లు చేసి బిజినెస్ గొడవలేవో మాట్లాడాడు. "ఆఁ... యాంవన్నావూ?"

"సరె బాగానేఉంది"

"ఏఁవిటి నాగుంది ?"

"పల్లారుకుతూన్న ఈగ పేరు మర్చి పోయిన సామెతగా ఉంది. ఇన్ని సళ్ళాన్నూ పిల్లలూ గుర్తుంటే ఇలా ఏందు కఘోరిస్తుంది బతుకు ?"

"షెవలెట్‌లో షికారు కెళ్ళి ఫ్యాన్సీగా చీరలకూ వాటికీ వేలకు వేలు బిల్లు చేసే లక్షింపతి భార్య నోటంట పెసిమిస్టిక్ డైలాగులు వినటం రిడిక్యులస్‌గా వుంది. కమాన్— వాటీజ్ ది ప్రాబ్లెం ? అసలు సమస్య ఏది? ఐ విల్ కమౌట్ విత్ ఏ సొల్యూషన్ వితిన్ హాఫనవర్."

"ఏం హాఫనవర్ దాటితే మళ్ళీ వేరే మీటింగేదైనా ఉందా ?"

"అది వేరే పాయింటు. ఆఫ్ కోర్స్, సాయంత్రం ఎనిమిది గంటలకి మనింట్లో గ్రాండ్ పార్టీ వొకటుంది. మోడర్న్ మెషీన్సు టూల్స్ బోంబే – మెనేజింగ్ పార్ట్నర్ లక్కావాలా సతి సమేతంగా వస్తున్నారు. కాన్ఫరెన్సు కొచ్చిన ప్రముఖుల్లో చాలా మంది కూడా హాజరవబోతున్నారు. ఈ దెబ్బతో మనంకూడా లైట్‌వెయిట్ టూల్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ వచ్చే సంవత్సరం ప్రారంభంచెయ్యటం ష్యూర్. దిసీజ్ రియలీ ఏ గోల్డెన్ ఆపర్చ్యూనిటీ. సో యు అండర్‌స్టాండ్ మై పాయింట్? ఐ డోంట్ వాంట్ ఎనీ అగ్లీ సీన్స్ ఇన్ మై హౌస్... నైదర్ డు వాంట్ మై గెస్ట్స్ టు విన్ కౌంటర్ ఎనీ అన్‌ప్లజెంట్ ఫేసెస్...దటీజ్ దట్"

"దటీజ్ రైట్. మరి మీ ముద్దుల కూతురు..."

"అలా అనకు. మన ముద్దుల ఫలితమే అది గుర్తుందా. ఆ సమ్మర్‌డాల్ లేక్‌లో... ఆ ముద్దుల ఘాటు ఏక్కువమ కుంటాను. అందుకే అమ్మాయికి చిన్న సమస్యక్కూడా హీ బెక్కువ."

"శ్!... మంగమ్మ..." అంది మాణిక్యాంబ. చిరునవ్వుతూ, సిగ్గుపడుతూ. "యాభై దాటితే రెండో యౌవనంట. యిదే కాబోలు. బొత్తిగా యిది లేకండా పోతోంది, పనివాళ్ళు వినిపోతారని కూడా లేకుండా... ఇంతేనా కాస్త అమ్మాయిని కిందికి రప్పించేదేమున్నావుందా, వెళ్ళి ట్రై చెయ్యండి చూదాం."

"మీరు పిలిస్తే ఏముంది?"

"నో రెస్పాన్స్, తలుపులు తట్టి చేతు ల్నొప్పి"

"గట్సాట్ ది వే... ఫోన్ ఎక్స్ టెన్షన్ ఎందుకు ట్రయ్ చెయ్యలేదు?" ఫోన్ అందుకున్నాడు.

"బౌనండి నాకు తోచనేలేదు."

"హలో సనమ్మా డాడీని... వాట్సిట్ డిస్కనెక్ట్ చేసేసింది!"

"మరేమనుకున్నారు... మీ ముద్దుల కూతురు..."

"నాన్సెన్స్ మన ముద్దుల—"

"శ్శ్ !..."

"డాల్‌లేక్ రెస్ట్‌హౌస్‌లో నేను ఆనాడే చెప్పాను. మరీ అంత గట్టిగా."

"శ్శ్ !..."

"అప్పుడలా అన్నేదునువ్వు...ఇప్పుడంటే ఇలా టెన్షన్స్ మధ్యన నెర్వస్ అయిపోయా ముగాని...అప్పుడు మరి ఛామింగానూ ఎనర్జిటిక్‌గానూ ఉండేవాణ్ణి కదూ! యు రిమెంబర్ యువర్ బీయింగ్ సస్పిషస్ అఫ్‌దట్ అవర్ ఆంగ్లో ఇండియన్ నైబర్ ... ఫెంటాస్టిక్ ఫిగరండాల్లట్...ఇంగ్లండులో ఏ సన్‌సాండ్ బీచ్‌లో ఉందోగానిప్పుడు..."

"అయితే నా అనుమానమే నిజమన్న మాట... అనుకున్నాను అప్పుడే అనుకున్నాను... మహానుభావా... మీ ఆ ఆంగ్లో ఇండియన్ సుందరి ఇంకా అలనాటి పద్దెని మిదేళ్ళ పడుచుగా ఉండదిప్పుడు. అదిగుర్తు తెచ్చుకుని కాస్త వర్తమానంలోకి రండి"

మళ్ళీ ఫోనెత్తాడు లక్షింపతి

"కుసుం— హియర్ సంథింగీజ్ వెరీ సీరియస్."

"వ్యాట్ ? "

"సీరియస్ - మీ మమ్మీ "

"ఆఁ...ఏఁవైంది డాడీ ?..."

"కుసుం...నువ్వువెంటనే కిందికిరా..."

"ఐనో డాడీ ... యు ఆర్ ఫూలింగ్ మీ..."

"నోనో...రియలీ సీరియస్ ... మీ మమ్మీకి పూర్వస్మృతులొస్తున్నాయి ... ఏవేవో పలవరింతలు..."

"పలవరింతలేంటి డాడీ...మమ్మీకి అలా దెప్పుడూ కాలేదే."


"నాకూ అర్థం కావటంలేదు కుసుం... నాకూ అంతా ఖంగారుగా ఉంది. ఆంగ్లో ఇండియన్ అంటోంది...డాల్ లేక్...ఘాటు ...ఏఁవేవేమిటో అంటోంది."

"ఛీ! ...ఏఁవిటండీ సిల్లీగా..." అంది మాణిక్యాంబ

"అదేఁవిటిడాడీ... మమ్మీ సుబ్బరంగా మాట్లాడుతుంటే !"

"సారీ కుసుం ... కలవరిస్తోంది మీ మమ్మీ కాదు—డాడీ...ఐ మీన్–నేనే... నీకు లక్డీవాలా తెలుసునమ్మా ?"

"ఆయనెవరు ?..."



దిగిరాని స్వర్గాలు

"నాకూ తెలీదు ... ఐమీన్ పూర్తిగా తెలీదు..."

"డాడీ..." ఫోన్‌లోనే కుసుమ నవ్వు తెరలు తెరలుగా వినిపించింది- "ఐ లైక్యూ డాడీ...ఇట్ నో మోర్ ఫూలింగ్..."

"నో మోర్, మానేద్దాం. చెప్పు కుసుం డార్లింగ్ చైల్డ్."

"రాత్రి మీరెందుకలా కోపంగా మాట్లాడారు ?"

"సో సారీ ఫర్గెటిట్. నా ఒపినియన్ నేను చెప్పాను. అడక్కున్నా చెప్పాను. ఎందుకో తెల్సా డాడీని గనుక."

"డాడీ..."

"కుసుం. యువర్ డాడీ ఈజ్ ఫరెవర్ ఫర్యూ. ఏం కావాలంటావు చెప్పు. కొండ మీది కోతిని తెమ్మంటావా ?"

"అక్కర్లేదు డాడీ. మన ఔట్‌హౌస్‌లో ఉన్న రామారావు కావాలి. ఐ లైక్‌హిమ్."

"యు లవ్ హిమ్ ఆల్సో."

"యు మే సే ఇటగైన్ డాడీ...డాడీ... యు ఆర్ మై ఫ్రెండ్, ప్లీజ్ అండర్‌స్టాండ్ మి. మీరు కోపంగా మాట్లాడినా, చూసినా ఐ గో మ్యాడ్ డాడీ... ఐ గో మ్యాడ్..."

"దట్స్ నాట్ గ్రేట్ వినవే. ఆల్‌రైట్ యు వాంట్ రామారావ్. ఈజ్ దట్ రైట్ ?"

"యస్ డాడీ."

"అతని తండ్రి లక్ష్మణరావుది చెట్టి కల్లుతాగి విస్తళ్ళొక్కే కోతి స్వభావం ఇలా అంటున్నందుకు ఏమనుకోకు. ఐ నో ఎబౌట్ హిమ్. మరిచాము, అది పిచ్చికోతి కూడాను."

"రామారావు కోతి కాదు డాడీ- నైస్ బోయ్."

"నేనెప్పుడూ తాకి చూళ్ళేదు. అయినా చూట్టానికి మరీ గొరిల్లా ఏం కనిపించడు"

"నాటీ డాడీ..."

"మరి అతని మనసు."

"చాలా మంచి మనసు డాడీ."

"కుసుం... జీవితాన్ని ఎలా తీసుకోవాలో నీకు చిన్నప్పుడే నేర్పాను. ఎలా తీసుకోవాలి కుసుం ?"

"స్పోర్టివ్‌గా డాడీ."

"రైట్ మరి రామారావూ జీవితాన్ని నువ్వు తీసుకున్నంత స్పోర్టివ్‌గానే తీసుకుంటాడా."

"ఐయామ్ షూర్ హి టేక్సిట్ ఎగ్జాక్ట్లీ దట్వే డాడీ."

"ఫైన్! వాళ్ళనాన్న ఎలాంటివాడయినా నీకేం ఫరవాలేదు."

"నేను మేరేజ్ చేసుకునేది రామారావును డాడీ"

"అదీ బాగుంది ... ఈ మేరేజ్ వల్ల ఏ ఇబ్బందులెదురైనా ... నువ్వు ఎవర్నీ బ్లేమ్ చెయ్యవా ?... ముఖ్యంగా డాడీని — మమ్మీని."

"నెవర్ డాడీ..."

"అండ్ యు హేవ్ థాట్ అఫ్ ఎవ్విరీ అదర్ థింగ్."

"యస్."

"అబ్బా . దెన్..."

"డాడీ..."

"మరో పదినిమిషాల్లో మేడదిగొస్తే — ఒక మంచి సర్‌ప్రైజుంటుంది నీకు — సీయూ కుసుం—" ఫోన్ పెట్టేశాడు లక్ష్మీపతి. "సక్సెస్—" అన్నాడు.

"ఏం సక్సెసూ ?..." అంది మాణిక్యాంబ.

"డాల్ లేక్‌లో ఆ రాత్రే అన్నాను — గుర్తుందా?"

"ఊఁ !"

"మంగమ్మా...చెన్నయ్యనిలా రమ్మను" నౌకరి, పిలిపించాడు లక్ష్మీపతి.

పదినిమిషాలకి మేడదిగి వచ్చిన కుసుమకి హాల్లోనే కనిపించింది డాడీ చెప్పిన సర్‌ప్రయిజ్ !...

లెమన్ జ్యూస్ తాగుతూ నవ్వుతూ లక్ష్మీపతితో మాట్లాడుతున్నాడు రామారావు ! మేడదిగిన కుసుమను చూసి పలకరింపుగా కళ్ళెగరేశాడు.

ఇంకా వుంది

రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన అందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.


ఎందు కంత నాకోసం శ్రమ తీసికొని యిప్పుడు ఫిల్టర్ కాఫీ తయారుచేశావు?
అదేంకాదు... ఇది రికోరి ఇన్‌స్టెంట్
రికరి®
ఇన్‌స్టెంట్
STORAGE JAR OFFER
Ricory
A COFFEE CHICORY BLEND
Ricory
M-STRENGTH
A COFFEE CHICORY BLEND
ఇది ఫిల్టర్ కాఫీ వలెనే యెంతో రుచిగా ఉంటుంది కాబట్టి తేడాచెప్పడం చాలాకష్టం.
నెస్ కఫె ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్ఠత తెలిసినవారు
SAA/FSL/R/113'

డాక్టరు సలహాలు

టి.ఎస్. ఆర్. — పెటకల్లి

నా వయస్సు 23 సం.లు. ఒక సంవత్సరము నుండి లో జ్వరము వస్తున్నది. మందులు వాడినా ప్రయోజనము కన్పించలేదు. ఒక్కొక్కసారి తల తిరుగుతుంది. దీనికి ఏమి చెయ్యాలి ?

మీరు ఛాతీ ఎక్స్—రే నెత్తురులో టి.సి., డి.సి., హిమోగ్లోబిన్ పెర్సంటేజీలు. ఎస్. ఆర్. మొదలయిన పరీక్షలు చేయించుకోవటం అవసరం. మల పరీక్ష, కఫ పరీక్ష మొదలయినవి కూడా చేయించుకోడం చాలా అవసరం. ఈ పరీక్షల ఫలితాలను నిపుణులైన వైద్యులకి చూపించి వారి సలహా ప్రకారం చికిత్స పొందటం మంచిది. అనీమియా ఉన్న వారికి అప్పుడప్పుడు తల తిరగడం చాలా సహజం.

జి. పి. — కొల్లూరు

నా వయస్సు 16 సం.లు ఒక సంవత్సరము నుండి బీజములు వాచినవి. వైద్యం చేయించినాను కాని ఏమీ తగ్గలేదు.

బీజములు వాయటానికి చాలా కారణాలున్నాయి. బీజముల మీద ఉన్న పొరలలో నీరుగాని, నెత్తురు గాని చేరటం వల్లకూడ వాపు ఏర్పడవచ్చును. దీనికి శస్త్ర చికిత్స ద్వారా నివారణ లభిస్తుంది.

ఫైలేరియల్ ఆర్కైటిస్ వల్ల ఏర్పడే వాపుకి హెట్రజాన్ మాత్రలు రోజుకి ఆరు వంతన వరుసగా ఏడు రోజులు వేసుకోవాలి. దీనితోబాటుగా సల్ఫాడయాజీన్ మాత్రలు రోజుకి ఆరు వంతున అయిదు రోజులపాటు వరుసగా వాడాలి. క్రమబద్ధంగా వైద్యుల సలహా ప్రకారం మందులు వాడితే తగ్గక పోవటానికి ఆస్కారంలేదు.

టి. వి. — గుంటూరు

ఏ కారణమువలననైనా చిన్న వయస్సులోనే ముట్లు లేకుండా ఆపరేషన్ చేయించుకున్నవారికి తిరిగి ముట్లు వచ్చే అవకాశము ఉన్నదా? పిల్లలు కలిగే అవకాశము ఉన్నదా ?

రీకేనలైజేషన్ ఆపరేషన్ చేయించుకోవటం వల్ల తిరిగి ముట్లు రాగల అవకాశమూ తద్వారా పిల్లలు కలిగే అవకాశమూ ఉన్నది. కాని ఇది ఎంత వరకు ఖచ్చితంగా జరుగుతుందనేది చెప్పడం కష్టం. ప్రకృతికి విరుద్ధంగా ఆపరేషన్ చేయించుకోవటం వల్ల గర్భాశయము, ఓవరీస్ మొదలయినవి తిరిగి మామూలు పరిస్థితికి రావటం కష్టతరమనే చెప్పవలసి ఉంటుంది.

డి. వి ఎస్. ఆర్. — కడప

కామెర్లు అంటే ఏమిటి ? ఈ వ్యా... నపుడు శరీరంలో ఏమి జరుగుతుంది. దీనికి వాడవలసిన సరియైన మందులు ఏమిటి ?

కామెర్లని ఆంగ్లంలో జాండిస్ అని అంటారు. లివర్‌లో ఉత్పత్తి అయ్యే బైల్ సాల్ట్స్, బైల్ పిగ్‌మెంట్స్— చిన్న ప్రేవులలోనికి పోలేక పోయి, నెత్తురులో కలసి పోవటాన్ని జాండిస్ అంటారు. ఈ రోగం ఉన్న వాళ్ళకి మూత్రం పసుపుగా పోతుంది. కళ్ళు, చర్మం పసుపు రంగుకి తిరుగుతాయి. మామూలుగా ఈ కామెర్లు వైరస్‌లవల్ల లివర్ వాయటం మూలంగా ఏర్పడుతాయి. వైరస్‌లను నిర్మూలించటానికి ఇంతవరకూ ఏ శాస్త్రంలో మందులు లేవు. ఆహారంలో క్రొవ్వు పదార్థాలు కలవకుండా చూసుకోవడం, గ్లూకోసు మొదలయినవి ఎక్కువ వాడటం, మలబద్ధకం ఏర్పడకుండా చూడటం చాలా అవసరం. టెట్రా సైక్లిన్ క్యాప్సూల్స్, రోజుకి మూడు వంతున ఒక వారం వాడాలి.

డి. వి ఆర్. ఎస్. ఆర్. — కాకినాడ.

నా వయస్సు 18 సం.లు. నాకు ఇప్పటి వరకు మీసాలు గడ్డాలు రావటం లేదు. మీసాలు కొద్దిగా నూనూగుగా వచ్చి పెరుగుదల ఆగిపోయాయి. దీనికి కారణము ఏమిటి ?

కొందరికి ఆలస్యంగా సెకండరీ సెక్స్ లక్షణాలు రావటం చాలా సహజం.


కొందరికి మాత్రం సెక్స్ గ్రంధులు సరిగా పెరగలేక పనిచేయక పోవటంవల్ల సెకాండరీ సెక్స్ లక్షణాలలో ఒకటయిన వెంట్రుకల పెరుగుదల సక్రమంగా జరుగదు. కానీ అదే సమయంలో మిగతా సెకండరీ సెక్స్ లక్షణాలు [గొంతుమార్పు, జన నేంద్రియాల పెరుగుదల మొదలయినవి] సరిగా ఏర్పడవు. ఇలా ఏ సెకెండరీ సెక్స్‌లక్షణమూ ఏర్పడని వారికి హార్మోన్ ట్రీట్‌మెంట్‌వల్ల ఫలితం కనబడవచ్చును.

— డా॥ కె. వెంకటేశ్వరరావు

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



స్వయంవరం

సీరియల్ — చివుకుల పురుషోత్తం

"బాబూ! బ్యాంక్‌కు వెళ్లొస్తాను!" అన్నాడు రామయ్య – చేతిలో పెద్ద బ్యాగ్‌ను పట్టుకొని.

"వెళ్ళిరా! రామయ్యా!" అన్నాడు గిరిబాబు.

సంధ్య లేచి తన సీట్ వైపుగా వెళ్తున్నది.

"సంధ్యా! నీతో చాలా విషయాలు మాట్లాడాలి. ఈ పూట నీవు ఆఫీస్ వర్క్ ముట్టుకోవడానికి వీలులేదు! రా! ఇలా వచ్చి కూర్చో!" అన్నాడు గిరిబాబు.

సంధ్య గిరిబాబు టేబుల్ దగ్గరకువస్తుంటే, గిరిబాబు రామయ్యవంక చూసి "ఏం రామయ్యగారూ! సంధ్యకు పర్మిషన్ ఇస్తారా? ఈ పూటంతా నాతో మాట్లాడడానికి?" అని అన్నాడు అతి వినయంగా.

"అయ్యో బాబూ! ఎంతమాటెంతమాట?" అంటూ సిగ్గుగా, బిడియంగా వాకిట్లోకి వెళ్లిపోయాడు రామయ్య.

సంధ్య మళ్లీ గిరిబాబుకు ఎదురుగా కూర్చుంది.

"సంధ్యా! కలకత్తాలో ఉన్నప్పుడు ఒక అయిడియా కలిగింది"

"ఏవిటా అయిడియా?"

"నీ సలహా తీసుకోవాలని!"

"వ్హాట్? నా సలహాయా?"

"అవును సంధ్యా"

"ఏ విషయంలో?"

"నా పెండ్లి విషయంలో!"

"ఊహూ! ఇన్నాళ్లకు, అబ్బాయి గారికి పెండ్లిమీద గాలి మళ్లిందన్నమాట?!"

గిరిబాబు సిగ్గుగా తలవంచుకుని అన్నాడు "ఇప్పుడే గాదు! రెండేళ్ల బట్టీ, పెండ్లి సంగతి ఆలోచిస్తున్నాను!"

"గుడ్ నెస్! రెండేళ్ల బట్టీ పెండ్లి సంగతి ఆలోచిస్తున్నావా? మగపిల్లలుగూడా పెండ్లి విషయంలో ఇంత వర్రీ అవుతారా?"

"ఏమ్మా ? పెండ్లి విషయంలో వర్రీలు ఆడపిల్లలకేగాని, మగపిల్లలకుండవనా నీ అయిడియా?"

"డెఫనెట్లీ! మన దేశపు పరిస్థితులలో అదే కరెక్ట్!"

"ఏంగాదు ! ఆడపిల్లలకంటే, మగపిల్లలకే వర్రీ ఎక్కువ— పెండ్లి విషయంలో!"

"ఇట్స్ న్యూస్ ఫర్ మి! మీ నాన్నగారు రేపేపాటికి ఫస్ట్‌క్లాస్ అయిన సంబంధం తీసుకొస్తారు— నీవు కావాలంటే!"

"రేపేపాటికేం ఖర్మ ! ఈ పాటికే ఒక

(గత సంచిక తరువాయి)

సంబంధం తెచ్చారు నాన్న! ఎన్నడూ లేనిది— నన్ను అమ్మా నాన్నా కలసి దుంపతెంచారు— చేస్కోమని!"

"అలాగా!"

"అవును సంధ్యా ! నా పెండ్లి విషయం మీరు పట్టించుకోవద్దన్నాను. నా పెండ్లి నా యిష్టం వచ్చిన చోట చేసుకుంటానన్నాను. నేను ప్రేమించే పెండ్లి చేసుకుంటాను. పెద్దలు తెచ్చిన సంబంధం చేసుకోను అన్నాను. ఈ షరతు లన్నింటినీ ఒప్పుకుంటే, వ్యాపారంలో దిగుతాను. లేకుంటే ఎం.ఎ.కెళ్లిపోతానన్నాను. అప్పుడు సరే అన్నారు అమ్మా నాన్నా! ఎందుకో— సడెన్‌గా నిన్న ఒక సంబంధం తెచ్చి చేసుకోమని దుంపతెంచారు. నాకు కోపం వచ్చి, నేను వ్యాపారం చేయను ఫో! అన్నాను. 'సరే మానుకో !' అన్నారు. నేను ఎం.ఎ.కు బెనారస్ వెళ్తానన్నాను. నాన్న వెయ్యి రూపాయలు నామీద పడేసి, ఫో! అన్నారు. అమ్మ గూడా నేను బెనారస్ వెళ్తానంటే పెద్దగా భయపడలేదు!"

సన్నగా నవ్వింది సంధ్య!

"నీకు ఎగతాళిగా ఉందన్నమాట?"

జరిగిన కథ-8 : సంధ్య, స్వరూపరాణి స్నేహితురాండ్రు. సంధ్య గుంటూరులో టైపిస్టుగా పనిచేస్తోంది. ఆరోజు స్వరూపరాణి పెండ్లిచూపులు అవటంవలన రోజూకంటే ముందుగా విజయవాడకు వస్తున్న సంధ్య ట్రయిన్‌లో పెండ్లికొడుకు హరికృష్ణను చూసి, అతను స్వరూపరాణికి తగడనుకొంటుంది. అతన్ని తన ప్రక్కన ఊహించుకొని ఆనందిస్తుంది. హరికృష్ణ విషయంలో ఎటూ తేల్చి చెప్పలేకపోతుంది స్వరూపరాణి. సంధ్య హరికృష్ణ ఇంటికి వెళ్ళి అతని తల్లి భ్రమరాంబను, చెల్లి మల్లికనీ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకొంటుంది. గిరిజ తన జీవితంలో జరిగిన మరుపురాని సంఘటనను ఒక కథగా వ్రాసి చదవమని సంధ్యకిస్తుంది. ఆ కథను చదివిన సంధ్య బాధపడి, దాని ఆఖరు పేరాను కొంచెము మార్చి వారపత్రికకు పంపిస్తుంది. హరికృష్ణ, స్వరూపరాణిని పెండ్లి చేసుకోవటానికి ఇష్టపడడు. అతను సంధ్యకు పెండ్లి అయిందో లేదో తెలుసుకోవటానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటాడు. హరికృష్ణను తనవాడిగా చేసుకోవటానికి కృషి చేస్తూంటుంది సంధ్యారాణి.

"నో! నో! అదికాదు! మొత్తానికి పిన్ని, బాబాయి కొంచెం తెలివిలో పడ్డారు!"

"అయితే నీ సపోర్ట్ అటువైపేనన్నమాట!"

"సపోర్టు అటువైపు! సింపతీ ఇటువైపు!"

గిరిబాబుకు సంధ్య ధోరణి మింగుడుపడలేదు.

"ఇంతకీ చెప్పు ? సలహా ఇస్తావా ? ఎగతాళి చేస్తావా ?"

సంధ్య సీరియస్ అయిపోయింది.

"అన్నయ్యా ! పురుషుడికిగానీ, స్త్రీకిగానీ వివాహం జీవన్మరణ సమస్య అని, ఇప్పుడు నాకు అనిపిస్తున్నది. నేను నవ్వితే, అది హేళన అనుకోకు. నా సింపతీ, నీవైపే ఉంది. అయినా, నీ తల్లిదండ్రి, నీ వివాహం చేద్దామనుకుంటే; అందులో వారికి స్వార్థం లేదు. నీ వివాహం ద్వారా వాళ్ల డబ్బు సంపాదించుకుందామని, ఆశించడం లేదు. నీకు వివాహం కావాలని వాళ్ల కోరిక. అందులో తప్పేముంది ? నీవు ప్రేమించి పెండ్లి చేసుకోడానికి వాళ్లు రెండేళ్లు టైం ఇచ్చారు గదా ? ఏ తల్లిదండ్రి అలా పర్మిట్ చేయరు. చేశారంటే వాళ్లకు నీమీద ఎంత నమ్మకం ఉందో గ్రహించు. మరి — ఇంతకీ ఎవర్నైనా ప్రేమించావా ?"

గిరిబాబు, రెండు చేతులను గట్టిగా పిసుక్కున్నాడు. అసహనంగా కుర్చీలో కదిలాడు. ఆఖరుకు అన్నాడు.

"సంధ్యా ! ఇంతవరకెవ్వర్నీ ప్రేమించలేదు !"

"పోనీ! మీవాళ్లు తెచ్చిన సంబంధం చూడు !"

"ఊహూం! నా కిష్టంలేదు. నేను ప్రేమించి వివాహం చేసుకుంటాను. నయాపైస కట్నం తీసుకోను !"

"మరి, ఇంతవరకెవ్వర్నీ ప్రేమించలేదేం ?"

"అబ్బా ! సంధ్యా ! ప్రేమించడం అంటే జోక్ కాదు ! ఇంత డిఫికల్ట్ అనుకోలేదు ! అసలు నన్నడిగితే, మన దేశంలోని ఆడపిల్లలు అనాగరికులు ! వీళ్లకు ప్రేమించడం తెలియదు. వీళ్లకు తెలివిలేదు. మంచివాడెవడో, చెడ్డవాడెవడో విమర్శగా తెలుసుకునే వివేకం లేదు !"

"స్టాప్ ! స్టాప్ ! నా ఎదుటనే అన్నన్ని మాటలంటున్నావే ?"

"సారి ! నీవు ఆడపిల్లవని మర్చిపోయాను. ఏమైనా నేను చెప్పింది, పచ్చినిజం !"

"ఎలాగా ? నిరూపించు !"

"సింపుల్ ! నేను నయాపైస కట్నం తీసుకోనుగదా ! అసలు వరకట్నం తీసుకోనని ప్రమాణం చేసిన రోజు భయపడిచచ్చాను — మర్నాటినుండి ఆడపిల్లలు క్యూలో మా ఇంటి ముందు వుంటారని. అదేంటో ! ఒక్క పిల్లన్నా ఇంప్రెస్ కాలేదు నేను భాగ్యవంతుడనుగదా ? ఆ సంగతి తెలిస్తే, కట్నం తీసుకోననీ తెలిస్తే, ఎవరైనా ప్రేమిస్తాం ! పెండ్లి చేసుకుంటాం! అంటారు. కానీ వాళ్లు నన్ను ప్రేమించరు ! నా ఆస్తిని ప్రేమిస్తారు. అందుకని నా ఐశ్వర్యం తెలియనివ్వను. అయినా నన్ను వ్యక్తిగా గుర్తించి ప్రేమించేవారు కనబడడంలేదు."



సంధ్య మళ్లీ పకపక నవ్వింది. గిరిబాబు చిన్నబుచ్చుకున్నాడు. మౌనంగా వున్నాడు.

"అన్నయ్యా! ఈ ప్రేమ అవస్థలు పడలేవు! హాయిగా పెద్దలు తెచ్చిన సంబంధం చేసుకోగూడదా?"

"నో! నో! ఇంపాసిబుల్! నేను ప్రేమించి గాని, పెండ్లి చేసుకోను!"

"అయితే నీకు పెండ్లి కాదు!"

"ఎందుకని?"

"అదంతే! అద్దంలో ఒకసారి ముఖం చూసుకో! నీ క్రాపూ, మీసాలు తెలుగు సినిమాలో విలన్‌కు ఉన్నట్లున్నాయి. నిజం చెప్పాలంటే, నిజంగా నీవెవరో నాకు తెలియకుంటే ఆ క్రాపూ, మీసాలు చూసి, నీవు చాలా చెడ్డవాడివి అనుకుంటాను. నీవు ఆస్తిపరుడివీ, నిరుద్యోగివీ అనికదా చెప్పుకుంటున్నావు? మరి ఆ జులపాల క్రా-, భయంకరమైన ఆ మీసాలూ చూసి, నీవు నిరుద్యోగివీ, ఆస్తిపాస్తులు లేనివాడవు, అని తెలిసిన ఏ ఆడపిల్ల అయినా నిన్ను చూసి ఆమడదూరం పారిపోతుంది! ఇక నీవు ఎన్ని ప్రేమడైలాగులు వల్లించినా, ఆమె గుండెదడ తగ్గదు. అందుకనే — పాపం! నీవు రెండేళ్లు ప్రయత్నించినా, ఏ పిల్లా నీకు తగల్లేదు" అన్నది సంధ్య నవ్వుతూ.

గిరిబాబు చివాలున కుర్చీలోనుండి లేచాడు. టేబుల్‌కు ప్రక్కగా వున్న అద్దాల బీరువా దగ్గరి కెళ్లి, నిలువెత్తు అద్దంముందు నిల్చున్నాడు. జులపాల క్రాపును ఒక్కసారి విదలించాడు. మీసాలను దువ్వుకున్నాడు. సౌమ్యంగా నవ్వుతూ, తన ప్రతిబింబాన్ని చూసుకున్నాడు. తక్షణం ముఖకవళికలు మార్చి, విలన్‌లాగా కండ్లు పెద్దవి చేసి భయంకరంగా నవ్వాడు.

ఇలా రకరకాల ఫోజులతో తన ముఖాన్ని గిరిబాబు చూసుకుంటుంటే, సంధ్య పడిపడి నవ్వుతున్నది.

"ప్చ్! సంధ్యా! ఈ క్రాప్ ఇంత ఫైన్‌గా ఉంటే, ఈ మీసాలు ఇంత దట్టంగా, గుబురుగా, ఏపుగా, అందంగా ఉంటే వీటిని చూసి ఆడపిల్లలు భయపడతారంటావేంటి?!"

సంధ్య అతికష్టంమీద నవ్వును ఆపుకుని, "లేదు బాబూ లేదు! ఆ క్రాప్‌లో అందం లేదు! స్త్రీ మెచ్చిందే పురుషుడికి అందం! పురుషుడు మెచ్చిందే స్త్రీకి అందం! ఎంత ఫ్యాషన్ అయినా, ఆడపిల్లలు నచ్చకుంటే ఏం లాభం? ముందా మీసం, క్రాపూ, బాగా ట్రిమ్ చేయించు నార్మల్‌గా, పెద్దమనుషులలాగ పెట్టించు ఆతరువాత చూస్కో! యు విల్ మీట్ యువర్ డ్రీం గర్ల్!"

గిరిబాబు విషాదంగా జులపాలను పాయలు పాయలుగా విడదీస్తూ "తప్పదంటావా?" అని అడిగాడు.

"తప్పదు! ఈ రోజే చేయించు!"

"ఇంత హఠాత్తుగా ఫ్యాషన్ మారిస్తే, మా ఫ్రెండ్స్ ఏడిపిస్తారు!" అన్నాడు గిరిబాబు దీనంగా.

"పోనీ ఓ పని చెయ్యి! సెలూన్‌కి వెళ్లి తిరుపతి ఫ్యాషన్‌లో క్షౌరం చేయించుకో! ఎవరన్నా అడిగితే తిరుపతి వెళ్లొచ్చానని చెప్పు!"

"ఛ! ఛ! బోడిగుండు అగ్లీగా ఉండదు?"

"ఏమీ ఉండదు! నైస్ ఫర్ కేప్ ఒకటి తగిలించుకో! హేండ్సమ్‌గా ఉంటావు!"

"ఇదా నీ సలహా?!"

"ప్రస్తుతానికి ఇదే!"

"సంధ్యా! జాగ్రత్తగా ఆలోచించు! తొందరపడి నీ మాట వింటే కొంప మునుగుతుంది.

మళ్ళీ ఇలాంటి క్రాపు రావాలంటే సంవత్సరం పాటు పెంచాలి!''

''అన్నయ్యా! నేను తమాషాగా చెప్పడంలేదు! నిజంగా చెబుతున్నాను. నీ క్రాప్, మీసాలూ అగ్లీగా, భయంకరంగా ఉన్నాయి. ఆడపిల్లల దృష్టిలో నీవు మంచివాడవన్న అభిప్రాయం ఏర్ప డ్డానికి అవి ఆటంకాలు!''

''సంధ్యా! ఫైనల్‌గా చెప్పేయ్''

''ఇదే ఫైనల్! గోవిందా! గోవిందా!''అన్నది నవ్వుతూ.

గిరిబాబు అద్దం దగ్గర్నుంచి గిరుక్కున తిరిగి, పెద్ద పెద్ద అంగలతో బజార్లోకెళ్ళిపోయాడు, గోవిందా! గోవిందా అనుకుంటూ.

13

గిరిబాబు హఠాత్తుగా వెళ్ళిపోవడం సంధ్యను ఆశ్చర్యాన్ని కలిగించింది నిజంగా ఆ క్రాపూ, మీసాలూ అన్నయ్య తీసివేయిస్తాడా? అన్న సందేహం కలిగింది సంధ్యకు.

సంధ్య గిరిబాబు ఇచ్చిన చీరను పాకెట్‌లో నుండి తీసి పరిశీలించింది. అంచువిప్పి, భుజంమీద వేసుకుని చాలా బాగుంది అని సంతృప్తిపడింది చీరను, రవికె ముక్కనూ తీసుకుని వెళ్ళి అన్నపూర్ణమ్మకు చూపి సంగతి చెప్పింది అన్న పూర్ణమ్మ తన కొడుకు చేసిన పనికి సంతోషించింది

సంధ్య ఆఫీసులోకి వచ్చి జవానును పిలిచి, రవికె ముక్కను తీసి అతడికి ఇచ్చి, ఒక తెల్ల కాగితంమీద కొలతలువేసి ఇచ్చి ''దీన్ని అర్జెంటుగా కుట్టించుకుని రావాలి!'' అని చెప్పింది జవాను రవికె ముక్కను తీసుకొని వెళ్ళిపోయాడు

ఈ రోజు, ఈ చీరా రవికె ధరించి హరి కృష్ణకు, వాళ్ళింట్లో కనిపించాలి! పుండరీ కాక్షయ్య, హరికృష్ణ ఇంటికే వెళ్తే ఏం మాట్లా డాలో జాగ్రత్తగా తెలుసుకోవాలి! తల్లీ! కనక దుర్గమ్మా! ఏ ఆటంకం రాకుండా చూడమ్మా! అని మనస్సులో ప్రార్థించుకుంది సంధ్య.

సంధ్య క్రొత్త చీర, రవికెను ధరించింది సాయంకాలం ఐదింటికల్లా జాగ్రత్తగా మేకప్ చేసుకుని, ఐదుగంటలా ఇరవై నిముషాలకు హరి కృష్ణ ఇంటిముందు ఆగింది.

''రండి! రండి! సంధ్యారాణిగారూ!'' అన్నది మల్లిక తన చేతిలోని పుస్తకాన్ని మూసి, టేబిల్‌మీద పెడుతూ

సంధ్య నేరుగా వెళ్ళి, మల్లిక ప్రక్కన కుర్చీలో కూర్చుంది

''అమ్మా! సంధ్యారాణిగారొచ్చారు!'' అంటూ పెద్దగా కేకవేసింది మల్లిక, వంటింట్లో ఉన్న భ్రమరాంబకు వినబడేలాగా.

''ఏమండీ! ఈ చీర ఎక్కడ కొన్నారు?'' అంటూ మల్లిక, సంధ్య చీరకొంగును చేతితో పట్టుకుని, పరిశీలిస్తూ అన్నది.

''చీర బాగుందా?'' అడిగింది సంధ్య.

''ఫస్ట్‌క్లాస్! కనీసం రెండు మూడు వందలుంటుంది!'' అన్నది మల్లిక.


స్వయంవరం

భ్రమరాంబ ముందు గదిలోకి వచ్చి, నేరుగా సంధ్యారాణి దగ్గరకు నడిచి, చీరను పరిశీలిస్తూ,

''ఏమ్మా! కొత్తచీరలాగా వుంది! ఎంతకు కొన్నావు?'' అని అడిగింది.

''ఇది నేను కొనలేదండీ! మా బాబాయిగారికి ఒక అబ్బాయి వున్నాడు. ఒక్కడే కొడుకు. నేను వాడ్ని, అన్నయ్యా అని పిలుస్తాను మొన్న కలకత్తా వెళ్ళాడు – వ్యాపారం విషయంలో. అక్కడ కొన్నాడట! నాకు ప్రజెంట్ చేశాడు.''

''చాలా బాగుందమ్మా! నీవు కట్టుకుంటే, ఇంకా చాలా బాగుంది.. అరెరే! అదేంటి? కొత్తచీరకు, పసుపు రాయలేదేం? పమిటకొంగుకు అంత పసుపు రాసుకోకుండా కట్టుకున్నావేమమ్మా!''



నెల్లూరు కామిరా క్లబ్‌వారి 6వ అఖిలభారత ప్రదర్శనలో ఒక ఫోటో · స్వప్నబిళ్వాక్

''పొరబాటు అయిపోయిందండీ! మన్నించండి! ఏదో పిల్లల పెత్తనం గదా! వాడు ప్రజెంట్ చేశాడు. నేను కట్టుకున్నాను! ఆ హడావిడిలో ఈ ముఖ్య విషయం మర్చిపోయాను''

''ఉండుండు!'' అంటూ, భ్రమరాంబ హడావిడిగా లోపలికెళ్ళి, పసుపుడబ్బా తెచ్చి, మల్లిక చేతిలోపెట్టి ''పసుపు రాయి, అమ్మా!'' అన్నది

మల్లిక ప్రక్కనే ఉన్న లోటాలోని నాలుగు బొట్లు నీటిని తీసుకొని, డబ్బాలోని పసుపు చిటికెడు తీసి, నీళ్లలో కలిపి సంధ్య ధరించిన చీర రెండు కొంగులకూ లైట్‌గా పసుపు రాచింది

''అమ్మా! సంధ్యా! ఈ చీర నీకు చాలా బాగుంది! రంగుకూడా నీకు నప్పింది! ఇదేంటి? రవికెగూడా మాచ్ అయ్యిందే? రవికముక్కకూడా తెచ్చాడా, మీ అన్నయ్య?''

''అవునండీ!''

''చాలా బాగుందమ్మా! కుర్రాడికి చీరల

నాణెం తెలుసులాగా వుంది! ఆ తెలివి అందరి మగాళ్ళకూ వుండదు!''

''నిజమేనమ్మా! అన్నయ్యా వున్నాడు. చీర కొనాలంటే, పోయి తెచ్చుకోమంటాడు'' అన్నది మల్లిక.

''ఆc! అనకేంజేస్తాడు? వాడు తెస్తే, నీవు లేనిపోని పేచీలు పెడతావుగదా?''

''బాగుంటే ఎందుకు పేచీలు పెడుతాను?''

''ఊc నరే! అయితే, అమ్మాయీ! సంధ్యా! మీ బాబాయిగారి అబ్బాయికి పెండ్లి అయిందా?''

''లేదండీ! సంబంధాలు చూస్తున్నారు!''

''మీ బాబాయిగారు చాలా పెద్ద ఎత్తులో ఉంటాడనుకుంటాను!''

''అవునండీ! చాలా పెద్ద ఎత్తులోనే వున్నారు!''

''సంబంధం ఏమైనా కుదిరిందా?''

''అమ్మా! బోర్ కొట్టేస్తున్నది – ఈ సంబంధాల గొడవ విని. పొద్దుట్నించీ ఆ పుండరీకాక్షయ్యగారి బోర్! ఆయన వెళ్ళిపోయా డనుకుంటే, మళ్ళీ మొదలెట్టావు! నన్ను చదువుకో నియ్యవా? ఇట్లా ఇరవైనాలుగు గంటలూ పెండ్లి సంబంధాలు, గొడవగా మాట్లాడుతుంటే, నేను పరీక్షలకు పోను!'' అన్నది మల్లిక విసుగ్గా.

''చూడమ్మా! మూడు దినివరున! ఇప్పుడు పెళ్లి సంబంధాలను గురించి మాట్లాడుకోకపోతే, ఇంకెప్పుడు మాట్లాడాలి? నీకేం తెలుసే నా బాధ?!'' అన్నది భ్రమరాంబ.

''అవునండీ! మల్లికగారూ! పెద్దవాళ్ళు మన మేలు కోరేగదా, అహర్నిశలూ బాధపడు తుంటారు, పాపం!'' అన్నది సంధ్య

''అట్లా బుద్ధి చెప్పమ్మా! ఈ తెలివిలేని మొహానికి!'' అంటూ భ్రమరాంబ లోపలికి వెళ్లింది. సంధ్య కన్నుగీటుతూ, మల్లిక చెయ్యి పట్టుకొని నొక్కింది.

మల్లిక నవ్వుతూ సంధ్య చేతిని నొక్కింది తోడుదొంగల్లా ఇద్దరూముసిముసిగా నవ్వుకున్నారు

''పర్లేదే? పెద్దవాళ్ళకు బాగా 'వైర్'వేస్తున్నావు!'' అన్నది మల్లిక నవ్వుతూ.

''పోనీండి! కాస్త వైరే గదా?''అన్నది సంధ్య.

ఇంతలో వాకిట్లో సైకిల్‌చప్పుడు అయింది. సంధ్య గుండె సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లాగా, ఉరుకులు పరుగులు తీస్తున్నది. ఏదో భయం, ఉద్వేగం, సిగ్గు, ఆందోళన ఆమె అంతర్యాన్ని ముంచిపారవేశాయి ఇంక జరుగబోయే కొద్ది క్షణాలలో తన ఫేట్ ఏదో ఒక మార్గాన్ని నిర్ణయించుకోబోతున్నది

విసుగ్గా, ''మల్లికా!'' అంటూ ఇంట్లో వచ్చిన హరికృష్ణ రక్కున నేలకు అతుక్కుని పోయాడు సంధ్య వంక తేరిపార చూశాడు సంధ్య కూడా హరికృష్ణను ఒక్క క్షణం మాత్రమే చూడగలిగింది. ఎంత ధైర్యాన్ని పుంజుకున్నా చూపులు ఆకాశంలోకి ఎగిరిన వస్తువువలె నేలమీదకు వ్రాలిపోయాయి సంధ్య చటుక్కున లేచి నిలబడింది.

''మా అన్నయ్య!'' అన్నది మల్లిక సంధ్యకు చెప్పినట్లుగా.



స్వయంవరం

తల ఎత్తకనే రెండు చేతులూ జోడించి, ''నమస్తే!'' అన్నది సంధ్య.

హరికృష్ణకు ప్రతినమస్కారం చేయాలన్న జ్ఞానం గూడా నశించింది. బ్యూటీ ఇక్కడ సాక్షాత్కరిస్తుందని హరికృష్ణ కలలో గూడా అనుకోలేదు.

''అన్నయ్యా! నీవు నట్స్ లూజ్...'' అంటూవున్నది మల్లిక.

''మల్లికా! నీవు నోరుమూసుకో! నీకు గుణ్ణం పెడుతాను! వాగకు!'' అన్నాడు హరికృష్ణ, కోపంగా మల్లికను చూస్తూ.

అర్థంగాక తలెత్తి చూసింది సంధ్య, హరికృష్ణ వంక.

హరికృష్ణ కోపాన్ని పోగొట్టుకొని నవ్వును ముఖానికి పులుముకోడానికి తంటాలుపడ్డాడుగానీ, నవ్వు ఆ ముఖానికి సరిగా అతుక్కోలేదు. కంగారుగానే ''నమస్తే!'' అన్నాడు.

''మల్లికగారూ! మరి నేను వెళ్లిరానా?'' అన్నది సంధ్య.

ఇంతలో చెంబుతో నీళ్ళు తీసుకొనివచ్చి ''మీరిలా లోపల కూర్చోండమ్మా! ఇప్పుడేగదా వచ్చావు. కాసేపు అమ్మాయితో మాట్లాడు'' అన్నది భ్రమరాంబ.

మల్లిక, సంధ్య లోపలి గదిలోకి వెళ్ళారు. హరికృష్ణ చెంబు తీసుకుని వాకిట్లోకి వెళ్ళాడు. భ్రమరాంబ వంటింట్లో కెళ్ళి ఉప్మాను ప్లేట్లలోకి సర్దుతున్నది.

మల్లిక సంధ్యను లోపలి గదిలోకి తీసుకెళ్లి, చాపవేసి కూర్చోబెట్టి, తనూ సంధ్య ప్రక్కన కూర్చుని ఇంకా ముసిముసిగా నవ్వుకుంటున్నది.

''ఎందుకండీ ఆ నవ్వులు?'' అడిగింది సంధ్య, చాలా చిన్న కంఠధ్వనితో.

''ఓ తమాషా జరిగిందిలెండి.''

''ఏంటది?''

''స్వరూపరాణి సౌందర్యవతి, బుద్ధిమంతురాలూ! అని మీరు అన్నారుగదా! ఆ మాట పట్టుకుని అమ్మ అన్నయ్యను నిలదీసింది స్వరూపరాణి నచ్చినట్లు చెప్పమని.''

కొంపమునిగింది! అనుకున్నది సంధ్య తనలో.

''కానీ అన్నయ్య మొండికెత్తాడు, తనకు స్వరూప నచ్చలేదని...''

అమ్మయ్య! అనుకుంది సంధ్య.

''అప్పుడు చెప్పాం! సంధ్యారాణి అనే ఓ స్నేహితురాలు, స్వరూపరాణి సౌందర్యవతి, బుద్ధిమంతురాలు అని అన్నదని. దాంతో అన్నయ్యకు మండుకొచ్చింది. మిమ్మలను పుండరీకాక్షయ్య పంపిన గూఢచారిణి అని వాదించాడు. కాదన్నాను. కాకపోతే నీ ఫ్రెండ్‌కు నట్సు లూజు, దృష్టి దోషం వుంది. జడ్జిమెంటు పవర్ లేదు. సంధ్యారాణికి బ్యాంకు ఉద్యోగం వస్తే, ఆ బ్యాంక్ దివాలాతీస్తుంది అని ఏమేమో అన్నాడు'' అన్నది మల్లిక, ఆ సన్నివేశాన్ని జ్ఞప్తికి తెచ్చుకుని నవ్వుతూ.

సంధ్యారాణి గూడా నిశ్శబ్దంగా నవ్వింది

వీళ్ళిలా నవ్వుకుంటూవుంటే భ్రమరాంబ ఉప్మా ప్లేటును, మంచినీటి గ్లాసునూ ముందు గదిలోకి తీసుకునివెళ్తూ, ఇద్దరివంకా కొరకొర చూస్తూ వెళ్ళింది.

సంధ్య భ్రమరాంబ చూపులు చూసి షాక్ తిన్నది. ఆమె చూపులలో సంధ్య యిక్కడ వుండడం ఆమెకు ఇబ్బందిగావున్నట్లు తోచింది. ఏదో మర్యాదకు వుండమని అన్నా తను వుండడం భ్రమరాంబకు అయిష్టంగా వున్నట్లు అనిపించింది. బహుశః తను హరికృష్ణ చూపులలో పడడం ఆమెకు ఇష్టంవుండివుండదు. నాచురల్! తను మంచి చీర, రవికె ధరిస్తే మగాళ్ళను నిలవెయ్యగలదని తనకు తెలుసు! ఆమాత్రం భ్రమరాంబకు తెలియదా? అవును! తను ఆమె దృష్టిలో పెద్ద రిస్క్! ఏ గ్రహచారంవల్లనైనా వాళ్ళబ్బాయికి తనమీద మనసు కలిగితే భ్రమరాంబ ఆశాసౌధాలన్నీ నేలన కూలుతాయి! యెలాఅయినా భ్రమరాంబ ఆలోచనలు ఆ మార్గం పట్టకుండా అడ్డంకొట్టాలి? ఎలా?

సంధ్య ఆలోచనా స్రవంతి యిలా ప్రవహిస్తున్నా, మరోవైపు మల్లిక ప్రశ్నలకు సమాధానం చెబుతున్నది.

''నిజం చెప్పండి! సంధ్యగారూ! స్వరూపరాణి అందంగా వుంటుందా?''

''మీరు అలాంటి ప్రశ్నలు వేయగూడదు. స్వరూప నాకు ఫ్రెండ్! అయినా అందరికీ ఒకే అభిప్రాయాలు యెలా వుంటాయి? నా కంటికి

మీరు చాలా అందంగా కన్పిస్తున్నారు. మరి మీ కాబోయే శ్రీవారు ఏమంటారో నేనెలా చెప్పగలను ?''

''పొండి! సంధ్యగారూ! మీరు దాటేస్తున్నారు స్వరూప మీకు ఫ్రెండ్ అయితే నేను కానా ?''

''మీరూ ఫ్రెండే! కాని నేను, స్వరూప అండీలు, గుండీలు దొర్లించుకోము.''

''ఓ! అదా సంగతి! మీరు నా డియరెస్ట్ ఫ్రెండ్! ఇప్పుడు చెప్పండి.''

''డియరెస్ట్ ఫ్రెండ్స్ 'మీరు' అని సంబోధించుకోరు.''

''ఎలా అండీ! సంధ్యారాణిగారూ అనే అనాలనిపిస్తుంది. కొత్త పరిచయంగదా! పోనీ మీరు పిలవండి నన్ను మల్లికా అని.''

''యస్ పిలుస్తాను. మల్లికా!ఐ లైక్ యూ!''

''సం...సం...ధ్యా! ఐ లౌ యూ !''

ఇద్దరూ తమ మైత్రికి చిహ్నంగా చేతులు కలుపుకున్నారు.

''వచ్చాం! మళ్లీ వచ్చాడా ఆ పుండరీకాక్షయ్య ?'' అన్న హరికృష్ణ మాటలు వినిపించాయి సంధ్యకు. మల్లిక ప్రశ్నలను పట్టించుకోకుండా ఓ చెవి అటు పడేసి వింటున్నది.

''అవునురా! వచ్చాడు. మన సంబంధం వాళ్లకు ఇష్టమేనట !''

''మళ్లీ ఇంకోర్ని పిచ్చి పెండ్లిచూపులు చూసుకున్నారటగా! ఆ సంగతి అడుగలేదా ?''

''నీది మరీ చోద్యంరా! వాళ్ళెంతమందిని చూసుకుంటే మనకెందుకు. వాళ్ళు చూసిన పెండ్లి చూపులకంతా మనకు వాళ్ళు సంజాయిషీ చెప్పుకోవాలా ?''

''అమ్మా! నాకు వాళ్ళమ్మాయి నచ్చలేదే! నచ్చని పిల్లను పెండ్లిచేసుకుని ఆజన్మాంతమూ ఏడుస్తూ కూర్చోమంటావా ?''

''నాయనా! మన పరిస్థితులు గ్రహించు. ఆయన రేపు వస్తానన్నాడు. ఏ సంగతీ చెప్పమంటున్నాడు. మల్లికకు సంబంధం గూడా రెడీగా వుందట! నామాట విను నాయనా!''

''సరే! తర్వాత ఆలోచిద్దాం. ముందు కాఫీ తీసుకునిరా'' అన్నాడు హరికృష్ణ. సంభాషణను హరికృష్ణ అలా త్రుంచివేయడంలోని ఆంతర్యాన్ని సంధ్య గ్రహించింది. తను వినేట్లుగా ఆ సంభాషణ జరుగకూడదని అతని ఆయిడియా అయివుండాలి అనుకుంది సంధ్య.

భ్రమరాంబ వంటింట్లోకి వెళ్లి కాఫీ తీసుకొని హరికృష్ణకు ఇచ్చింది. హరికృష్ణ గబగబ కాఫీ త్రాగి, ''అలా షికారు కెళ్ళొస్తాను'' అంటూ వెళ్లిపోయాడు.

భ్రమరాంబ రెండు ఉప్మా ప్లేట్లను తీసుకొనివచ్చి సంధ్య, మల్లికల ఎదుట పెట్టి తను వాళ్ళిద్దరి ఎదురుగా నీరసంగా, విసుగ్గా కూర్చుంది.

సంధ్య మౌనంగా ఉప్మా తినడం మొదలెట్టింది. భ్రమరాంబ మూడ్ సంధ్యకు భయాన్ని కలిగించింది. క్రమంగా భ్రమరాంబ మూడ్ మారింది.

''ప్! ఈ కాపురం ఎలా ముందు పడుతుందో నా కర్థంగావడంలేదు. ఏదో పెద్దతలకాయ ఇంట్లో వుంది, ఆమె చెప్పినట్లు నడుద్దాం అనుకునే పిల్లలుంటే సరేగాని, లేకుంటే ఏ కాపురం అయినా ఎలా బాగుపడుతుంది ?...''

సంధ్య సానుభూతిగా భ్రమరాంబను చూసింది.

''చూడమ్మా! సంధ్యా! ఆయనెవరో మంచి మనసున్న మనిషి పిల్లనిస్తానని వస్తే, వీడపిల్లకు ఎన్నికలు పెడుతున్నాడు. ఆ పిల్ల అందంగానే వుంటుందని నీవన్నావుగదా ? ఇంక వీడికేం కొరవ? ఏదో కులం ఇంటి కోతి, అనుకోవాలిగాని అందరూ సినిమా స్టార్లనే చేసుకోవాలంటే ఎలా సాధ్యం ? పైగా ఆ పెద్దమనిషి మల్లికకు లెక్చరర్ సంబంధం కుదిర్చాడు ఇంత అదృష్టం ఎన్ని జన్మల పుణ్యంవల్ల వస్తుందో, వీళ్లకేం తెలుసు ? పిల్లకాకికేం తెలుసు ? ఉండేలుదెబ్బ అన్నట్లు, వీడు పెండ్లి సంబంధాలు మల్లికకు తేగలడా ? నీవు చెప్పమ్మా సంధ్యా ? కష్టం, సుఖం తెలిసిన దానవు ?''

''నిజమేనండీ! ఈ కాలంలో ఆడపిల్లల పెండ్లి చేయడం చాలా కష్టం! ఈ కట్నకానుకల బెడదతో మరీ కష్టం అయిపోతున్నది. ఒక్కసారి రెండు పెండ్లిళ్లు కుదరడం చాలా అదృష్టం!''

మల్లిక, సంధ్యను కొరకొరా చూసింది.

''నా మనస్సులోని మాట చెప్పావమ్మా! నూరేళ్ళ బ్రతుకు! ఏదో కుడిఎడంగా సర్దుకుని పోవాలిగాని — మన మధ్యతరగతి కుటుంబాలలో పిల్ల నచ్చలేదంటే ఎట్లాగా అమ్మా !''

''అవునండీ! ఉన్నదున్నట్లు చెప్పారు! మా ఇంట్లోనూ ఇలాంటి పేచీ వచ్చిందండీ!''

''మీ ఇంట్లోనూ వచ్చిందీ ?!''

''అవునండీ! మా నాయనమ్మ వకామె ఉంది! ఆమెకు వక చెల్లెలుంది. ఆ చెల్లెలి మనుమడు, యం. యస్. సి. చేసి ప్రస్తుతం రిసెర్చి చేస్తున్నాడు. నన్ను అతనికివ్వాలని, మా నాయనమ్మ పట్టుదల. మా అమ్మకు ఇష్టంలేదు. మా నాన్న తటస్థం. నాకూ అతడంటే ఇష్టంలేదు. అయినా పెద్దల మాటను శిరసావహించక నాకు తప్పదుగదా? పెద్దవాళ్ళు! ఎన్నో విషయాలను మనస్సులో వుంచుకుని నిర్ణయిస్తారు! సినిమాలలోలాగా, నవలల్లోలాగా, స్వేచ్ఛగా మా ఇష్టం వచ్చినట్లు వుంటాం, అంటే ఎలా కుదుర్తుందండీ నిజజీవితంలో ?''

భ్రమరాంబ, సంధ్య మాటలకు బ్రహ్మానంద భరితురాలైంది. తను కూర్చున్నచోటునుండి లేచివచ్చి, సంధ్యను గాఢంగా కౌగిలించుకుని, తల నిమిరి, గడ్డం పట్టుకుని ముద్దుచేసింది. మల్లిక, సంధ్య ముఖకవళికలను సునిశితంగా పరిశీలిస్తున్నా, సంధ్య అందక ముగ్ధమోహన స్వరూపాన్ని ప్రదర్శించింది.

''ఒక చిన్న విషయం తమకి చెప్పాలనుకుంటున్నానండీ!'' అన్నది సంధ్య.

''చెప్పమ్మా! చెప్పు! నీవేం చెప్పినా, వేదవాక్యంలాగా శిరసావహిస్తాను!''

''పెద్దవారు! అంతంత మాటలెందుకండీ? ఏదో నాకు తోచింది చెబుతాను. పెద్దలు మీరు! మీరు చర్చించుకొని, ఒక నిర్ణయానికి రండి! మరేంలేదు! ఆ పుండరీకాక్షయ్యగారికి విజయవాడలో అంత మంచిపేరు లేదు. మోసాలు చేస్తాడని అంటారు!''

''ఆ! అట్లాగే అంటారు కిట్టనివాళ్లు! కాస్త పచ్చగా వుంటే, పేర్లు పెడుతుంటారు!''

''నిజమేననుకోండి! కాని, ఆయన చెప్పిన మాటల్నే కాస్త విమర్శించి చూడండి! ఆయన కూతుర్ని మీ అబ్బాయికి చేసుకుంటే, మీ అమ్మాయికి లెక్చరర్ సంబంధం చూస్తానన్నాడు గదా ?''

''అవును !''

''అందులోనే తిరకాసు వుంది!''

''ఏంటమ్మా అది ?'' భ్రమరాంబ ఆశ్చర్యాగా, అనుమానంగా సంధ్యను చూస్తూ అడిగింది.

''మరేం లేదండీ! వెనుకటికో సాధువు అడుక్కుతినడానికి వచ్చి, అమ్మా! అంత కబళం పెట్టు! నీకు జీవితాంతం ఆకలి కాకుండా వుండే మూలికను ఇస్తానన్నాడట !''

''అందులో వింత ఏముంది ? పాపం ఆ సాధువు, ఆ ఇల్లాలియందు దయకలిగి అంత విలువైన మూలిక ఇస్తానన్నాడు — కాస్త కబళానికి !''

మల్లిక గొల్లున నవ్వింది.

''ఏంటే ? ఆ పిచ్చినవ్వు ?'' అని గద్దించింది, భ్రమరాంబ మల్లికను.

''అమ్మా! జీవితాంతం ఆకలి గాకుండా వుండే మూలిక వాడిదగ్గరుంటే, వాడు అంత కబళం పెట్టమని ఎందుకడుగుతాడమ్మా ?''

భ్రమరాంబ ముఖంలో ట్యూబ్ లైట్ వెలిగింది.

''ఓరి మాయముండాకొడుకా! యెంత మోసం ?! నిజమే నమ్మాయ్ సంధ్యా! ఆ మూలికే వాడి దగ్గరుంటే అది వాడే మింగి, ఆకలి తీర్చుకోవచ్చుగా ?''

''అవునుకదండీ! ఇప్పుడీ పుండరీకాక్షయ్య గూడా ఆ సాధువులాంటివాడే! చూడండి! మీ అమ్మాయికి లెక్చరర్ సంబంధం తెస్తాడట! వాళ్ళమ్మాయిని మట్టుకు బ్యాంక్ అసిస్టెంటుకు ఇస్తాడట! ఈరోజున అంటే అసిస్టెంటు అంటున్నారుగాని, బ్యాంక్ అసిస్టెంటు అంటే ఒకప్పుడు గుమస్తాయేగదండీ? కాస్త లోకసహజంగా ఆలోచించండి! ఏ తండ్రి అయినా రెండు సంబంధాలు చూస్తే అందులో పెద్ద సంబంధం తన కూతురికి చూసుకుంటాడు. చిన్న సంబంధం ఇతరులకు చూస్తాడు. బ్యాంక్

అసిస్టెంటుకంటే లెక్చరర్‌కు జీతం ఎక్కువగదా? బ్యాంక్ అసిస్టెంటుకు ఇచ్చే కట్నం డబ్బులో ఖర్చయిపోయి మిగిలింది లెక్చరర్ సంబంధం కట్నానికి సరిపోతుందంటారా ?''

భ్రమరాంబ క్రింది పెదవి చప్పున జారింది. మిడిగ్రుడ్లు పడ్డాయి. ఊపిరి ఆగిపోయింది. సంధ్య వంక ఒక కార్టూన్ బొమ్మలా చూస్తూ వుండిపోయింది.

''కాబట్టి ఆలోచించండి! తన పబ్బం గడుపుకుని ఆయన మౌనంగా వుండిపోతాడు. మీ అబ్బాయి పెళ్ళయ్యాక చూస్తున్నాం! చూస్తున్నాం! అంటూ ఆఖరుకు ఒక మంచిరోజు చూసుకుని కుదర్లేదు అంటాడు. అప్పుడు మీరేం చేయగలరు ? పుండరీకాక్షయ్య మిమ్మలను చేసిన మోసానికి ఎవరిపైన కోపగించగలరు? కొడుకుపైనా? కోడలిపైనా? ఆ పుండరీకాక్షయ్య పైనా? యెవరిపైన కోపం పెట్టుకున్నా అది యెవరికి నష్టం?''

భ్రమరాంబలో చలనంలేదు. నోరు అలాగే తెరుచుకుని వుంది. కనుపాపలు ఆడడంలేదు. ఊపిరి తీస్తున్నదో లేదో అనుమానంగా వుంది.

''ఈకాలంలో మగపిల్లల్ని నమ్మడం బొత్తిగా కష్టంగా వుంది. పెండ్లయ్యేదాకా అమ్మా! చెల్లీ! అని ప్రేమలు వలకబోసి, పెళ్ళయ్యాక పెళ్ళాం కొంగుబట్టుకొని అమ్మా చెల్లెళ్ళ వంక కన్నెత్తిచూడరు. మా ఫ్రెండ్ గిరిజ అని ఓ అమ్మాయి వుంది. దాని అన్నలు పెండ్లి చేసుకుని వెళ్ళిపోయారు. తల్లిదండ్రులు పెద్దవాళ్ళైపోయారు. దానికి పాతిక సంవత్సరాలు దాటిపోయాయి. ఇక తనకు పెండ్లిగాదు అని తీర్మానించుకుని నిట్టూర్పులువిడుస్తూ కూర్చుంది! పాపం!''

భ్రమరాంబలో చలనం కలిగింది. హఠాత్తుగా కళ్ళ నుండి జలజల కన్నీళ్ళు రాలాయి. ఆవేశంగా సంధ్య చేతులు పట్టుకుని, ''అమ్మా! నాతల్లీ! నా కళ్ళు తెరిపించావమ్మా! లోకంలో ఇన్నిన్ని మోసాలున్నాయా ? పాపం! ఆడకూతురే! పసిబిడ్డల్ని వదలి భర్త చచ్చిపోయాడే! అయినా ఆ ఆడకూతురు అష్టకష్టాలుపడి బిడ్డల్ని ప్రయోజకుర్ని చేసిందే? బంధువులంతా పగబట్టినా సమర్థించుకొస్తున్నదే? అట్లాంటి దానికి సానుభూతి చూపి సాయం చెయ్యాల్సింది పోయి ఇంత మోసమా? ఇంత అన్యాయమా? ఇంత ఘోరమా ?'' అని విలవిలలాడింది భ్రమరాంబ.

స్వయంవరం

''హుఁ! ఎద్దు పుండు కాకికి రుచిగానే వుంటుంది. కానీ, తన మీద వాలకుండా ఎద్దు కాకిని తోలుకోవాలిగదా ?''

''రానీ! రేపొస్తాడట! మాయముండా కొడుకు! వీపు విరగ్గొంచి మొహం మూడిస్తాను.''

''తొందరపడకండి! ఆ పుండరీకాక్షయ్యను ఏమీ అనకండి. అతడిదగ్గర నా ప్రస్తావన తేకండి. నిమ్మళంగా మాట్లాడండి. ముందు మల్లిక సంబంధం రైట్ చెయ్యమనండి! మల్లిక పెళ్ళయ్యాక అనుకున్నట్లు జరుగుతుంది.''

''అద్గదీ సంగతి! వాడు మాయముండా కొడుకైతే దొంగకు తేలు కుట్టినట్టు అవుతుంది. లేదా వాడి నిజాయితీ బయటపడుతుంది. ఎట్లాగైనా లాభమే!''

భ్రమరాంబ ప్లేట్లో ఉప్మా అయిపోవడాన్ని గమనించి హడావిడిగా వంటింట్లోకి వెళ్ళి, మరింత ఉప్మా తెచ్చి సంధ్య వద్దు వద్దంటున్నా వినకుండ రెండు గరిటెల ఉప్మాను వడ్డించింది.

''ఉండమ్మా! కాఫీపెట్టుకొని వస్తాను' అంటూ భ్రమరాంబ వంటింట్లో కెళ్ళింది.

మల్లిక భ్రమరాంబ పోజును, అద్దెకు తీసుకున్నట్లుగా సంధ్యను తేరిపారచూస్తున్నది.

''సంధ్యగారూ!...''

''టట్! టట్! అయితే నీవు నా ఫ్రెండువు కాదన్నమాట!''

''సంధ్యా ?...''

''యస్! మల్లికా! మై డియర్! వాట్ కెన్ ఐడూ, ఫర్ యూ, ప్లీజ్!''

''సంధ్యా! నీవు పార్లమెంటులో ఉండవలసిన దానవు!''

పిచ్చిపిల్ల! సంగతులన్నీ తెలిస్తే, ప్రైంమినిష్టర్‌గా పోటీ చేయమంటుంది — అనుకుంది సంధ్య.

భ్రమరాంబ కాఫీ తెచ్చి సంధ్యకు చాలా దగ్గరగా కూర్చుని ''ఉప్మా తినమ్మా!'' అన్నది.

''ఎక్కువైందండీ!''

''ఎంత ఎక్కువలేదూ ? ఆ కాస్త తిని, కాఫీ తాగమ్మా!'' అని, కాఫీ గ్లాసు సంధ్య దగ్గర పెట్టింది.

సంధ్య ఉప్మాఅంతా తిని, కాఫీ త్రాగింది.

''అయ్యో! అయ్యో! ఎంత ప్రమాదం తప్పింది? వాడి తియ్య తియ్యటి మాటలు విని, ఎంతో మంచి మనస్సు ఉన్నావాడని, అనుకున్నాను ?''

''అవునండీ! ఇలాంటివే, ఆయన చాలా చేస్తుంటాడు. మీరు మట్టుకు, ఆయన్నేమీ అనకండి బహుశః నా ఆలోచన తప్పు కావచ్చు. ముందు అమ్మాయి పెండ్లి చేసి, తరువాత అబ్బాయి పెండ్లి చేస్తాననండి. నిజంగా, అలా జరిగితే ... అందరూ సంతోషిస్తారు ''

''ఆఁ! వాడిబొంద! ఇంకేం చేస్తాడు! నేను అట్లా అన్నానంటే, తిరిగి చూడకుండా, పారిపోతాడు.''

''మరినేను, ఇక వెళ్ళిరానా, అండీ ?''

''అట్లాగే! పోయిరా అమ్మా! నీకు తీరిక చిక్కినప్పుడల్లా, తప్పకుండా వస్తుండమ్మా! నిన్ను, ఆ కనకదుర్గ తల్లి పంపిందనే, భావిస్తున్నాను తప్పకుండా వస్తుండమ్మా!'' అన్నది భ్రమరాంబ.

సంధ్య బయలుదేరింది. సంధ్యవెంట మల్లిక గూడా లేచింది. బజార్లోకి వచ్చాక,మల్లిక అన్నది—

''థ్యాంక్స్, సంధ్యా ?''

''ఎందుకు ?''

''మా ప్రాబ్లెం సాల్వు చేసినందుకు!''

''డోన్ట్ మెన్షనిట్! మరి నేనికవస్తా!''


''బై''

''బై!''


సంధ్య బజార్లో నడుస్తూ ఉంటే, కాళ్ళు నేలమీద ఆనినట్లు అన్పించలేదు. దేహం అంతా దూది పింజలా, గాలిలో తేలిపోతున్నట్లు అన్పించింది. సంతోషంతో, మనస్సు గంతులు వేసింది

హరికృష్ణా! మై డియర్ హరికృష్ణా! చిక్కావోయ్! రెండు అవాంతరాలను ఎదుర్కొని నీకు దగ్గర అయ్యాను. ఇక, నన్ను నీ దానిగా చేసుకునే భారం నీదేనోయ్! 'టా! టా!' అనుకుని, సంధ్య సిటీబస్ ఎక్కి, బస్ డిపోకు చేరి, నాన్‌స్టాప్‌లో విజయవాడ చేరి, ఇంటికి వెళ్ళింది.

[ఇంకా వుంది]



మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...




ఇది తప్పక

డెట్

డిటర్జెంట్
బిళ్ల వుతుకే



Shilpi DM 35A/78 Te



దేశంలో వేర్వేరు ప్రాంతాలలో లింగోద్భవ మూర్తి వైచిత్రి!



కాళహస్తిలో ..

"శివ" అనే పదానికి శుభము, సౌమ్యము అని అర్థాలు. ఈ పదాన్ని వేదాలలోనే వాడినారు అయితే వేదాలలో ఈ పదము ఏ ఒక్క దేవుని పేరుగా గాక వివిధ దేవతలకు అన్వయించే ఒక విశేషణంగా వాడుకలో వుంది కాని ఉపనిషత్తులలో ఒకటైన శ్వేతాశ్వతరోపనిషత్తులో శివ పదాన్ని రుద్రునికి ఒక నామాంతరంగా ఉపయోగించినారు. రుద్రుడు వేదకాలంలో కూడా ఆరాధితుడైన దైవమే.

శివుడు లింగరూపంలోనే గాక ప్రతిమా రూపమున కూడా ఆరాధ్యుడే. లింగోద్భవమూర్తి అనేది శివుని ప్రతిమా రూపాలలో ఒకటి దక్షిణ భారత దేశ దేవాలయాలలో ఎక్కువగా కనిపించే ఈ ప్రతిమను గర్భ గృహము యొక్క పశ్చిమ గోడలోని దేవకోష్ఠములో వుంచాలని ఆగమాలు చెప్తున్నాయి.

లింగము ఆద్యంతములు తెలుసుకోవాలని విష్ణువు, బ్రహ్మ వరాహ, హంస రూపాలతో ప్రయత్నించి విఫలులైనారన్న విషయం లింగ, కూర్మ, వాయు, శివ పురాణాలలో ఒకేవిధంగా వుంది.

లింగము యొక్క ఊర్ధ్వ భాగమును వెదికేటప్పుడు పై నుంచి క్రిందకు రాలివస్తున్న కేతకి పుష్పము బ్రహ్మకు కనిపించింది. నీవెక్కడ నుంచి రాలి పడుతున్నావని బ్రహ్మ అడుగగా ఆ పుష్పము మహేశ్వరుని శిరముపై నుంచి అని సమాధానం ఇచ్చింది. బ్రహ్మ ఆ పుష్పాన్ని చేజిక్కించుకొని తాను లింగము యొక్క కొనను కనుగొంటినని దానికి ఋజువుగా పుష్పాన్ని తెచ్చానని విష్ణువుతో అబద్ధం చెప్పాడు. ఈ అబద్ధానికి ఫలితంగా బ్రహ్మకు భూలోకంలో పూజలులేకుండా పోయినవి

ఇప్పటికి షుమారు పన్నెండువందల సంవత్సరాల క్రితం నిర్మించిన కాంచీపురం కైలాసనాథాలయంలో లింగోద్భవమూర్తి శిల్పమున్నది. దీనిలో శివునకు ఎనిమిది చేతులున్నవి. చేతులలో పరశు, శూలము, అక్షమాల మొదలగునవి కలవు శివుని మోకాలి క్రింద భాగము చూపబడలేదు శివుని కిరీటంలో చంద్రరేఖ వున్నది. విష్ణువును మనుష్యాకారంలోను, నాలుగు చేతులు, వరాహపు తలతోను చూపినారు. రెండు చేతులలో శంఖ చక్రము లున్నవి. రెండు చేతులు భూమిని త్రవ్వుచున్నట్లు వున్నవి. బ్రహ్మ మానవరూపంలో గాలిలో ఎగురుతున్నట్లు చెక్కినారు. లింగమునకు కుడివైపు బ్రహ్మను ఎడమవైపు విష్ణువును చూడవచ్చు.

పంపినవారు :

డా. వేమూరి కామేశ్వరరావు

అలంపూర్ లో ...


అలంపూరులోని స్వర్గబ్రహ్మ దేవాలయం లోనూ, ఎల్లోరాలో రాష్ట్రకూటులు నిర్మించిన కైలాసాలయంలోను, కాళహస్తీశ్వరాలయంలోనూ, శ్రీశైల మల్లికార్జునాలయం ప్రాకార శిల్పాల లోనూ, ఇంకా పలు ప్రదేశములలో లింగోద్భవ మూర్తిని చూడవచ్చును

శ్రీశైల శిల్పంలో ప్రత్యేకత కలదు. పానవట్టము మీద పొడవైన లింగమున్నది. లింగము పైన శివుని రూపము లేదు. లింగమునకు కుడివైపు హంస, బ్రహ్మను చూడవచ్చు. ఎడమవైపు వరాహమును, విష్ణువును చూడవచ్చు.

ఎల్లోరాలో...



కాంచీపురంలో...



ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

ఎస్. [illegible] ఆర్. వేములవాడ

జీవితమే ఒక సినిమాలాంటిది కదా ? జనులు సినిమా ఎందుకు చూస్తుంటారు ?

పక్కవాడి జీవితం ఎలా వుందోనని !

ఎస్. ఎల్. ఎన్. – [illegible]

నిజ జీవితంలో పేషంట్లు నీరసంగా పాలిపోయి బొట్టు ఉండదు. కాని సినిమాలో అసహజంగా పేషెంట్లు ముఖం ఫ్రెష్‌గా ఉంటుందేమిటి?

అలా ఉండక పోతే ఆర్టు ఫిల్ము అనుకుని మీరు రారేమోనని భయం.

ఆర్. [illegible] ఎన్. [illegible]

రామచంద్రుని భార్య సీతాదేవి రావణాసురుడివద్ద వుంది. మరి అప్పుడు అతన్ని శపించవచ్చు కదా ? ఎందుకు శపించలేదు ?

ఆమే శపించేసి చక్కావస్తే, రాముడి ఘనత తెలిసే దెట్లా ? !

జి. బి. [illegible]

సామాన్యముగా రచయిత్రుల ఇండ్లలో మగ వారే వంటవని చేస్తారని విన్నాను. మరి ...

మీరు విన్నది మగాడ రచయిత్రిల ఇండ్లలో అయి ఉంటుంది !

[illegible]

స్త్రీ తన కంటె ఎక్కువ అర్హతలున్న భర్తను కోరుకుంటుంది. కానిపురుషుడుతనకంటె తక్కువ అర్హతలున్న భార్యను కోరుకుంటాడు ఎందుకు?

తనకంటే అర్హతలున్న భర్త పోషణ భారాన్ని వహిస్తాడన్న ఆశ భార్యకీ, తనకంటె తక్కువ అర్హతలు వుంటే భార్య అణకువ ప్రదర్శించడమేకాదు—తనకి కాంప్లెక్సులు రాకుండా వుంటాయని మగవారు కోరుకుంటారలా !

[illegible]

నేడు రచనల స్థాయి పలచబడి పోడానికి గల కారణం ఏమై ఉంటుంది ?

మంది ఎక్కువ అయితే మజ్జిగ పల్చన అన్నది వినలేదా ? ఎక్కువ రాయవలసి వస్తున్న కొద్దీ స్థాయి పల్చబడుతూంది. పత్రికలు పెరుగుతూంటే రచయితలూ, రచనలూ పెరిగిపోక తప్పదు కద. ఈ రచనా వ్యాసంగంలోనే అక్కడక్కడ మంచి రచనలు రాకుండా పోడంలేదు.

జి. [illegible]

పూర్వం దోపిడీ దొంగలని ప్రజలు అసహ్యించుకునేవారు. ఇప్పుడు దొంగల్ని గౌరవించవలసి వస్తోంది. అందలం ఎక్కించవలసి వస్తోంది. ఎందుచేత ?

రాజకీయాల్లో నైతిక విలువలకి స్థానంలేక పోవడంచేత వ్యక్తిగతంగా నీతిమంతులు కానివాళ్ళ సమాజానికేం చెయ్యలేరు—స్వార్థం చూసుకుంటారే తప్ప.

ఇప్పుడు ఆడవారికంటే మగవారికే మేకప్‌కి టైము ఎక్కువ పడుతోంది. కారణం ?

కాలమహిమ.

కబీరు – తిరుపతి

స్త్రీకి స్వేచ్ఛ ఉండడం అవసరమే. కాని శృతిమించిన స్వేచ్ఛ అనర్థాలకు దారితీస్తుంది.

ఒక్క స్త్రీకేకాదు— పురుషునికేనా అంతే.

బి. సి. [illegible]

పుణ్యము చేసిన వారికి స్వర్గం, పాపం చేసిన వారికి నరకం, మరి భూమి ఎవరికోసం ?

పాప పుణ్యాలు చేసుకుంటూ బ్రతికున్నవారి కోసం.

కె. జి. [illegible]

ఈ లోకంలో పుట్టినతరువాత నేర్చుకోవలసిన మొట్టమొదటి పాఠం ఏది ?

సహజీవన సూత్రం.

మిత్రులుఎప్పుడుశత్రువుగా మారతారు ?

ఐశ్వర్యం రావడంతో.

రచయిత్రి కావడానికి చదువు ముఖ్యమా ? లోకజ్ఞానం ముఖ్యమా ?

ప్రస్తుతం రెండూ అక్కరలేదు. వెనక్కి చూడకుండా పేజీలు నింపకల్గడం, కల్పనలు అల్లకల్గడం.

జి. హెచ్. [illegible]

చిన్నప్పటి నుండి తల్లి తండ్రి అంటే ప్రాణం పెట్టే బిడ్డలు పెళ్లి కాగానే ఎందుకు మారిపోతారు?

పెళ్లి ఎందుకు చేస్తారు. సహచర్యం కోసమే కద. అలాంటప్పుడు కోడలొచ్చి కొడుకుని దూరం చేసిందని ఎందుకనుకోవాలి తల్లిదండ్రులు. కొడుకులు మారడం ఎంత సహజమో, తల్లిదండ్రుల దృక్పథం మారకపోవడం, అంత అసహజం. [illegible] భుజం దాటితే కొడుకైనా స్నేహితుడన్నారండి..

ఇప్పుడేం సీరియల్ రాస్తున్నారు ?

కడుపు తీపి!..

పి. ఎస్. ఆర్. ఎస్. – [illegible]


దేవాలయాలు బాబాలు [illegible] మూఢ నమ్మకాలు, మూఢ ఆచారాలనుండి ప్రజలు విముక్తులయ్యేది ఎప్పుడు? మార్గమే లేదా?

ఉంది— రేషనల్ థింకింగు. కాని అది అక్షర జ్ఞానం లేకపోతే, విస్తరించదు. నిరక్షరాస్యత మీద బ్రతికి డబ్బు చేసుకొంటూ ఉన్న నాయకులు దాన్ని [illegible] కబుర్లే చెప్తారు. కాని అది పోతే, వీరి ఉనికికే ముప్పు అని తెలుసు. ఇదో చక్రభ్రమణం. అందుకే [illegible], బాబాలూ, ఆచారాలు సాగిపోతూనే ఉంటాయి.

ఎన్. ఎస్. ఎల్. [illegible]

నాకు చూసినవల్లా చేయాలనిపిస్తుంది. రచనలు చేయాలని, కార్టూన్లు గీయాలని, పాటలు రాయాలని...

చాలు చాలు. జాక్ ఆఫ్ ఆల్ ట్రేడ్స్ మాస్టర్ ఆఫ్ నన్ సూక్తి స్మరణం చేయండి.



సినిమా విశేషాలు

—జి. వి. జి



'ఆటగాడు' లో శ్రీదేవి



'రాజాధిరాజు' లో సుమలత

"రాజాధిరాజు"లో నీచాతినీచుడు

దొంగతనాలు చేసే టామ్‌ను ప్రయోజకుడ్ని చేయాలని 'ప్రభువు' నిర్ణయిస్తే, టామ్ మనసును కలుషితం చేయాలని సైతాన్‌లాంటి సైతాన్ పన్నాగం. "మీ అన్నకి గవర్నరు మొగుడు గవర్నరుకి రాజు మొగుడు. ఏం? నే చెప్పినట్టు చేస్తే, నువ్వు వాడికి మొగుడవుతావు. హహో!" అంటూ పాలెస్‌లోకి టామ్‌ను తీసుకెళ్లిన సైతాన్ "వెరీ గుడ్ శిశువా! ఇది ఆ రాజుగారి కొంప. ఆ ముసలి శిశువు మహారసికుడు దేహం వయసు 97 ఏళ్ళు. మనసు పదేళ్ళు వాడికి ముసలి పెళ్ళాం కాక 365 మంది ప్రియురాళ్ళు. వాడికేదో ఆడాళ్ళ సరదా అయితే, మీవాడికి—ఆదే— మీ దేవుడికి వాడిని ఏడ్పించాలని సరదా చూడు— వాడి ఓపిక లాగేసి, పళ్ళు పీకేసి, చూపు రూపు ఊపు తగ్గించేసి ఏడిపించడం మీ దేవుడి ఆనందం, వినోదం చూడు, శిశువా!" అన్నాడు

చావుబతుకులమధ్య కొట్టుమిట్టాడుతున్న ఆ రాజు పక్కన సేనాధిపతి, ఇద్దరు మంత్రులు నిలుచొని ఉన్నారు ఆరుగురు పడుచుపిల్లలు రాజుకి సేవలు చేస్తూంటే, ముగ్గురు వైద్యులు ఏవేవో పెద్ద పెద్ద పుస్తకాలు చూసి మందులు కలబోస్తున్నారు

రాజు ఆయాసంతో మూల్గుతూ, "డాక్టర్లూ! మంచి మందిచ్చి నన్ను బతికిస్తే, సగం రాజ్యం ఇచ్చేస్తాను బతికించకపోతే, దెయ్యమై వచ్చి చంపేస్తాను ఎవరే! రోజీ! రీటా! ఎక్కడ చచ్చారందరూ? దగ్గరుండండే నన్ను పట్టుకోండే బతికించుకోండే!" అన్నాడు

ఆయన బతకడం ఎవరికీ ఇష్టంలేదు సేనాధిపతి ఓ వైద్యుని పక్కకు తీసుకెళ్ళి, "ఆయనగారు ఇంకా వందేళ్ళు మనల్ని, ఆ పిల్లల్ని పీక్కుతింటాట్టు! ఆ విషం పోసేయ్ పోగానే నేను తిరుగుబాటు చేస్తా," అన్నాడు

వాళ్ళకు కనపడకుండా అక్కడే ఉండి ఈ సంభాషణ విన్న సైతాన్, టామ్‌లు గాభరా పడ్డారు

"సైతాన్! ఆయన్ని - చంపేస్తారా?" టామ్ అడిగాడు


"శిశువా! ఏమి? వాళ్ళని చంపనిస్తే నువ్వెలా రాజవుతావు? నువ్వే చంపు హి హి! మీ దేవుడు చేసిన మనుషుల బుద్ధులు చూడు రాజు బతకాలని ఒకడు చావాలని ఒకడు మందులో



'గ్రహణం విడిచింది'లో మురళీమోహన్, కవిత
(దిగువ) 'బొమ్మల కొలువు'లో చంద్రమోహన్



'నన్నాయి అప్పన్న'లో జయప్రద





విషం విషంలో మందు నిజంలో అబద్ధం నవ్వులో ఏడ్పు ప్రేమలో దగా—మోసం—కుట్ర! ఏమి? అహా! ఏం కత్తి బుద్ధులయ్యా మీవి? ఏహా!'' అంటూ నైతాన్ అంతర్థానమై పోయాడు

విజయచందర్ (టామ్), నైతాను (నూతన్ ప్రసాద్), రాజు (ముక్కామల)తో పై సన్నివేశాన్ని ట్రిక్ షాట్స్‌తో తీశారు డైరెక్టర్ బాపు 'రాజాధిరాజు' వన్నెల చిత్రం రామచిత్రవారి తయారీ

చిచ్చురపిడుగు


"ఫిబ్రవరి 2 న ఫస్ట్ సాంగ్ రికార్డ్ చేశాం షూటింగ్ కూడా ఈ నెలలోనే ప్రారంభిస్తున్నాం," అన్నారు గిరిబాబు ఈయన కథ రాసి సమర్పించే మాధవీ చిత్ర వారి "చిచ్చురపిడుగు" వన్నెల చిత్రంలో ఈయనతోపాటు రంగనాథ్, ప్రభాకరరెడ్డి, ఎం రంగారావు, కాంతారావు, ప్రభ, జయమాలిని పాత్రధారులు జంధ్యాల, సత్యం, దేవరాజ్, రంగారావు, కందస్వామి సాంకేతిక బలంతో రామచంద్రరావు దర్శకత్వంలో ఎర్రా శ్రీదేవి నిర్మాత

ఆరని మంటలులో అరచేతి దెబ్బలు

కాలేజ్ వద్ద బస్ దిగి, ఫ్రెండ్స్‌తో కలిసి లోపలి కెళ్ళబోతున్న శారద (సుభాషిణి) ఆగింది గేటు బయట సోడాబండి దగ్గర సోడా తాగుతూన్న ఓ షోకేలా, శారదను చూసి ఈల వేశాడు "బుక్స్ పుచ్చుకోండే వాడికి కాస్త టిఫిన్ పెట్టొస్తాను," అంటూ తన పుస్తకాలను ఫ్రెండ్స్ కిచ్చి, ఆ కుర్రాడి దగ్గరి కెళ్ళింది శారద "హలో, సర్! మీరు ఈల చాలా బాగా వేస్తున్నారు ఈల పాట రఘురామయ్యగారి చుట్టాలా మీరు ?"

"కాదు అయినా చాలా బాగా వేస్తాను ఇదొక ఆర్టు," అన్నాడా కుర్రాడు

"కరెక్టు ఈ ఆర్టు నేర్చుకోవాలని నాకు చాలా ఇంటరెస్టు కాస్త వినిపించరూ ?" అంది శారద


ఫిలిమ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ డి.వి.యస్.రాజు


కుర్రాడు స్టైయిల్‌గా ఈల మొదలెట్టాడు మరుక్షణంలో శారద గుద్దిన గుద్దుకి బంతిలా ఎగిరెళ్ళి పడ్డాడు శారద కరాటే దెబ్బలకు అదిరిపడ్డ సోడాబండివాడు గాభరాగా సోడాలు కొట్టుకొని తాగేస్తున్నాడు


శారద చేతివాడికి ఆ కుర్రాడి కన్ను కప్పంత వాచి, పెదవి చిట్లి, జుట్టు రేగిపోయింది


"ఏదీ! ఇప్పుడోసారి కన్నుకొట్టు ఇంకోసారి ఈలవెయ్!" అంటూ శారద కరాటే పోజిచ్చి, "ఇంకోసారి ఈ ఆర్టు వాడావో నీ బాడీలో ఒక్క పార్టు కూడా మిగలదు జాగ్రత్త! పరుగెత్తు!" అంది


వాడు పడి లేస్తూ పరుగులంకించుకునేసరికి శారద ఫ్రెండ్స్ విరగబడి నవ్వారు

టి వి సెలెక్ట్స్ "ఆరని మంటలు" వర్ణ చిత్రాన్ని కె వాసు దర్శకత్వంలో కె మహేంద్ర, టి వెంకటేశ్వర్లు నిర్మిస్తున్నారు






ఓహ్ ! అపూర్వం...
ఉత్తేజం చిందే ఆ వ్యాఖ్యలను
మీరు రాబించేందుకే మరి
మదురా బట్టలు
మదురా కోట్స్ ఉత్పాదన



'కాళి'లో రజనీకాంత్, చిరంజీవి


డి. రామానాయుడు నిర్మించే భారీ చిత్రాలు

టీ నగర్, వాల్మీకి స్ట్రీట్‌లో అత్యాధునికంగా నిర్మించిన బ్రహ్మాండమైన భవంతిలోకి రామానాయుడు తన సురేష్ కార్యాలయాన్ని

సినిమా

మార్చాక మరింత ఆక్టివ్, బిజీ అయిపోయారు ఓ వైపున కె బాపయ్య దర్శకత్వంలో హేమమాలిని, రాజేష్‌ఖన్నా ప్రభృతులతో ''బందిష్'' (చిలిపికృష్ణుడు) హిందీ చిత్రం, మరోవైపున కుహనాధన్ దర్శకత్వంలో ''కక్ష''

చిత్రం తెలుగు నటీనటుల్లో దాదాపు మూడు వంతులకు పైగా ఈ చిత్రంలో పాల్గొంటున్నారు ఒకసారి ఒకేరోజు ఈ రెండు చిత్రాల షూటింగ్‌లు వాహినీ స్టూడియోలోని మూడు ఫ్లోర్స్‌లో జరిగాయంటే — ఉభయభాషా చిత్రాల్లోని తారలందరినీ ఒకేరోజు అలా సమావేశపరచగలగడం అపూర్వమైన విషయమే 3, 8 ఫ్లోర్‌లలో



'రాజాధి రాజు'లో నూతన్‌ప్రసాద్, విజయచందర్

"కక్ష", 6 వ ఫ్లోర్‌లో "బందిష్" షూటింగ్‌లతో ఆరోజు వాహినీ స్టూడియో ఎంతో కళకళలాడిపోయింది

"కక్ష" చిత్రానికి ఇటీవల బెంగళూరుకు 45 కిలోమీటర్ల దూరంలో వున్న రామనగరం వద్ద కొన్ని కీలక సన్నివేశాలు, గగుర్పాటు కలిగించే స్టంట్లు చిత్రీకరించబడ్డాయి చుట్టూ కొండలమయమై వున్న ఆ ప్రాంతంలో లోగడ "షోలే" హిందీ చిత్రం చిత్రీకరించబడింది మద్రాసు నుంచి 300 మంది గల యూనిట్‌తో 20 గుర్రాలు, 11 కార్లు, 2 జీపులు, 3 వాన్‌లు ఆ ప్రాంతానికి తరలించబడ్డాయి దారికి అడ్డుగా వేసిన మంటల మీదుగా గుర్రాలు దాటి వెళ్లడం, అధిక వ్యయప్రయాసలకోర్చి ఓ లోయలో వేసిన వంతెనను డైనమైట్‌తో పేల్చివేయడం వగైరా సన్నివేశాలను రెండు యూనిట్‌లతో చిత్రీకరించారు

"రోజుకు రెండున్నర లక్షల రూపాయలదాకా ఖర్చవుతోంది అసలీ చిత్ర నిర్మాణం అనుకున్న బడ్జెట్‌కన్నా పెరిగిపోయింది లెక్కలేనన్ని పెట్టుబడులు వేయవలసివచ్చింది దాదాపు 80 లొకేషన్‌లలో షూటింగ్‌లు జరిపాం ఇది నా 30 వ చిత్రం," అన్నారు రామానాయుడు ఆయన ఇంతవరకు తెలుగులో 21, తమిళంలో 5, హిందీలో 4 చిత్రాలు తీశారు

తమకు అన్యాయం చేసిన వారిపై "కక్ష" పూనిన సాహసికులు శోభన్‌బాబు, మురళీమోహన్, మోహన్‌బాబు శోభన్‌బాబు జంటగా శ్రీదేవి, చెల్లెలుగా జయచిత్ర – ఈమె ప్రియుడుగా మురళీమోహన్ నటిస్తున్నారు ఇంకా సత్యనారాయణ, రంగనాథ్, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, గుమ్మడి, అల్లు రామలింగయ్య, కె వి చలం, జమున, రమాప్రభ, సి ఐ డి శకుంతల, పి ఆర్ వరలక్ష్మి, లీల, బేబీ గౌరి వగైరా ఎందరో వున్నారీ చిత్రంలో డైరెక్టర్ వి సి కుహనాథన్ కథ, స్క్రీన్‌ప్లేకు జంధ్యాల సంభాషణలు రాశారు ఆత్రేయ, ఆరుద్ర గీతాలకు చక్రవర్తి బాణీలు కూర్చారు ఛాయ, శిల్పం, సహకార దర్శకత్వం, నృత్యాలు, కూర్పు, స్టంట్‌లను వెంకట్, బి చలం, కె మురళీమోహనరావు, సలీమ్, రవి, శివం – రాజ్, నిర్వహించారు ప్రొడక్షన్ కంట్రోలర్ ఎన్ మొహియుద్దీన్

రామనగరంలో ఔట్‌డోర్ షూటింగ్ జరిగిన వెంటనే మద్రాసులో 60 మంది నర్తకీమణులతో పతాక సన్నివేశాలు చిత్రీకరించబడ్డాయి ఫిబ్రవరికి షూటింగ్ పూర్తయి, మార్చికి విడుదలవుతుంది ఆ తర్వాత ఎ ఎన్ ఆర్, శోభన్‌బాబు, కృష్ణంరాజులతో మూడు చిత్రాలను ప్రారంభిస్తారు రామానాయుడు





'మహాలక్ష్మి'లో ఒక దృశ్యం

రాజకీయాలతో ముడిపడ్డ సినిమా టైటిల్స్

1977 ఎన్నికలప్పుడు ఎం. జి. ఆర్ తను నటించే ఒక తమిళ చిత్రానికి "నాళై నమదే" (రేపు మనదే) అని పేరు పెట్టారు. ఆయన పార్టీ గెలుపొందింది. ఎ. ఐ. డి. యం. కె మంత్రివర్గం ఏర్పడింది. (ఆయన పార్టీకి 19 స్థానాలు రాగా, డి. యం. కె. పార్టీకి 2 స్థానాలు వచ్చాయి). ఇటీవల 1980 ఎన్నికలకు ముందు ఎం. కరుణానిధి "కాలమ్ బదిల్ సొల్లుం" (కాలమే తీర్పు ఇస్తుంది) అనేచిత్రానికి స్క్రిప్టు రాసి, సమర్పించారు. ఇప్పుడీయన డి. యం. కె. పార్టీకి 16 స్థానాలు రాగా, ఎం. జి. ఆర్ పార్టీకి 2 స్థానాలు వచ్చాయి!

మౌషుమీఛటర్జీకి అభినందన

"ఘర్కీ లాజ్" హిందీ చిత్రంలో మౌషుమీ ఛటర్జీ చెమిటి, మూగ వనితగా అద్భుతంగా నటించినందుకు అభినందిస్తూ అనితా రామచంద్రన్ అనే మహిళ ఉత్తరం రాసిందట. పాపం, ఈ అభిమాని చెమిటి, మూగ వనితట అసలు.

సినిమా

"ఖిలాడీ కృష్ణుడు"

కృష్ణ హీరోగా నటించే సరోజినీ ఆర్ట్స్ వారి పై వస్నేల చిత్రానికి జనవరి 29 ఉదయం ప్రారంభోత్సవం జరిగింది. విజయనిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో నలుగురు డాక్టర్లు ఎ. వి. కె. రెడ్డి, టి. వి. ఎల్. రెడ్డి, ఎస్. డి. అహమద్, పి. నటేశన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీధర్, గిరిబాబు, నాగభూషణం, త్యాగరాజు, మిక్కిలినేని, ధూళిపాళ, కాంతారావు, కె. వి. చలం, సాక్షి రంగారావు, పి. జె. శర్మ, మధుబాబు, సునీత, జి. వరలక్ష్మి, పండరీబాయి, సుమంగళి, జయమాలినితోపాటు మధుబాల అనే నూతన నాయికను పరిచయం చేస్తున్నట్లు చెప్పారు ఈ చిత్రాన్ని సమర్పించే ఎం. ఎ. అజీజ్. తెరవెనుక — అప్పలాచార్య, రమేష్‌నాయుడు, పి. నారాయణరెడ్డి, వేటూరి, సాహితి, లక్ష్మన్‌గోరే, రామలింగేశ్వరరావు, ఆదుర్తి హరనాథ్, శేషు, ఆర్. పద్మనాభం ప్రభృతులు కృషి చేస్తున్నారు. ☆


'శ్రీ వేంకటేశ్వర వ్రత మహాత్మ్యం'లో కవిత, నరసింహరాజు



నాన్నారి కారు నేనే రిపేర్ చేసేశా.



టింకూలాంటి బాబు మీకు ఉన్నప్పుడు మురికి బట్టలు ఒక నిత్య సమస్య. అయినా ఫరవాలేదు. రీగల్ యిచ్చే శక్తివంతమైన నురుగు ఎంతటి మురికినైనా మటుమాయం చేస్తుంది.




రీగల్‌కు గల అధిక నురుగునిచ్చే శక్తి బట్టలలోనికి చొచ్చుకొనిపోయి ఎంతటి మురికినైనా తొలగిస్తుంది. రీగల్‌కు గల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. రీగల్‌కు గల పొదుపు శక్తి ఏ యితర డిటర్జెంట్ సబ్బుకన్న ఎక్కువ ఉతుకులు యిస్తుంది. రీగల్‌ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.

రీగల్

ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టల సబ్బు

Rediffusion/DIL/1002 TL



తెగిపోయిన గాలిపటాలు

టి ఎస్ వి కృష్ణమూర్తి

పెద్ద కథ ప్రారంభం !

ముప్పయిఅయిదు రోజులపాటు యాత్రా సర్వీసుకు వెళ్ళనున్న అశోక్ లేలాండు బస్సును స్వయంగా నాలుగుమైళ్ళ దూరం నడిపించి ట్రయల్ చూసి తీసుకువచ్చి కంపెనీ ఆవరణలో ఆపి క్రిందకు దిగాను. చుట్టూ నాలుగైదు బస్సులు రిపేరి చెయ్యబడుతూ వుండడంవలన ఆవరణ అంతా గడబిడగా వుంది.

అసిస్టెంటు ఫోర్‌మెన్ నా దగ్గరగా వచ్చాడు స్పేరుపార్టుల ఇండెంటు తీసుకుని. యధాలాపంగా ఇండెంటును ఓ పర్యాయం చూసి సంతకం పెడ్తూ అన్నాను,

''మనవద్ద స్టాకులో లేని స్పేరుపార్టుల లిస్టు తయారు చెయ్యమని స్టోరు అసిస్టెంటుకు చెప్పండి.''

అసిస్టెంటు ఫోర్‌మెన్ తల ఊపి విష్‌చేసి వెళ్ళిపోయాడు.

''రాంసింగ్ ! సాయంకాలము ఐదుగంటలకు ఈ బండికి వెళ్ళాల్సిన డ్రయివరును సిద్ధంగా వుండమని చెప్పండి. సర్టిఫికెట్లన్నీ సిద్ధం చెయ్యండి. వెహికల్ ఈజ్ పర్‌ఫెక్ట్ అండ్ క్వయిట్. ఓ. కే!''

అని నా అసిస్టెంటుకు చెపుతూండగా ఆఫీసు బాయ్ వచ్చాడు నా దగ్గరకు.

''సార్ ! మిమ్మల్నెవరో ఫోనులో పిలుస్తున్నారు'' అన్నాడు.

చుట్టూ ఒక పర్యాయం పరికించి చూసి ఆఫీసుకేసి వడివడిగా నడిచాను. నా గదిలోకి వెళ్ళి సీట్లో కూర్చుని బల్లమీద టెలిఫోను ప్రక్కగా తీసిపెట్టివున్న రిసీవరు అందుకుని,

''ట్రాన్స్‌పోర్ట్ మేనేజరు స్పీకింగ్ హియర్'' అన్నాను హుందాగా.

''శేఖర్ ! నేను ... సుజాతని మాట్లాడుతున్నాను'' అని వినిపించింది అవతలనుండి.

''ఓ సుజాతగారా .. ఏమిటండీ విశేషం ... బావున్నారా ?''

అంటూ, ఓరగా చూస్తున్న స్టెనో హెలెన్‌ను గమనించి కొద్దిగా నవ్వుకున్నాను.

''బావున్నాను. నీవు ఒకసారి యింటికి రావాలి. నీతో చాల విషయాలు మాట్లాడాలి'' అంది సుజాత.

చేతిగడియారం చూసుకున్నాను. సాయంకాలము మూడుగంటలు కావస్తోంది.

''సాయంకాలము ఆరుగంటల తరువాత వస్తానండీ ... ఏమిటి విశేషం ?'' అని అడిగాను.

''చాల మాట్లాడాలి. ఆరుగంటల తరువాత ఒద్దు. ఎలాగైనా వీలు చేసుకుని ఐదు గంటలకే వచ్చెయ్యి. చాల ముఖ్య విషయం .. ఫోనుమీద చెప్పేది మాత్రం కాదు.''

ఆశ్చర్యపోయాను నేను. ఆరుగంటల తరువాత ఐతే మధుమూర్తి కూడా ఇంట్లోనే ఉంటాడు. కానీ సుజాత ఐదు గంటలకే రమ్మంటూ ఉంది. అంటే ఏదో విశేషమే ఉండాలి అనుకున్నాను.

''అలాగే వస్తానండీ...తప్పకుండా వస్తాను'' అన్నాను.

''ఎదురు చూస్తుంటాను'' అంటూ అవతల ఫోన్ పెట్టేసింది ఆమె.

ఆలోచిస్తూ ఫోన్ పెట్టేసి ఫోర్‌మెన్ పంపిన రిపోర్ట్సు తాలూకు ఫైలు ముందుకు లాక్కున్నాను.

హెలెన్ చిన్నగా ఓ పొడిదగ్గు దగ్గింది.

'ఆడవాళ్ళకు అర్థంలేని క్యూరియాసిటీ ఎక్కువ' అనుకుంటూ, హెలెన్ వైపు ఓ సారి సీరియస్‌గా చూసి నా పనిలో నేను మునిగిపోయాను.

* * *

సాయంకాలము నాలుగు గంటలా, ఏభయి ఐదు నిముషాలు అయింది కోటుతొడుక్కుంటూ ఆఫీసులోంచీ కంపెనీ ఆవరణలోకి వచ్చాను. ఆఫీస్ బోయ్ నా మోటారు సైకిలును షెడ్‌లోంచీ తీసుకువచ్చి నా దగ్గరగా స్టాండువేసి నిలబెట్టి షేవ్ క్లాత్‌తో హాండిలూ, పెట్రోలు ట్యాంకు, సీటూ తుడిచి ప్రక్కకు జరిగాడు.

జావాను ముందుకు త్రోసి స్టాండు రిలీజ్ చేసి సీటు మీద కూర్చున్నాను.

నేను వాడుకోవడం కోసం కంపెనీవారు నాకు ఓ అంబాసిడర్ కారును ఇచ్చారు. కానీ పెట్రోలు

మంటలు కన్నా ఎక్కువగా మండిపోతున్న పెట్రోలు ధరలను చూసి ఎక్కువగా నా స్వంత మోటారు సైకిలునే వాడుతున్నాను ఈ మధ్య మరీ ముఖ్యమైన అవసరం అయితేతప్ప కారు వెలుపలికి తీయడం లేదు

ఒకేఒక కిక్కుతో స్టార్టు అయిన జావా మోటారు సైకిలు టపటపా శబ్దం చేసుకుంటూ విజయభారత్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ నుండి వెలువల పడి ఏభయి కిలోమీటర్ల వేగంతో సుబాష్ చంద్రబోస్ కాలనీ వైపు సాగిపోయింది నన్ను తీసుకుని

మధుమూర్తి ఇంటి కాంపవుండ్‌లో మోటార్ బైక్‌ను ఆపి దిగి స్టాండు వేశానో లేదో మధుమూర్తి పిల్లలు ముగ్గురూ పరిగెత్తుకువచ్చి నన్ను చుట్టుముట్టారు

''బాబాయ్ ... బాబాయ్ అమ్మ ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటుంది బాబాయ్!'' అంది చిన్నపిల్ల

''అవును బాబాయ్! అమ్మ ఏడుస్తూనే వుంటుంది అన్నమే తినదు ఏమీ తినదు'' అన్నాడు పెద్దకుర్రాడు

వాళ్ళ మాటలు విని ఆఖరి కుర్రవాడు బిక్కమొహంపెట్టి నాకేసి చూస్తున్నాడు

ఆశ్చర్యంతోపాటు కంపరం పుట్టింది నాకు

''అలాగా'' అంటూ పాపను యెత్తుకుని ఇంట్లోకి నడిచాను సుజాతను చూడగానే పిల్లలు చెప్పింది మాటకి మారుపాళ్ళు నిజమని అర్థం అయింది నాకు

తెల్లగా బొద్దుగా వుండే ముఖంలో లక్ష్మీకళ తాండవిస్తూండగా నిండుగా భూదేవిలా కన్పించే సుజాత కొద్దిగా సన్నబడి పీక్కుపోయిన మొహంతో కళావిహీనంగా శోకదేవతలా కన్పిస్తోంది

కంపెనీ పనుల ఒత్తిడివల్ల, మా కంపెనీ బ్రాంచి ఆఫీసులున్న ఊర్లకు తరచుగా క్యాంపులు వెళ్ళిరావాల్సిరావడం వల్ల సుజాతను చూసి రెండునెలలు దాటింది మధుమూర్తితో ఎదురుపడ్డప్పుడు మాట్లాడడంతప్ప ఈ రెండు నెలలలో మధుమూర్తి ఇంటికి రావడం కుదరలేదు నాకు 'ఈమధ్యలో ఏదో జరిగింది' అనుకుంటూ సోఫాలో కూర్చున్నాను

''ఏమిటండీ ఈ అన్యాయం? యింతగా చిక్కిపోయారు ఒంట్లో బాగోలేదా?'' అని అడిగాను

సుజాత జవాబు చెప్పలేదు మౌనంగా వంట గదిలోకి వెళ్ళిపోయింది

'వ్యవహారం ఏదయినా కానీ చాల పెద్దదే' అనుకున్నాను

రెండు నిముషాలలో ట్రేలో ఓ ప్లేటులో సాల్టు బిస్కట్లు, కప్పులో వేడి కాఫీ వుంచుకుని తీసుకువచ్చింది ఆమె

బిస్కట్లన్నీ కాఫీలో అద్దుకుని తినేశాను కాఫీ కప్పు ఖాళీ అయిపోయింది బిస్కట్లు అద్దుకుని తినడంవలన మళ్ళీ కప్పు నిండుగా కాఫీని నింపింది ఆమె కాఫీ త్రాగేసి రెడ్‌విల్సు సిగరెట్ వెలిగించుకుని ప్రశ్నార్థకంగా సుజాత వైపు చూశాను

నా చేతికి ఓ ఉత్తరాన్ని అందించింది ఆమె మౌనంగానే

పోస్టు ముద్రలను బట్టి అది దాదాపు పదిహేనురోజుల క్రితం పోస్టు చెయ్యబడ్డ ఉత్తరం అని గ్రహించాను సుజాతకు వ్రాయబడ్డ ఉత్తరం అది

శ్రీమతి సుజాతామూర్తిగారికి,

ఒక శ్రేయోభిలాషి వ్రాయు ఉత్తరం మీ భర్త మధుమూర్తిగారిని మీరెందుకు యిలా వదిలిపెట్టేశారో తెలియడంలేదు అతను చాలాకాలంగా కూడా చిల్లరమల్లర తిరుగుళ్ళు తిరుగుతున్నాడు

ఈమధ్య అంటే దాదాపు రెండు నెలలుగా స్టాండర్డ్ ఎంటర్‌ప్రయిజస్ కంపెనీలో పనిచేసే టైపిస్టు శ్రీప్రియతో ఏకంగా ఇంకో కాపురమే పెట్టేశాడు గాంధీ కాలనీలోని శ్రీకృష్ణదేవరాయా రోడ్డులో 2-3-124 నంబరు ఇంటిలో

ఇకనైనా జాగ్రత్తపడి కాపురాన్ని సరిదిద్దుకోవడానికి ప్రయత్నించమని సలహా ఇస్తున్నాను

ఉత్తరం చివర్న సంతకం లేదు

''అబ్బే ఇలాంటి విషయాలు మనం నమ్మకూడదండీ ఎవరో దొంగ వెధవలు రాసి ఉండవచ్చు'' అన్నాను

పైకి అలా అన్నాను కానీ మనసులో అనుమానంగానే ఉంది నాకు 'మన దేవుడి సత్యం ఇలాంటిదే కదా' అని

''నేను ఈ ఉత్తరాన్ని గూర్చి వారిని అడిగాను.'' అంది ఆమె కంఠస్వరం కూడా పూర్తిగా మారిపోయి ఉంది ఎక్కడో నూతిలోంచి వస్తున్నట్టుగా ఉంది ఆమె స్వరం

''ఏమన్నాడు?'' క్యూరియస్‌గా అడిగాను

''నిజమే అన్నారు ఆమెను తను వదులుకోలేరట''

సుజాత కళ్ళలోంచి కన్నీరు జలజలా రాలుతున్నాయి

నేను సుజాత కళ్ళలో నీళ్ళు చూడడం ఇదే మొదటి పర్యాయం 'మధుమూర్తి ఎందుకిలా చేశాడు?' అన్న ప్రశ్న నన్ను వేధిస్తోంది మధుమూర్తి ఎవరినో ఉంచుకోవడం నాలాంటి వాడికి పెద్ద తప్పనిపించదు కానీ ఆ విషయం నలుగురికీ తెలిసేలా చేయడం, ముఖ్యంగా కట్టుకున్న భార్యకు నిజాన్ని చెప్పడం చాల పెద్దతప్పు నా దృష్టిలో

ఈ ఆలోచనలలో నేను సతమతం అయిపోతూ ఉండగానే సుజాత చెప్పుకు వెళ్తోంది కన్నీటితో

''ఆయన ఇలాంటి వారని కలలో కూడా అనుకోలేదన్నయ్యా! నన్నూ పిల్లల్నీ ఎంత ప్రేమతో చూసుకునే వారు? కొంతకాలంగానే మరీ విసుగ్గా ఉంటున్నారు ఇంట్లో ప్రతి చిన్న విషయానికీ, కోపపడ్డం అలవాటు చేసుకునేశారు ఈ మధ్య కాలంలో

ఆయనతో మాట్లాడాలన్నా కూడా భయపడాల్సి వస్తోంది నేనూ పిల్లలూ ఈ గడచిన రెండు నెలల నుండీ మరీ ఎక్కువ అయిపోయింది ఆయన ప్రవర్తన ఈ మధ్యని అయితే తరచుగా రాత్రులందు ఇంటికి రావడం మానేశారు ఏమి అడిగినా కోపమే బిజినెస్ వ్యవహారాలలో మరీ బిజీగా ఉండి చికాగ్గా ఉన్నారేమో అని సరిపెట్టుకునేదాన్ని కానీ చివరికి ఈ ఉత్తరం వచ్చాక అంతా తేటతెల్లమైంది''

నాకు మహాకోపం వస్తోంది మధుమూర్తిమీద

ఈ ప్రపంచంలో తప్పుచేయని మానవుడు సామాన్యంగా ఉండడనే నా అభిప్రాయం తప్పులే చెయ్యని వ్యక్తి ఎవరైనా ఉన్నా వారు తప్పకుండా మరుజన్మలో కుక్కయి పుడ్తారని నా నమ్మకం కూడా అందువలన తప్పులు చేసేవాళ్ళంటే నాకు పెద్దగా నీచమైన అభిప్రాయాలు వగైరాలు ఏర్పడవు కానీ చేసే తప్పులేవో మూడవ కంటికి తెలియకుండా చెయ్యడం మంచిది అని అనిపిస్తుంది

మధుమూర్తీ నేనూ ఐస్‌క్రీములు తినే వయసప్పటినుండీ స్నేహితులము

కలసి అయిస్‌క్రీములు తిన్నాము ఆ తరువాత కొంత కాలానికి కలసి కాఫీహోటల్లలో టీలు త్రాగాము కలసి పేకాటలు ఆడాము కలసి బ్రాందీ త్రాగడం అలవాటు చేసుకున్నాము ఎన్నో వందలసార్లు కలసి త్రాగాము

మదిరతోపాటు మానినిని కూడా కలసి అనుభవించేవారిమే కానీ కొన్ని కారణాలవలన ఒక్క విషయంలో మాత్రం మేము కలియలేదు ముఖ్య కారణం ఏమిటంటే ఆ ఒక్క విషయంలో మాత్రం కలసి అనుభవించడం అనేది మా ఇద్దరికీ కూడా అసహ్యమే అవడం

యం ఏ రెండవ సంవత్సరం ఆఖరి

'పగటి కలలు' లో కవిత



రోజులలో మధుమూర్తి సుజాతను ప్రేమించడమూ, నేను నళినిని ప్రేమించడమూ పరీక్షలు అయిపోగానే మధుమూర్తి సుజాత ప్రేమను పొంది ఆమెను పెళ్ళి చేసుకోవడమూ ... నళిని నన్ను పురుగును నలిపినట్లు దులిపివేసి మరొక వ్యక్తిని పెళ్ళి చేసేసుకోవడమూ చకచకా జరిగిపోయాయి.

మధుమూర్తి తన తండ్రికి విశ్రాంతిని ఇచ్చి తమకున్న బిజినెస్ యొక్క మేనేజిమెంటును తను తీసుకున్నాడు. నా తండ్రి పెద్దగా డబ్బున్నవాడు కాకపోవడంవల్ల నేను యం. ఏ. డిగ్రీతో వీధిన పడ్డాను.

దాదాపు రెండేళ్ళు నిరుద్యోగపర్వం. ఆ తరువాత కొద్దిరోజుల తేడాతో తల్లిదండ్రులు పోవడం, ప్రపంచంలో బంధువు అనేవాడు లేకుండా ఏకాకిని అయిపోయిన నాకు పిచ్చిలాంటి దేదో ఆవహించడంతో నిజంగానే పిచ్చివానిలా తయారయ్యాను ఒకరకంగా.

మా నాన్న దాచిపెట్టి వుంచిన కొద్దిపాటి డబ్బూ, ఆయన ప్రావిడెంట్‌ఫండూ ఏకైక వారసుడైన నా చేతికి అందడంతో ఆ డబ్బును ఖర్చుచేస్తూ రాత్రింబవళ్ళూ తప్పత్రాగి ఎక్కడ పడితే అక్కడ పడిపోవడం మొదలుపెట్టాను. అవి నిజంగా నా జీవితంలో చాల చెడ్డ రోజులు ఒక మృగంలా, వింత జంతువులా వుండేవాణ్ణి, గడిపేవాన్ని ఆ రోజులలో.

ఆ రోజులలో మధుమూర్తి నన్ను యెంతో ఆదరించాడు. ఎక్కడెక్కడో త్రాగి పడిపోయే నన్ను వెతికి పట్టుకుని ఏ సమయంలో అయినా సరే టాక్సీలోనో, జట్కాలోనో వేసుకుని తన ఇంటికి తీసుకువెళ్ళేవాడు.

అతనూ, సుజాతా అసహ్యించుకోకుండా నా మొహమూ అదీ తుడచి, బట్టలు, జోళ్ళు విప్పదీసి తిండి తిన్పించేవారు. ఆ రోజులలో మధుమూర్తీ, సుజాతా నన్ను చూసినంత ప్రేమగా ఏ అన్నా వదినా కూడా తమ స్వంత తమ్ముణ్ణి ... మరిదిని చూసివుండరు.

చివరికి వారి ప్రేమ ముందు నా మృగత్వం నశించిపోయింది. వారిచే సంస్కరింపబడ్డ నేను విజయభారత్ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో వందా పాతిక రూపాయల జీతానికి గుమాస్తాగా చేరాను. అక్కడ చేరిన తరువాత యం. ఏ. డిగ్రీ తీసుకున్నందుకు కొద్దిగా బాధపడ్డాను ఏ యల్. యం. ఇ. అయినా చదివి వుండివుంటేనే బావుండేదని అన్పించింది.

తీరిక సమయాలలో కంపెనీ షెడ్లలో మెకానిజాన్ని, మొదలైన పనులను అబ్జర్వుచేస్తూ, మెకానిజానికి సంబంధించిన అన్ని పుస్తకాలూ తెప్పించి చదవడం ప్రారంభించాను.

ఆసక్తి అనేది వున్నవాడికి ఈ ప్రపంచంలో అపజయం అనేదే వుండదు. అచిరకాలంలోనే ఆదే కంపెనీలో అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మెన్ అయ్యాను. ఆ తరువాత ఫోర్‌మెన్ అయ్యాను. అలా ఒక్కో మెట్టే పైకి ఎక్కివచ్చి ఇప్పుడు ఆదే కంపెనీలో ట్రాన్స్‌పోర్ట్ మేనేజరు అయ్యాను.

నా శని రోజులన్నీ వెళ్ళిపోయాయి దాదాపుగా.

తెగిపోయిన గాలిపటాలు

నేను ఈరోజు ఇలా వుండడాన్కి ముఖ్యమైన పునాదులు వేసినవారు సుజాతా మధుమూర్తులు.

వారు నా స్వంతం, నా ప్రాణం. వారి కుటుంబంలో ఎవరికి ఏం అపకారం జరిగినా నాకు జరిగినట్లే.

'ఇడియట్, స్టుపిడ్, ఇంటిలిజంట్ మఫ్' అని తిట్టుకున్నాను మధుమూర్తిని.

సుజాత ఏడుస్తోంది. ఏడుస్తూ చెప్పాకు పోతోంది.

"నేను ఎప్పుడూ ఎవరి ఎంగిలీ తిన్నదాన్ని కాదన్నయ్యా! నా పిల్లలు ఎంగిలి చేసిన పదార్థాలు కూడా నేను తినను. నాకెందుకో అంత అసహ్యం ఎంగిలి పడ్డం అంటే.

ఇది... ఈ... ఈ విషయం తెలిసినప్పటి నుండీ నేను అసహ్యంతో చచ్చిపోతున్నాను. నాకు బ్రతకాలని ఎంతమాత్రమూ లేదన్నయ్యా.. నా తరువాత ఈ పిల్లలు ..."

ఆపై మాటలు పెగలకుండాపోవడంవల్ల చేతులతో మొహం కప్పుకుంది ఆమె.

"వద్దండీ.. వద్దు. అంతంత మాటలు అనకండి. నేను ఇంకా ప్రాణాలతోనే ఉన్నాను. ఆ మనిషిని ఎవరినో మధుమూర్తి జీవితంలోంచి తొలగిస్తాను" అన్నాను ఆవేశంగా.

"చూస్తానన్నయ్యా. ఆయనకూ అదే చెప్పేశాను. ఆమెను ఆయన వదులుకోలేని పక్షంలో నేను ఈ లోకాన్నే వదులుకోవాల్సి వస్తుందని నాకూ అంతకన్నా ఇంకో మార్గం కన్పించడంలేదు. నేను ఏమయినా అయిపోతే... పిల్లల్ని... సిమ్లా హిల్సులో ఉన్న మా అన్నయ్య దగ్గరకు చేర్చవలసిన బాధ్యత మీది." అంది ఆమె గద్గదంగా.

"మీరు ఇలాంటి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకండి. నేను అన్నీ సరిచేస్తాను." అంటూ ఆ ఉత్తరాన్ని చేతుల్లోకి తీసుకున్నాను.

'స్టాండర్డ్ ఎంటర్‌ప్రయిజస్‌లో పనిచేసే శ్రీప్రియ' అని రెండు మూడుసార్లు చదువుకుని ఉత్తరం సుజాతకు అందించేశాను.

హఠాత్తుగా నాకో విషయం జ్ఞాపకం వచ్చింది.

దాదాపు మూడు నాలుగు నెలల క్రితం మిస్టర్ డేవిడ్ జాన్ ఇంట్లో జరిగిన ఏదో పార్టీకి మధుమూర్తి ఒక అమ్మాయిని వెంటతీసుకుని వచ్చాడు. ఆ పార్టీకి అటెండయిన నాకు ఆ అమ్మాయిని పరిచయం చేస్తూ శ్రీప్రియ అనే చెప్పినట్లు జ్ఞాపకం.

'ఐ. సీ!' అనుకుని తల పంకించాను.

మధుమూర్తికి గర్ల్‌ఫ్రెండ్స్ ఎక్కువ.

నాకూ గర్ల్‌ఫ్రెండ్స్ ఎక్కువే!

ఎప్పుడైనా మేమిద్దరమూ కలసి మందులో కూర్చున్నప్పుడు నా గర్ల్‌ఫ్రెండ్సును గూర్చీ, వారితో నేను పొందిన ఆనందాన్ని గూర్చీ మధుమూర్తికి చెప్పడం, అతని అనుభవాలు నేను వినడం మాకు పరిపాటి.

నాకు పెళ్ళీ పెడాకులు లేవు. కానీ పెళ్ళయి పిల్లల తండ్రి అయినా మధుమూర్తిలో ఆ పాత అలవాట్లు పూర్తిగా మాసిపోలేదు. అతను సుజాతకు ద్రోహం చేస్తున్నాడని నేను కొద్దిగా బాధపడ్డా అతనితో ఏమీ అనగలిగేవాణ్ణి కాను. ఎందుకంటే అవే తప్పులు నేను చేస్తూ అతనికి ఎలా బుద్ధిమాటలు చెప్పగలను?

కానీ అతను ఎవర్నో పబ్లిగ్గా ఉంచేసుకోవడం, పైగా ఆ విషయాన్ని గూర్చి భార్యకు తెలియ చెప్పడం నాకు మరీ కోపాన్ని కలిగించాయి.

అతను అందినంతవరకూ ఆనందాన్ని అనుభవించడంలో తప్పు లేకపోవచ్చు. కానీ ఇంట్లో భార్యాపిల్లలకు తన జీవిత రహస్యాలు తెలిసేంతవరకూ తెచ్చుకుని వారి జీవితాలను నరకప్రాయం చెయ్యడం చాల పెద్ద తప్పు.

"నిన్న ఉదయం అనగా వెళ్ళారు ఇంట్లోంచి. ఇంతవరకూ ఇంటికి రాలేదు ఆయన!" అంది సుజాత.

సుజాతకు ధైర్యం చెప్పి నేను మధుమూర్తి కోసం బయల్దేరాను మోటార్‌బైక్ మీద.

* * *

దురదృష్టవశాత్తు మధుమూర్తి అవేళే అనెక్స్‌పెక్టెడ్‌గా మద్రాసు వెళ్ళాడు తన కంపెనీ పనిమీద. అతను రావడాన్కి రెండు మూడు రోజులు పట్టవచ్చని తెలిసింది నాకు.

నేరుగా ఫ్లైట్‌లో వెళ్ళి మద్రాసులో దిగి అక్కడే మధుమూర్తిని కలుసుకుని మాట్లాడాలని అనుకున్నాను మొదట. కానీ ఆ ఆలోచన విరమించుకుని శ్రీప్రియను గూర్చి యంక్వయిరీ మొదలుపెట్టాను.

* * *

"మధూ! యూ డిడ్ ఎ బ్యాడ్ జాబ్!" అన్నాను మధుమూర్తిని కలుసుకోగానే.

'ఏమిట్రా?" అని అన్నాడు అతడు

"అదే ... ఆ శ్రీప్రియ విషయం."

"ఏముందిరా, అనుకోకుండా నా జీవితంలో ప్రవేశించింది. మొదట స్వార్థంతోనే పరిచయం పెంపొందించుకున్నా, ఆమె నా హృదయాంతరాల్లోకి చొచ్చుకుపోవడంవలన ఇక వదులుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. వదులుకోలేకపోయాను! పట్టరీత్యా రెండు పెండ్లిళ్ళు చేసుకోరాదుగా, అందువల్ల పెళ్ళి చేసుకోకుండానే కాపురం పెట్టేశాము" అన్నాడు సావధానంగా.

"బట్ యూ ఆర్ హ్యావింగ్ త్రీ చిల్డ్రన్."

"అఫ్‌కోర్స్! వారికి కావాల్సినదానికి దేనికీ లోటు చెయ్యడంలేదుకదా? నా భార్య పేరిటా, పిల్లల పేరిటా కావల్సినంత డబ్బు వేసి వుంచేశాను కూడా ఫిక్స్‌డ్‌గా."

"ఇడియట్‌లా మాట్లాడకు మధూ! మనిషికి కావల్సినది ఒక్క డబ్బు మాత్రమే కాదు" అన్నాను కోపంగా.

"డోన్ట్ బి సిల్లీ శేఖర్! నా భార్యా పిల్లలకు ప్రేమానురాగాలలో సైతం నేను లోటు చెయ్యడం లేదు. కానయితే శ్రీప్రియ నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించింది. అందువలన ఆమెకు నేను కావాలి, నాకు ఆమె కావాలి. అంతే!"

"కానీ ఒక ఒరలో రెండు కత్తులు ఇమడ్చడం

యెంత కష్టమో అంత కష్టం నీ జీవితంలో ఇంకో మనిషికి స్థానం ఇవ్వడం.''

''కానీ తప్పడంలేదు !''

''మధూ ! నీ ప్రాణమిత్రుడిగా చెపుతున్నాను. శ్రీప్రియను వదిలెయ్యి. ఆమెకు యెంత డబ్బు కావల్సవచ్చినా సరే యిచ్చేసి వదిలించుకో ''

''వాట్ నాన్‌సెన్స్ యూ ఆర్ టాకింగ్. దట్స్ హైలీ ఇంపాజిబుల్. నీవు కాదుగదా ఆ దేవుడు కూడా నా మనసు మార్చలేడు. శ్రీప్రియను నేను వదలడం కల్ల'' అన్నాడు మధుమూర్తి కోపంగా.

''అగ్గిపడు. కానీ ఈ విషయం రహస్యంగా ఉంచాల్సింది. ఎందుకు పబ్లిక్ చేసుకున్నావు ? ఎందుకు సుజాతకు తెలిపావు ? ?''

''రహస్యంగా ఉంచడం శ్రీప్రియకు ఇష్టం లేదు. రెండవ విషయం సుజాతకు నిజం చెప్పకుండా ఉండలేకపోయాను !''

''నీ నిజాయితీకి పద్మశ్రీ అవార్డు ఇవ్వాల్సిందేలే! కానీ ప్రళయం సృష్టించే నిజంకన్నా, అమృతం చిలికించే అపద్దం వెయ్యిరెట్లు మంచిది ఈ ప్రపంచంలో. సరే నీవు శ్రీప్రియను వదిలి పెట్టెయ్యడం కోసం నేనేం చెయ్యాల ? '

''నీవేమీ చెయ్యలేవని చెప్పానుగదరా '' అన్నాడు మధుమూర్తి విసుగ్గా.

ఇక ఆపైన నాకు ఏం మాట్లాడాలో, ఏం చెయ్యాలో తప్పున స్ఫురించలేదు. మధుమూర్తి తెప్పించిన బోర్నవీటా త్రాగేసి లేచి వెళ్ళేస్తూ అడిగాను,

''నేను ఆ శ్రీప్రియను కలుసుకుని మాట్లాడాలని అనుకుంటున్నాను. నీకేమయినా అభ్యంతరమా ?''

మధుమూర్తి లోలోపలే నవ్వుకున్నాడు పరిహాసంగా.

''నాకు నేలాంటి అభ్యంతరమూ లేదు. వెళ్ళి కలుసుకో! అయితే కో యూస్'' అన్నాడు.

''ఉపయోగం లేకపోతే పోనీ... నా ప్రయత్నం నేను చెయ్యాలిగా'' అంటూ బయల్దేరాను.

* * *

ఇల్లు మరీ పెద్దదీ కాదు, మరీ చిన్నదీ కాదు మధ్యరకంగా వుంది. ఫర్నిచర్ కూడా చాల పెద్దగాలేదు. అయితే ఉన్నదంతా కాస్ట్లీ వెరయిటీకి చెందినదే

శ్రీప్రియకు నన్ను నేను పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేకపోయింది. ఎందుకంటే ఆమెకు నేను జ్ఞాపకం ఉన్నానట. అందువలన సాదరంగా ఆహ్వానించింది ఆమె నన్ను.

వెళ్ళి హాల్లోని యూఫోం సోఫాలో కూర్చున్నాను.

''ఏం తీసుకుంటారు ? కాఫీ, టీ, హార్లిక్స్, బూస్ట్ ?'' అని అడిగింది ఆమె. చైనా అలారం గడియారం మృదువుగా అలారం కొట్టినట్లుంది ఆమె కంఠస్వరం.

చక్కటి రూపం; చక్కటి అవయవసౌష్టవం; పాలమీగడ రంగు శరీరం కలిగివున్న ఆమెకేసి పరీక్షగా చూశాను. చంద్రబింబంలాంటి ముఖంలో తీర్చిదిద్దినట్లున్న కనుబొమలు; తామరరేకులవంటి కళ్ళు; ఆకర్షణీయమైన ముక్కు, లేత తమలపాకులవంటి పెదవులు, దానిమ్మగింజలవంటి పలువరుస... వీటన్నింటినీ మించిన కేశ సౌందర్యం. నిజంగా చాలా అందమైన యువతి ఈమె.

''ఒరేయి మధుగా! నీకు పెళ్ళి కాకుండా ఉండి, ముగ్గురు పిల్లలు పుట్టకుండా ఉండి ఉంటే నిన్న తప్పకుండా అప్రిషియేట్‌చేసి ఉండేవాణ్ణి'' అనుకున్నాను మనసులో !

''వేడిగా ఏదయినా తీసుకుంటాను. సాల్టు బిస్కట్లు ఉంటే కలిపి తీసుకుంటాను'' అన్నాను.

పది నిముషాలలో ఆమె వేడి టీ, క్రాక్ జాక్ బిస్కట్లు పట్టుకువచ్చింది వంటగదిలోంచి.

బిస్కట్లు తినేసి రెండు కప్పుల టీ త్రాగేశాను. దాంతో బాగా ఉత్సాహం వచ్చింది. రెడ్‌విల్సు సిగరెట్ వెలిగించుకున్నాను.

''శ్రీప్రియ గారూ, మధుమూర్తికి అందమైన భార్య. ముగ్గురు పిల్లలూ వున్నారని మీకు తెలుసని అనుకుంటాను.'' అన్నాను ఏకంగా రంగం మధ్యకు దిగుతూ

రచయితలకు మనవి

కథలు పంపేవారుకూడా పడిగా తపాలా బిళ్ళలు పంపటం, లేదా కథ పంపిన కొంత కాలానికి తపాలా బిళ్ళలు పంపటం చేయ వద్దని మనవి. కథల పరిశీలనకు ఆరు నుంచి పది వారాలు పట్టవచ్చును కథ ప్రచురణా మోదం పొందిన వెంటనే రచయితకు కార్డు ద్వారా తెలియజేస్తాము. నవలల విషయంలో ఏ విషయం తెలియటానికి నాలుగు మాసాలు పట్టవచ్చును. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదని మరోసారి మనవిచేస్తూ - మాతో రచయితలంతా పై నిబంధనల విషయంలో సహకరించాలని కోరుతున్నాము. కలర్ ట్రాన్స్‌పెరెన్సీలు పంపేవారు గూడా తిరుగు టపా కవరు పెట్టడం అవసరం. సం॥

''తెలుసు !'' అంది ఆమె ముక్తసరిగా.

''తెలిసీ మీరు ఎందుకు ముందడుగు వేశారో అర్థంకావడంలేదు.''

''నేను వారినీ, వారు నన్నూ మనస్ఫూర్తిగా ప్రేమించుకున్నాము. అందువలన ముందడుగు వేయక తప్పలేదు.''

''ఓహో, అలాగా! అయితే 1973వ సంవత్సరంలో మీరు రాజ్‌కుమార్ అనే యువకుడ్ని మనస్ఫూర్తిగా ప్రేమించారుగా ? అప్పుడు ఎందుకు ముందడుగు వేయలేకపోయారు ? నిరుద్యోగి అయిన రాజ్‌కుమార్ మిమ్మల్ని ఏం పోషించగలడనా ?

1976 లో గోవిందరెడ్డిని మనస్ఫూర్తిగా ప్రేమించారుగా అప్పుడెందుకు ముందడుగు వేయలేకపోయారు ? గోవిందరెడ్డికి వచ్చే 400 రూపాయల జీతంతో యెలా బ్రతకడం అని భయపడ్డారా ?''

అని అన్నాను వ్యంగ్యంగా. మధుమూర్తి మద్రాసు నుండి వచ్చేలోగా నేను త్రవ్వి తీసిన శ్రీప్రియ జీవిత విశేషాలలో రెండు ఇవి.

ఆమె కోపంగా చూసింది నావైపు.

''అది నా అంతరంగిక విషయం. మీ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన అవసరం నాకు ఎంతమాత్రమూ లేదు. మీకు అంతగా ఇలాంటి ప్రశ్నలకు జవాబులు కావాల్సివుంటే వెళ్ళి మీ పురాతన ప్రియురాలు నళినిని అడగండి 1969వ సంవత్సరంలో మిమ్మల్ని పెళ్ళి చేసుకోవడానికి ఎందుకు ముందడుగు వెయ్యలేకపోయిందో ?'' అంది.

''ఓహో ! అయితే నా ఆప్తమిత్రుడు మధుమూర్తి . ఛ... సారీ ... మీ ప్రాణేశ్వరుడు మధుమూర్తి మీకు తనను గూర్చి, తన సమస్తాన్ని గూర్చి, అంటే నాలాంటి స్నేహితుల వివరాలతో సహా అన్నీ చెప్పేశాడన్నమాట.''

''అక్షరాలా! ముఖ్యంగా మీలాంటి ప్రాణమిత్రుల క్యారక్టరును గూర్చి కూడా!'' అంది ఆమె అసలే చిన్నపోయిన నాకు మరో చురక అంటిస్తూ.

''శ్రీప్రియగారూ!'' అన్నాను పాత సిగరెట్ పారవేసి మరో రెడ్‌విల్సు అంటించుకుంటూ.

''నేను బ్యాడ్ క్యారక్టర్ కలిగిన వాణ్ణే కావచ్చు కానీ ప్రాణమిత్రుడుగా మధుమూర్తి ఇంటిని నిలబెట్టవలసిన అవసరం, బాధ్యత నామీద వుండడంవల్ల మిమ్మల్ని కలుసుకున్నానని మరచిపోకండి.''

''ఆఫ్‌కోర్స్ ... ఆయన ఇల్లు కూలిపోవడం లేదులెండి.''

''ఇంకా ఏం కూలిపోవాలిలెండి...వ్యక్తిగతంగా నాకు మీపై ఎలాంటి ద్వేషభావమూ లేదు. అలాగే నాపై మీకూ వుండదు. కాబట్టి స్నేహితులలా మాట్లాడుకుని ఒక నిర్ణయానికి వద్దాము'' అన్నాను.

''నాకు మీపై వ్యక్తిగత ద్వేషం లేదని ఒప్పుకుంటాను. కానీ మనం చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన విషయం ఏదీ మన మధ్య లేదు.'' అంది ఆమె నిర్మొహమాటంగా.

''ఎందుకు లేదు ? వుంది! మధుమూర్తి కుటుంబానికి సంబంధించిన ప్రతివిషయమూ నా స్వంత విషయమే! అందువల్ల మన మధ్య విషయం వుంది'' అన్నాను.

''పోనీ కాసేపు అలాగే అనుకుందాం. చెప్పండి.''

''అలా అన్నారు బావుంది. చెప్పండి ఎంత డబ్బు కావాల మీకు మధుమూర్తికి గుడ్‌బై చెప్పడానికి'' అని అడిగాను సౌమ్యంగా.

ఆమె మొహం జేవురించింది. కోపంతో పెదవులు వణకుతూ వుండగా ''గెట్‌అవుట్ ... ఫస్ట్ యూ మస్ట్ గెటవుట్'' అని అరిచింది.

నేను సిగ్గుపడలేదు. కోపమూ తెచ్చుకోలేదు.

''పోనీ ఏం చేస్తే మీరు మధుమూర్తిని విడిచిపెడతారో చెప్పండి'' అన్నాను.

"మీరు ఏం చేసినా అది సాధ్యంకాదు. అందుకే వెళ్ళిపోండి."

ఇక ఏం మాట్లాడాలా అని ఆలోచనలో పడ్డాను. నా కళ్ళ ముందు కన్నీరు కారుస్తున్న సుజాత రూపం మెదులుతూవుంది. అందువలన అక్కడ్నుండి కదలలేకపోయాను.

"ఇంతకూ మీరెవరు? మీకేమిటి సంబంధం?" అంటూ రెచ్చిపోయింది ఆమె మౌనంగా వున్న నన్ను చూసి.

"చూడండీ, ఈ ప్రపంచంలో ముఖ్యమైన ధర్మాలు మూడే మూడు. స్వధర్మం, వృత్తి ధర్మం, స్నేహ ధర్మం. నేనెవరో మీకు తెలుసు. ఇక సంబంధమా అది ఈ మూడవ ధర్మానికి అంటే మిత్ర ధర్మానికి సంబంధించినది" అన్నాను తాపీగా.

"మీరు ఎన్ని చెప్పినా ఏం చేసినా నన్ను మధూ నుండి దూరం చెయ్యలేరు" అంది ఆమె.

"ఏదో ఒకటి చెయ్యక తప్పదు నేను." అంటూ సిగరెట్ టీపాయిమీద వున్న ఆష్ట్రేలో పడవేసి నా స్వంత ఇంట్లోలా ఆ హాల్లో అటూ ఇటూ పచార్లుచెయ్యడం మొదలుపెట్టాను.

ఇంకో కప్పు వేడి టీ తాగితే బావుండునని అన్పించింది. కానీ విసుగ్గా సోఫాలో కూలబడి నాకేసి కోపంగా చూస్తున్న శ్రీప్రియను కాఫీ ఇవ్వమనడం సభ్యత కాదనిపించినందువల్ల మరో సిగరెట్ వెలిగించుకున్నాను. ఏదో ఒకటి చెయ్యాలి నేను

ప్రాణదానం చేసిన మిత్రుడు మధుమూర్తి. ఆ రోజులలో అతడు నన్ను వదిలిపెట్టేసి వుంటే తాగి తాగి గుండె పగిలి ఏరోజో చచ్చిపోయి వుండేవాణ్ని నేను నన్ను మనిషిగా నిలబెట్టినవాడు మధుమూర్తి. నాకు జీవితం మీద ఆసక్తిని కలిగించిన సోదరి సుజాత. వీరు ఇరువురూ ఆనందంగా మునుపటిలా గడపడం కోసం నేనేమైనా చెయ్యాలి.

ఆలోచిస్తూ అటూ యిటూ తిరుగుతున్న

తెగిపోయిన గాలిపటాలు

నాకు శ్రీప్రియను చూస్తుంటే ఒళ్ళు మండిపోవడం మొదలయింది. ఈ గొడవకంతా మూలకారణం ఈమె. ఈమె లేకపోతే ఈ గందరగోళమే వుండేదికాదు.

ఇప్పుడైనా ఈమె ఎటయినా వెళ్ళిపోతే, లేదా ఈమెను యిక్కడ లేకుండా ఏదయినా చేస్తే ... అసలు లేకుండా చేయగలిగితే...?

హఠాత్తుగా నా ఆలోచనలు ఆగిపోయాయి. పచార్లు ఆపి నిలబడిపోయాను.

"ఒక్కటే మార్గం కనిపిస్తోంది!" అన్నాను.

"ఏమిటి?"

"నిన్ను చంపేస్తే, ఈ సమస్య అంతా సాల్వ్ అయిపోతుంది." అన్నాను ఎక్సయిటెడ్‌గా.

అరనిముషంపాటు తదేకంగా నావైపు చూసిన ఆమె నవ్వసాగింది పగలబడి. రెండు నిముషాలపాటు నిలపకుండా నవ్వింది.

"ఈ ఈక్వేషనుకు సొల్యేషన్ లేదు శేఖర్ గారూ. ఇలా గందరగోళంగా సాగిపోవాల్సిందే. ఎందుకు శ్రమపడుతారు? వెళ్ళండి." అంది చివరికి నవ్వు ఆపి.

"ప్రతి ఈక్వేషనుకూ ఒక సొల్యూషను ఉండక తప్పదు శ్రీప్రియగారూ. ఈ ఈక్వేషను బహుశా మీ మరణంతోనే సాల్వ్ అవక తప్పేలా లేదు!" అన్నాను కఠినంగా.

మళ్ళీ నవ్వింది ఆమె. "ఎలా?" అని అడిగింది నవ్వుతూ.

"చెప్పానుగా... మిమ్మల్ని నేను చంపెయ్యక తప్పదు. అంటే మీరు మధుమూర్తిని వదులుకోని పక్షంలో."

ఆశ్చర్యంతో ఆమె కళ్ళు పెద్దవయ్యాయి నా సీరియస్ నెస్ చూసి.

"అయితే మీరు నన్ను చంపెయ్యడానికికూడా సిద్ధం అన్నమాట. అయినా మీరు నన్ను చంపి తప్పించుకునిపోలేరు. మీ నేరం బయటపడి మీరు శిక్ష అనుభవించక తప్పదుగా?" అని అడిగింది.

ఈ పర్యాయం నేను నవ్వాను.

"నేను ఏ మ్యాన్ ఆఫ్ గ్రేట్ క్యారక్టర్ కాకపోవచ్చు. కానీ నేను ఏ మ్యాన్ ఆఫ్ స్ట్రిక్ట్ డిసిప్లిన్ నా ప్రాణమిత్రుడి కాపురం బాగవడం కోసం, ఒక ధర్మాన్ని నిర్వర్తించడం కోసం నిన్ను చంపేస్తాను. కానీ తప్పించుకుని పారిపోయేంత పిరికివాడ్ని మాత్రం కాను. నిన్ను చంపేసిన మరుక్షణం నేనే స్వయంగా వెళ్ళి పోలీసులకు సరండర్ అయిపోతాను." అన్నాను సీరియస్‌గా.

శ్రీప్రియ నా మొహం చూస్తూ ఆలోచనలో పడింది.

ఆమెను భయపెట్టడం మాత్రమేనా? లేక ఆమెను నిజంగా హత్య చెయ్యగలనా? ? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. జవాబు చప్పున స్ఫురించ లేదు

"నన్ను ఎలా చంపేస్తారు?" అని అడిగింది ఆమె. పరిహాసంగానో, సీరియస్‌గానో నాకు అంతుబట్టలేదు. ఒక నిముషం ఆలోచించి తాపీగా జవాబు చెప్పాను.

"ఎలా చంపేస్తానో ఇప్పుడు ఖచ్చితంగా చెప్పలేను. బజార్లో ఎక్కడైనా నీవు వస్తున్నప్పుడు నా కారును నీమీదుగా నడిపించేస్తానేమో? మరెక్కడైనా నీవు వెళ్తున్నప్పుడు నా మోటారు సైకిలుమీద నేను వేగంగా వచ్చి నిన్ను ఢీకొట్టేస్తానేమో? లేదా నా తుపాకితో నీ తల పేల్చేయవచ్చు. అదీ కాకపోతే కత్తితో నీ గుండెలో పొడిచెయ్యవచ్చు. మొత్తానికి ఏదో ఒక్కటిచేసి నేను నిన్ను చంపేస్తాను ఖచ్చితంగా... విధిలేని పరిస్థితి వస్తే! బహుశా అలాంటి పరిస్థితి రాదని నేను ఆశిస్తాను." అన్నాను.

ఆమె నా ముఖంకేసి చూస్తూనే ఉంది కన్నార్పకుండా.

"మీకు కొద్దిరోజులు... అంటే, చాల కొద్ది రోజులు గడువు ఇస్తున్నాను. ఆలోచించుకుని మీ నిర్ణయం నాకు తెలియచెయ్యండి." అన్నాను మళ్ళీ నేనే.

ఆమె జవాబు చెప్పలేదు.

"ఏమిటి, ఏమీ మాట్లాడరు?" అన్నాను.

"ప్లీస్ యూ గెట్ అవుట్" అంది ఆమె నన్ను అసహ్యించుకుని చూస్తూ.

"వెళతాను కానీ వెళ్ళేముందు ఆఖరి విషయం ఒక్కటి చెపుతాను. నేను మీకు ఒక పద్ధతి సూచించదలచుకున్నాను. అదేమిటంటే మీరు, మధు కలసి ఉండండి. నాకు ఎలాంటి అభ్యంతరమూ లేదు. ఎట్టొచ్చి మీ విషయం లోకానికి తెలియ రాదు. ముఖ్యంగా సుజాతకు తెలియకుండా జాగ్రత్తపడాలి మీరు.

అలా మీరు గడపగలిగితే నేను మౌనం వహిస్తాను" అన్నాను.

"అలా రహస్యంగా బ్రతకాల్సిన ఖర్మ నాకేం పట్టలేదు. ఇక వెళ్ళిరండి" అంది ఆమె.

ఆమె ముఖంకేసి తీక్షణంగా చూసి ఆమె మొండివైఖరికి మండిపడుతూ లేచి వెలుపలికి నడిచాను.


(ఇంకా వుంది)



బ్రూక్ బాండ్
గ్రీన్ లేబిల్

మంచి కాఫీకి సారవంతమైన రుచికి
ఎల్లప్పుడూ నమ్మవచ్చును






గ్రీన్ లేబిల్ యొక్క రుచి మీరు దీనిని కొన్ని సంవత్సరంలుగా ఇష్టపడేలా చేసింది. సువాసన మరియు సంతృప్తి నిస్తుంది.

మీ కుటుంబ సాంప్రదాయకంగా వచ్చిన రుచి

OBM-6306A1 TEL



రుచి

ఎస్.ఎస్.మణ్ణమ్

1949. కోనసీమలో ఒక పల్లెటూరు అది. ఆ ఊరి పెద్ద కామందు నరసయ్య ఆయనకి ఏభయి ఏళ్ళు. ఏభై ఎకరాల మాగాణి, ఇరవై ఎకరాల కొబ్బరి తోట ఆయన ఆస్తి. కొబ్బరితోటలోనే ఏభయి దాకా మామిడిచెట్లున్నాయి. వాటిలో కొన్ని ఊరగాయ కాయచెట్లు. మిగతావి బంగినపల్లి, చెరకురసాలు, పంచదార కలశాలు, మాజీసీడు రసాలు, నీలాలు, కలెక్టరు కాయల చెట్లు!

నరసయ్యగారి ముగ్గురు ఆడపిల్లల్నీ దగ్గర ఊళ్ళ సంబంధాలే చేసారు. ముగ్గురు మొగపిల్లలూ కొత్తపేట స్కూల్లో స్కూల్‌ఫైనల్ చదివి వ్యవసాయంలో తండ్రికి సాయం చేస్తున్నారు.

వేసంగులకు కూతుళ్ళు, అల్లుళ్ళు, మనవలు వచ్చేవారు ఆ ఊరికి. అందరికీ ఆవకాయ, మాగాయ, తొక్కుపచ్చళ్ళు నరసయ్యగారి సతీమణి పెట్టేది.

నరసయ్యగారి కమతంలో పనిచేసే పాలేర్లకే కాకుండా, ఊడ్పులు నూర్పుళ్ళు చేసే పనివాళ్ళు అప్పుడప్పుడు అడిగే 'పచ్చడి' పెట్టడానికి సరిపోయేలా ఊరగాయలు పెట్టడం వేసంగులలో పెద్ద కార్యక్రమం ఆ యింట్లో.

మామిడిపళ్ళ కాయలు దోరగ పండే టప్పటికి చెట్టునించి దింపించి కొన్ని యింట్లో ముగ్గేసి మిగతావి అందరికీ పంచి పెట్టేవారు నరసయ్య.

'నరసయ్యగారి తోటలో మామిడిపళ్ళు చాలా తియ్యగా వుంటాయి' మాలపల్లి నుంచి ఊళ్లో పెద్దవీధి దాకా అందరూ అనేమాటే అది. 'నరసయ్యగారూ మీరీ పళ్ళన్నీ రాజమండ్రి పంపితే డబ్బు వస్తుంది కదండీ. అడిగినవాడికి కాదన కుండా ఎందుకు పంచిపెడ్తారు' అని ఒకరు అంటే,

"మన ఊరివాళ్ళు పరాయివాళ్ళటండీ. దేముడు దయవల్ల నాకింత వుంది. ఉన్నంతలో కొంత అందరితోనూ కలిసి తింటే అదో పెద్ద త్యాగమా? గాంధీగారు, నెహ్రూగారు, ప్రకాశంపంతులు గారంతటి నాయకులు చేసిన త్యాగాల ముందు మనం చేసేదెంత. ఆ స్థాయికి వీలాగా చేరలేము మనలాటివాళ్ళం" అనేవారు నరసయ్యగారు.

నరసయ్యగారు గాంధీ భక్తులు. ఆ ఊళ్ళోనే నేయించిన ఖద్దరుబట్టలు కట్టేవారు. ఆ ఊరు, మాలపల్లిలోని బీద కుటుంబాలలో ఎవరికి పెళ్ళి అయినా పెళ్ళిబట్టలు, తాళి ఖర్చు ఆయనదే.

గణపతి నవరాత్రులు, శ్రీరామ నవమి, పెద్దపండుగ ఉత్సవాలు ఆయన పెద్దరికం లోనే జరిగేవి ఏటా. ప్రభల తిర్నాళ్ళకి ఆ ఊరి ప్రభని తీసికెళ్ళేటప్పుడు ఒకసైపు నరసయ్యగారు భుజం వెయ్యాల్సిందే.

'కుర్రాడు బాగా చదువుతున్నాడు నాయుడుగా. రాజమండ్రి కాలేజికి పంపించు' అంటే నాయుడిగారి అబ్బాయి ఆర్ట్సు కాలేజిలో చేరాల్సిందే.

నాయుడుగారు కాస్త ఇబ్బందిగా మొహం పెడ్తే 'నాదగ్గర తీసుకోవయ్యా, తర్వాత అబ్బాయి సంపాదించేటప్పుడు తీర్చు వచ్చులే' అని ప్రోత్సాహించేవారు.

'దీపంలా వుంది పిల్ల. ఇంకోఊరు ఇవ్వడం ఎందుకు. పూజారిగారి కొడుక్కి ఇవ్వకూడదా?' అని నరసయ్యగారు అంటే మరోనెలలో ఆ అమ్మాయి పూజారిగారి కోడలయ్యేది. ఆ ఊరి అబ్బాయి ఎవరైనా బి. ఏ. పాసైతే ఆరోజు మిఠాయి పంచి పెట్టేవారు నరసయ్యగారు అందరికీ, 'మనవూరి కుర్రాడు పైకి రావడం మనకి గర్వకారణం కాదా' అంటూ.

అప్పటిలో ఆ పల్లెటూళ్ళలో సోషలిజం, కమ్యూనిజం అంతగా తెలీదు ఎవ్వరికీ.

తెలంగాణా రైతు ఉద్యమ ప్రభావం ఆ వూళ్ళకి అంతగా లేదు. గాంధీగారు పోయినా నెహ్రూగారిలో సంపూర్ణ విశ్వాసం వుంచేవారు అప్పటి పల్లెటూళ్ళలో ఆరాధించేదీ కోరుకొనేదీ నరసయ్యగారి వంటి పెద్ద కామందులని.

ఆ వేసంగులలో మామిడిపళ్ళ చెట్లని దోరగ పండి దింపుకి సిద్ధంగా వున్నాయి.

ఇంకో వారం రోజులలో కొయ్యడానికి నిర్ణయించారు.

మధ్యాహ్నం నరసయ్యగారు తోటలోనే మడత మంచంమీద పడుక్కొని విశ్రాంతి తీసికొంటున్నారు.

ఇంతలో పెద పాలేరు ఒక పదిహేనేళ్ళ హరిజన బాలుడిని తీసికొని వచ్చాడు.

ఆ పిల్లవాడు నరసయ్యగారి కేసి భయం భయంగా చూస్తున్నాడు.

'ఏమయింది' అన్నట్లు చూసారు నరసయ్య పెద్ద పాలేరుకేసి.

'వీడు బంగినపల్లి కాయలు దొంగతనంగా కోస్తుంటే పట్టుకొన్నా' అన్నాడు పెద్ద పాలేరు.

'నీ పేరేమిటి' అన్నారు నరసయ్య ఆ కుర్రవాడికేసి చూస్తూ.

'పల్లయ్య అంటారండి' అన్నాడు ఆ పిల్లవాడు తలవంచుకొని.

'మీ నాన్న పేరేమిటి?'

'పళయ్యండి'

'పళయ్య కొడుకువా. మీ నాన్న ఈ సంవత్సరం ఇంకా చెప్పులజత కుట్టి యివ్వ లేదు' అన్నారు నరసయ్య నవ్వుతూ.

'అయ్. మీపనే చూస్తున్నాడండి రెండు దినాలుగా' అన్నాడు నల్లయ్య తల ఎత్తి.

'సరే! దొంగతనం చెయ్యొచ్చా' అని అడిగారు నరసయ్య

నల్లయ్య మాట్లాడకుండా మళ్ళా తల దించుకున్నాడు.

'చెప్పు! దొంగతనం పాపంకాదా' అని మళ్ళీ అన్నారు నరసయ్య.

'పాపమేనండి. కాని ఏం చెయ్యం. నాలుగు దినాలుగా ఇంటికాడ కూడు లేదండి' అన్నాడు నల్లయ్య తల వంచుకొనే. ఒకనిమిషం నిశ్శబ్దం తాండవించింది ఆ ముగ్గురిమధ్య.

'అయినుగానీ మా ముగ్గురి అబ్బాయిలకీ చెప్పులజతలు వెంటనే చెయ్యమని మీ నాన్నకి చెప్పు అందాకా ఈ ఇరవైరూపాయలు దగ్గర వుంచమను. తర్వాత లెక్కలు చూద్దాంలే' అంటూ లాల్చీ జేబులోంచి రెండు పదిరూపాయల నోట్లు యిచ్చారు నరసయ్య.

నల్లయ్య డబ్బు తీసికొని అలాగే నిలబడ్డాడు.

'నీకు కావాల్సినన్ని మామిడికాయలు కోసుకుపో. కాని ఎప్పుడు దొంగతనం చెయ్యకు అడిగితే ఈ తోటలో ఎవ్వరూ కాదనరు' అన్నారు నరసయ్య.

నల్లయ్య తల ఊపి అక్కడినుంచి వెళ్ళాడు.

'సాయంత్రం యింట్లో రెండు కుంచాల బియ్యం తీసికొని పళయ్య యింట్లో ఇయ్యి' అన్నారు పెద్ద పాలేరుతో నరసయ్య గారు నిద్రకు ఉపక్రమిస్తూ.

ఇంతలో నరసయ్యగారి ఆఖరి కొడుకు వెంకటేశ్వర్లు వచ్చాడు.

'నాన్నా, మామిడికాయలు అందరూ కోసికొని పోతున్నారట. రేపే దింపు తీసేద్దాం' అన్నాడు వెంకటేశ్వర్లు.

'కాయలు దోరగా పండిన తర్వాత కోస్తేనే రుచి. చిలకకొట్టు అవుతున్నాయని చిలకలని గండిపెట్టమా వారం రోజుల తర్వాతే' అని కళ్ళు మూసుకొని పడు కొన్నారు

వెంకటేశ్వర్లు విసుగ్గా చూసాడు తండ్రి వైపు.

* * *

1979 వినభయ్యేళ్ళ నరసయ్యగారు తోటలో మూడు రోజులుగా మడత మంచం మీద పడుక్కొని మధ్యాహ్నం విశ్రాంతి తీసి కొంటున్నారు.

ఇంతలో నలభయి ఐదేళ్ళ నల్లయ్య వచ్చి కొత్తగా కుట్టిన చెప్పుల జతని మంచం దగ్గర పెట్టాడు వినయంగా.

'ఏమోయ్! విశేషాలేమిటి' అని పలక రించారు నరసయ్య

'ఢిల్లీలో పదవి కోసం నాయకులంతా కీచులాడుకొంటున్నార్ట కదండి' అన్నాడు నల్లయ్య.

'ప్రధానమంత్రి పదవి ఒక్కటే ఉంది. దానిమీద మెడమీద తలకాయ ఉన్న ప్రతి వాడికీ మమకారమే ఏం చేస్తాం' అన్నారు నరసయ్య నవ్వుతూ.

'అమ్మ తిరిగి పాలిస్తుంది అంటారా' అన్నాడు నల్లయ్య ఆశగా.

నరసయ్యగారు మనస్సులో నవ్వుకొన్నారు నల్లయ్య అడిగిన పద్ధతి చూసి.

'అవునుగాని నల్లయ్యా, ఆవిడ నీకు ఏమి మేలు చేసిందిరా' అన్నారు నరసయ్య నవ్వుతూ.

'చేసిందని కాదండి. చేస్తుందని. ఏదో ఆశ లేకపోతే బ్రతకడం ఎలా అండి' అన్నాడు నల్లయ్య.

నరసయ్యగారు నల్లయ్య కేసే చూస్తున్నారు.

'పుట్టినకాడ నుంచి పోలేరమ్మకి మొక్కుతున్నా. మంచి జరిగితే ఆ తల్లి చలవ అనుకొంటా. చెడ్డ జరిగితే అది నా ఖర్మ అనుకొంటా. ఏమయినా పోలేరమ్మ మీద గురి పోలేదు కదండి' అన్నాడు నల్లయ్య.

తర్వాత నల్లయ్యే తల వంచుకొని మెల్లగా అన్నాడు, 'ఈ ఏడాది మీ తోటలో మామిడిపళ్ళ రుచి చూసే అదృష్టం లేదు అయ్యగారూ.'

నరసయ్య మొహంమీద విచారరేఖ తళుక్కున మెరిసి మాయమయింది. ఒక్కసారి గత ముప్ఫయి సంవత్సరాలు కళ ముందుకు వచ్చాయి.

మొదటిసారి నల్లయ్యని చూసిన సంవత్సరం నుంచీ ప్రతీ సంవత్సరం నల్లయ్యకి ఏభయి మామిడిపళ్ళు యివ్వడం రివాజు అయింది. వాళ్ళ నాన్న పోయిన తర్వాత నల్లయ్యే ప్రతీ సంవత్సరం కొత్త చెప్పుల జత కుట్టి తనకి యివ్వడం కూడా రివాజయింది

ఏడాదికేడాది తన చుట్టూ వాతావరణం మారిపోవడం తన కళతోనే చూసాడు.

ఇదివరకు ఊరికి కావల్సిన వస్తువులన్నీ ఏవో కొన్ని తప్ప ఊళ్ళోనే చేసేవారు.

సాలీలు బట్టలు నేసేవారు ఆ బట్టలు సరిపోయేవి ఊరివాళ్ళకు. కుమ్మరి కుండలు చేసేవాడు. పెద్ద కుటుంబాలు తప్పితే మిగతావాళ్ళ వంటలకి ఆ కుండలు సరి పోయేవి ఊళ్ళో వున్న మూడు జట్కాలు ప్రక్క ఊళ్ళకి వెళ్ళడానికి సరిపోయేవి

ఎంగిలి పళ్ళాలు పండగల్లో పన్నారు

వానపాముల క్షేత్రం

వానపాములు మానవునికి ఎంత ప్రయోజనకరమో తెలిసిన ఒక జర్మనీ దేశస్థుడు వానపాములను పెంచు తున్నాడు తొమ్మిదెకరాలు విస్తీర్ణం గల యీ క్షేత్రంలో సుమారు రెండు వందలకోట్లు వానపాములుండవచ్చునని అంచనా!

వానపాములు పొలాన్ని చదును చేసి నట్లు, యింకెవ్వరూ ఏ రకంగానూ చేయలేరని అంటారీయన. ఇవి సమృద్ధిగా వున్న పొలల్లో, పాస్ఫేటు ఎరువులను వాడిన పొలాలకంటే ఎక్కువ పంట దిగుబడి లభిస్తుంది. అంతేకాక యీ పొలాల నుండి లభించే ఆహారం రుచిగాను, ఆరోగ్య కరంగాను వుంటుంది. సహజమైన ఎరువులను తయారు చేయడంలో వాటికి అవే సాటి.

నాలుగేళ్ళ క్రితం ప్రారంభించిన యీ వానపాముల పెంపకం అతనికి బాగా ఆర్థిక లాభాలను సమకూరు స్తున్నది. రైతులతోను, చేపలు పట్టే వారితోనూ అతని వ్యాపారం బాగానే సాగుతున్నది.

రుచి

జనానికి ఏదో విధంగానో మామూళ్ళు ఇచ్చేవారు.

ఒక విధంగ అందరూ ఒక కుటుంబం గానే వుండేవారు. తేడాలు లేవని కాదు. కాని ఆ తేడాలలోనే ఒక నిదమైన ఐక్యత ఉండేది, ముఖ్యంగా తన ఊరులో.

సగటు మనిషికి కోరికలు చాలా తక్కువ వుండేవి. అవసరాలు కూడ అంతంత మాత్రమే.

స్వాతంత్రియం వచ్చిన పదేళ్ళకి వైద్య సౌకర్యాలు పెరగడం వల్లనేమో దేశ జనాభా పెరిగిపోవడం కన్పడింది.

ఉన్న ఉద్యోగాలు తక్కువవడంవల్ల నిరుద్యోగసమస్య పెరిగిపోయింది. కనీసం బి.ఎ. లేకపోతే లాభంలేదు అనే పరిస్థితి వచ్చింది. ఇదివరకు స్కూల్ ఫైనల్‌తోనే ఆపేసే పిల్లలు కాలేజి చదువులకి వెళడం సామాన్యమైపోయింది. డిగ్రీలు వచ్చాక ఉన్న ఊళ్ళో వ్యవసాయం చెయ్యడం ఇష్టంలేక, అవసరంలేక దూర దూర దేశాలకి ఉద్యోగాలకు పోవడంతో సమిష్టి కుటుంబ వ్యవస్థ క్రమక్రమంగా క్షీణించ ప్రారంభించింది. తన కుటుంబమే ఇదివరకులా పండుగలకు ఏటా అందరూ కలవడం అరుదయి పోయింది, ఏదో శుభకార్యం జరిగినప్పుడు తప్ప.

ఎరువులు, ట్రాక్టర్లు వచ్చి వ్యవసాయం లాభకరం అయింది. కాని ఆ లాభాలు కొందరు భూస్వాముల చేతుల్లోనే వుండి పోయాయి. కూలిరేటు రోజుకి రూపాయి నుంచి ఏడు రూపాయల దాకా పెరిగింది. ముప్పయిఏళ్ళక్రితం రూపాయకు వచ్చే సరుకులు ఇప్పుడు ఇరవై రూపాయలు పెట్టినా రాకపోవడం అందరికి తెలుసు.

'రోజుకి పది రూపాయలు ఇస్తున్నాం. ఇంక వాళ్ళకి వేరే ఎందుకు పెట్టాలి' అని రైతులు అనడం తను విన్నాడు. నెహ్రూ గారు బ్రతికున్నంతవరకూ ఏదో మేలు దేశానికి కలుగబోతోంది అనే ఆశ వుండేది.

తర్వాత వచ్చిన నాయకత్వం ప్రజలలో ఆ నమ్మకం కుదర్చలేకపోయింది. ఫలితం ఎవడి బాగు వాడు చూసుకోవడం ప్రారంభించారు. భూసంస్కరణలని ప్రభుత్వం హడావుడి చేస్తుంటే అందరు పెద్దరైతులు జాగ్రత్తపడి మనిషికి పదిఎకరాలు మాత్రం మిగుల్చుకొని ఎక్కువ వుంటే అమ్మేసి చిన్న చిన్న పరిశ్రమలు పెట్టడమో, వ్యాపారంలోకి దిగడమో చూసాడు తను.

తను భూములని ఏకంగా స్వాధీనం చేసుకోకుండా తగినంత వ్యవధి ఇచ్చినందుకు భూస్వాములు రాజకీయ నాయకులకు ఎంత ముడుపు చెప్పారో తను కళ్ళారా చూసాడు.

కోనసీమ నుంచి ఇటు రాజమండ్రికి అటు పశ్చిమ గోదావరికి బ్రిడ్జిలు పడడంతో ఆ ఊళ్ళ నుంచి కూరలు, పళ్ళు, పాలు పట్నాలకి ఎలా ఎగుమతి ప్రారంభమయిందో తను చూసాడు. ఆ విధంగా వచ్చిన డబ్బుతో స్కూటర్లు, రిఫ్రిజిరేటర్లు, ఇనుప బీరువాలు, టేప్‌రికార్డర్‌లు, నైలాన్ చీరలు, విస్కీ సీసాలు పల్లెటూళ్ళకు దిగుమతి అవ్వడం కూడా తను చూసాడు. సగటు మనిషి అవసరాలు కూడా పెరిగి పోయాయి.

తరవాణి అన్నం ఊరగాయతో భోజనం చేసి పొద్దున్నే స్కూళ్ళకి వెళ్ళేవారు ఇదివరకు.

ఇప్పుడు కాఫీ, టిఫిన్‌లు లేనిదే వెళ్ళరాదు. పెరట్లోవున్న వేపచెట్టు పుల్ల విరిచి పళ్ళు తోముకొనే వాళ్ళు ఇప్పుడు పట్నం నుంచి తెచ్చుకొనే బ్రష్, టూత్ పేస్ట్‌లు లేకపోతే పళ్ళు తోముకున్నట్లే కాదు.

'యధారాజా తథా ప్రజా' లా ఆఖరికి పంచాయితీ ఎన్నికలు కూడా జీవన్మరణ సమస్యలా తీసికొంటున్నారు. పదవి వుంటే నాలుగు డబ్బులు మిగుల్చుకోవచ్చు. ఏం చేసినా పదవి చేతిలో వుండాలి. అనే అన్ని స్థాయిల నాయకుల ఉద్దేశం, గమ్యం.

ఒకరినొకరు దోచుకునే ఉన్మాదం దేశాన్ని ఆవహించింది. దేశం అన్ని రంగాలలోనూ ప్రగతి సాధిస్తోంది. కాని ఆ ప్రగతి దేశ సాధారణ ప్రజకి అందనివ్వడం లేదు కొందరు.

"మీ అవసరాలని కనీస పరిమితికి తగ్గించండి. గ్రామాలను స్వయం పోషకం చెయ్యండి" అని గాంధీగారు చెప్పిందే తన తరాన్ని ప్రభావితులు చేసింది.

గాంధీ జయంతిని దేశం ఏటా జరుపుతోంది.

కాని గాంధి చెప్పింది దేశం క్రమక్రమంగా మర్చిపోయింది. గ్రామాలన్ని పట్నాలకి 'సప్లయి డిపో'లుగా తయారయ్యాయి. గ్రామాలనించి పట్నాలకి వలస సంవత్సరం సంవత్సరానికి ఎక్కువవుతోంది.

ఒక్కొక్క ఎన్నికకి ఒక్కొక్క కొత్త నినాదం.

ఆ నినాదాలతో ఏదో జరగబోతుంది అన్న ఆశతో అమాయక పీడిత ప్రజ ప్రతీ సారి మోసపోతోంది.


ఇదివరకు బ్రాహ్మణుని కులందృష్ట్యా గౌరవించేవాళ్ళు.


ఇప్పుడు కొత్త బ్రాహ్మణులు అరచేతిలో వైకుంఠం చూపించే రాజకీయ నాయకులు. ముఖ్యంగ పదవులలో వున్న నాయకులు.

దేశం ముందుకుసాగిపోతుంది.

కాని ఎక్కడనుంచి ఎక్కడకు?

ముగ్గురు అబ్బాయిలు మనవళ్లు ఆస్తిని




ఔత్సాహిక పాదాలకు
సర్వకాలరక్ష
TROT®
కుషన్
కలకాలమూఉండే పాదసౌకర్యము
జయింట్స 11 & 12 రూ. 11.95
మగవారివి 7 – 10 రూ. 11.50
ఆడవారివి 2 – 6 రూ. 10.50
పిల్లలవి 9 – 1 రూ. 7.50
శిశువులవి 6 – 8 రూ. 6.50
స్థానిక పన్నులు అదనము
ట్రాట్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు స్వంతదారులు
ట్రాట్ షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
19/4A మున్షీగంజ్ రోడ్
కిద్దర్‌పూర్, కలకత్తా 700 023
సుప్రసిద్ధ "హవాయి" స్లిప్పర్స్
తయారీలో ఇండియా నిపుణులు
డైనమిక్ రబ్బర్ & ప్లాస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్
వైట్‌ఫీల్డ్ రోడ్, మహదేవపుర పోస్ట్
బెంగళూరు 560 048
Tquant. DRP. 8 Tel.

పంచుకోడంతో అందరూ మామూలు రైతులయ్యారు.

ఎవరి సంసారలని వాళ్లే వేరే తీర్చి దిద్దుకుంటున్నారు.

తను పెరిగిన వ్యవస్థ తన కళ్లెదుటే తన కుటుంబంలోనే అనవసరం అయిపోయింది.

కొబ్బరితోట వెంకటేశ్వర్లు వాటాకి వచ్చింది.

వాడికి నలుగురు పిల్లలు.

అబ్బాయిలు యిద్దరూ మెడిసన్ చదువుతున్నారు. అమ్మాయిలు యిద్దరూ అమలాపురం కాలేజిలో చదువుతున్నారు. ఆ ఏడాదే 'బ్యాంక్‌లోన్' తీసికొని 'కోల్డ్ స్టోరేజ్' ఆ వూళ్లోనే పెట్టాడు.

చుట్టుప్రక్కల ఊళ్లనుంచి కూరగాయలు, పళ్లు కొని వాటిని ఎగుమతి చేస్తున్నాడు.

రుచి

ఆ వేసంగులకి మామిడిపళ్ళన్నీ తొండగా మార్చి 'కోల్డ్ స్టోరేజ్'లో నిలవచేసాడు.

ధర బాగా వచ్చిన తర్వాత బొంబాయి ఎగుమతిచేసే ప్రయత్నంలో వున్నాడు.

అందుకే ఆ సంవత్సరం నల్లయ్యకి పళ్ళు యివ్వడం కుదరలేదు.

'ఏమిటి బాబుగారు, అంత ఆలోచిస్తున్నారు' అన్నాడు నల్లయ్య నవ్వుతూ.

నల్లయ్య మాటలకి ఈ లోకంలోకి వచ్చారు నరసయ్య.

'కాలం మారిపోయింది నల్లయ్యా. దేశం ముందుకు సాగిపోతోంది' అన్నారు నరసయ్య.

ఒక నిముషం అయ్యాక నరసయ్యగారే అన్నారు.

'చెప్పలకి రేపు డబ్బు యిస్తానుకాని ఈ పదిరూపాయలకిమామిడిపళ్లు కొని నీ పిల్లలకి పెట్టు.'

డబ్బు తీసికొంటున్న నల్లయ్య కళ్లలో నీరు తిరిగింది. 'కొన్న పళ్లరుచి మీరు అభిమానంతో యిచ్చిన పళ్ళ రుచి ఒకటేనా బాబుగారు' అన్నాడు నల్లయ్య రుద్ధ కంఠంతో.

దూరంగా స్పీకర్‌లోంచి పాట విన్పడుతోంది.

'అందరికోసం ఒక్కడు నిలిచి
ఒక్కనికోసం అందరు నిలచి
....
....
ఆ రోజెంతో దూరం లేదు నల్లయ్యో
అదిగో చూడు......'

నరసయ్య పేలవంగా నవ్వారు

హైదరాబాద్ నోట్ బుక్

సూర్య గ్రహణం వర్ణ చిత్రం :

ఫిబ్రవరి 16వ తేదీన సంభవించే సంపూర్ణ సూర్యగ్రహణం రాజధానికి 80 మైళ్ళ దూరంలో ఉన్న వనపర్తి పాలెంలలో పూర్తిగా కనిపించనున్నట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సన్నాహాలకు పూనుకొంది. సూర్యగ్రహణం అపరాహ్ణం 3—45కు ప్రారంభమై రెండు గంటలు గ్రస్త మోక్షాలు సాగుతాయి. రెండు నిముషాలపాటు [4—45కు] సూర్య బింబం పూర్తిగా కప్పుకొని పోయి, అంచులలోమాత్రం బంగారు తీగ చుట్టి నట్టు సన్నని కాంతి వలయం కనిపిస్తుంది. ఇలాటి గ్రహణం మన దేశంలో 82 సంవత్సరాల క్రితం సంభవించిందట. ఈ అపూర్వ దృశ్యాన్ని పరిశోధించడానికి రాజధానికి 45 కిలో మీటర్ల దూరంలో ఉన్న రంగాపూర్ వేధశాల వనపర్తి సమీపంలోని పాలెంలో ఉన్న వేధశాల ముఖ్య కేంద్రాలయ్యాయి. గ్రహణ సమయంలో జీవరాసుల మనస్తత్వం, ప్రక్రియలు, చెట్లు చేమలలో కలిగే మార్పులు గురించి పరిశోధనలు చేయడానికి దేశ విదేశ విజ్ఞాన శాస్త్రవేత్తలు రంగాపూర్, పాలెంలకు వచ్చారు. బెంగళూరులోని అంతరిక్ష పరిశోధన సంస్థ, అమెరికాలోని నేషనల్ సైన్స్ ఫౌండేషన్ సన్నాహాలు చేస్తున్నది. రంగాపూర్‌లో 200 యకరాల స్థలాన్ని 10 లక్షల రూపాయల వ్యయంతో పరిశోధనానుకూలంగా చేశారు. ఒక టెలిస్కోప్ గృహాన్ని నిర్మించారు. శాస్త్రవేత్తలకు వసతి సౌకర్యాలుకూడా చేశారు. రంగాపూర్ వేధశాల ఆగ్నేయాసియాలో గొప్పది. ఇక్కడ 48 అంగుళాల వ్యాసంకల టెలిస్కోప్ ఉంది. దీనిని 13 లక్షల వ్యయంతో అమెరికా నుంచి కొన్నారు. ఇది కాక ఉస్మానియా విశ్వ విద్యాలయం రంగాపూర్‌లోఎనిమిదంగుళాల వ్యాసంగల స్పెక్ట్రోస్కోప్‌ను ఉంచారు. ఇ.సి.ఐ.ఎల్. రేడియో, టెలిస్కోప్‌ను ఇక్కడ పెట్టారు. అమెరికా నేషనల్ సైన్స్ ఫౌండేషన్ రంగాపూర్, పాలెం గ్రామాలలో పరిశోధనలకు ఏర్పాట్లు చేసింది. యంత్ర సామగ్రిని తమ దేశం నుంచి తెచ్చుకొన్నారు. 50 మంది శాస్త్రజ్ఞులు ఈ పరిశోధనలు జరుపుతారు. రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్రాభివృద్ధిసంస్థ గ్రహణాన్నేకాక, గ్రహణకాలంలో పశుపక్ష్యాదులు, క్రిమి కీటకాదులలో జరిగే మార్పుల వర్ణ చిత్రం తీస్తుంది. ఇది 70 నిముషాల చిత్రం. దీనిలో ఈ చిత్రం నాలుగు భాగాలుగా ఉంటుంది. [1] సూర్యగ్రహణ చరిత్ర, [2] సూర్య గ్రహణ మోక్షాలు, [3] గ్రహణానికి ముందు, గ్రహణ కాలంలోను పశు పక్షి, క్రిమి కీటకాదుల ప్రవర్తన, [4] గ్రహణ కాలంలో జరిపే పూజలు, పురస్కారాలు, ముఖ్యంగా గిరిజనుల కర్మకాండ. శాస్త్రీయ విషయాలు పది నిముషాలు, పాలెం, భద్రాచలం, సూర్యాపేటలనుంచి తీసే సూర్యగ్రహణం వివిధ దశల ఫోటోలు 20 నిముషాలు, గిరిజనులు ఎక్కువగా ఉన్న భద్రాచలం, ఏకైకసూర్యనారాయణ స్వామి దేవాలయం ఉన్న శ్రీకాకుళం తాలూకా అరసవిల్లి, గోదావరి సముద్ర సంగమం జరిగే అంతర్వేది, కరీంనగర్ జిల్లా కాళేశ్వరంలలో జరిగే పూజా పురస్కారం, తర్పణాదుల ఫోటోలు 10 నిమిషాలకు పైగా, తక్కినది పశుపక్ష్యాదుల ప్రవర్తన తెలుపడానికి. ఈ ఫోటోలు అమరాబాద్‌లోని కిన్నెరసాని హరి భవనంలోను, నెహ్రూ జూలాజికల్ పార్క్, సూర్యాపేటలలో తీస్తారు. పశు పక్షుల అరుపులు, చిత్తవృత్తి, చేపల ప్రవృత్తి మున్నగు వాటిని రికార్డు చేస్తారు.

ఉపశ్రుతి :

ఏంసార్, మొదటి కేంద్ర మంత్రుల జాబితాలో మీ పేరు కనిపించలేదే?— అన్నాను ఎంతో ఆశతో ఉన్న ఒక నాయకుణ్ని. ఏం? అంతమాత్రాన ఏమయింది? పరీక్షలలోను మొదటి జాబితా, రెండవ జాబితా అని ఉన్నప్పుడు దీనికీ రెండవ, మూడవ జాబితాలుంటాయి. తొందరపడకండి— అని నవ్వే పూరడించారు, ఆయన.

—తిరుమల రామచంద్ర

వారఫలం

22-2-1980 శుక్రవారం మొదలు
28-2-1980 గురువారం వరకు

మేషం : సంఘంలో, మీ ఆశ్రితులలో, మీ వద్ద ఉద్యోగం చేసే వారితో, మీకు గౌరవం పెరుగుతుంది. మంచిపేరు, మాసిపోనిపేరు, సంపాదించుకోగలరు. రాజకీయంగా మీరు గావించిన కృషి ఫలించగలదు. కోర్టుకచేరీ వ్యవహారాలుంటే, మీకు అనుకూల తీర్పు లుండగలవు. ఆత్మీయుల ఆనందానికి, నూతన వస్తుసేకరణ ఉండగలదు. స్త్రీలకు :— గతవారం కన్నా అన్నివిధాలా మేలైన వారం.

వృషభం : చాలా యోగదాయకమైన వారంగా గమనించగలరు. అధికారం, పాడిపంటల విషయంలో లాభదాయకంగా ఉండేవారం. కుటుంబంలో శుభకార్యాలోచనలుండగలవు. మీవ్యాపారంలో, కొన్ని మార్పులుండగలవంటాను. మీ ఆరోగ్యం కూడ తృప్తికరంగా ఉండగలదు. ఆస్తి సంపాదన సంభవం. ఆదాయం పెరుగుతుంది. కాని, ముఖ్య బంధువులతో మనస్పర్ధలకు లవకాశముంటుంది. స్త్రీలకు:— గృహకార్యకలాపాలలో, భారం అధికంగా కనిపించగలదు.

మిధునం:— వ్యాపార విస్తరణ కార్యక్రమంలో, వ్యవహార విషయంలో, లాభదాయకమైన కార్యక్రమంలో, తీవ్రమైన చిక్కుల నెదుర్కొనగలరు. అనేకవిధాల అడ్డంకులుండగలవు. భూముల విషయంలో, పాడిపంటల అనుభవంలో, కొంతమేలు కనిపిస్తుంది. విద్యావ్యాసంగానికి, క్రీడారంగ అవకాశాలు చాలమందికి లభించగలవు. బంధువుల యిండ్లకు పోవటం సంభవం. స్త్రీలకు :— ఉద్యోగ వృత్తులలో అనేక విధాల మేలు కనిపిస్తుంది.


కర్కాటకం:— నూతనంగా కొన్ని ప్రయత్నాలు ప్రారంభించగలరు. అనుకున్నట్లే అనుకూలకార్యాలు అనాయాసంగా, ఆర్థికలాభదాయకంగా నెరవేరగలవు. బంధువుల, మిత్రుల యొక్క సహాయం సమకూడగలదు. పెద్దల ఆదరం అభిమానం లభించగలదు. స్త్రీలకు :— వస్తువాహన లాభం సమకూడటం, వ్యావసాయకంగా లాభం కల్గటం కలదు.

సింహం:— ఈవారం హాయిగా ఉండటమే గాక, ఆనందంగా జరుగుతుంది. అనేక విధాల ప్రోత్సాహకరం. వృత్తివ్యాపారాలలో లాభదాయకమైన మార్పులను గమనించగలరు. సాహిత్య సభలో, సంఘంలో, మిత్రమండలిలో, మీ హోదా పెరగటం, గౌరవం లభ్యం కావడం జరుగుతుంది. స్త్రీలకు :— బంధు దర్శనం, మిత్రసహాయం సంపత్తులుండగలవు.

ఉపవాస పద్ధతి

ఆహారం తీసుకోకుండా ఉండే నియమం ఉపవాస పద్ధతి. మన ప్రాచీనులు కొన్ని పర్వదినాలలో ఉపవాసం చెయ్యాలనే నియమం పెట్టారు. ముఖ్యంగా ఏకాదశి నాడు ఆధ్యాత్మవేత్తలు ఉపవాసం ఉంటారు. నెలకు రెండు ఏకాదశులు వస్తాయి. పదిహేను రోజుల కొకసారి ఉపవాసం చేస్తే, శరీరారోగ్యం సరిగా ఉంటుందనే నమ్మకం ప్రాయం కూడా అందులో ఇమిడి ఉన్నది.

ఈ దినం ఎట్టి ఆహారమూ తీసుకో కూడదనీ, ఎక్కువ దప్పికగా ఉన్నా సరే మంచినీళ్ళయినా — ఏ స్వల్పంగానైనా తీసుకోరాదనీ కొందరి అభిప్రాయం. అదే శుష్కోపవాసం. దప్పిక భరించలేని వారు కొంచెం నీళ్ళు త్రాగి తృప్తి పడతారు ప్రాణాలు బిగబట్టి 'ఎప్పుడు తెల్లవారుతుందా? ఎప్పుడు ఆహారం నోటికి అందుతుందా?' అని యెదురు చూస్తూ ఉంటారు. కొందరు ఆకలికి తట్టుకోలేక రాత్రి పూట ఫలహారం చేసి, ఉపవాసం చేసినట్లు తృప్తి పడతారు. అన్నం విడిచిపెట్టి మరే ఫలాహారం చేసినా ఉపవాస ఫలం దక్కుతుందని తలచి కొందరు పగలూ, రాత్రి కూడా ఫలహారం చేసి ఉపవాసం చేసినట్లు తృప్తి పడతారు. ఏకాదశినాడు ఉపవాసమున్నందువల్ల వచ్చే పుణ్యానికి వారు ఎదురు చూస్తూ ఉంటారు



అయితే వీటిలో సరియైన పద్ధతి యేది? అనే ప్రశ్న కలగడం సర్వ సాధారణం!

పచ్చి మంచినీళ్ళయినా త్రాగకుండా ప్రాణాలు బిగబట్టుకొని నిర్బంధంగా ఉన్న ఉపవాసం ప్రశస్తమైనది కాదు. నిర్బంధంగా కాక సాభిలాషగా చేసే ఉపవాసమే ఉత్తమమైనది. కావలసినట్లు అన్నం మాత్రం విడిచి — యితర పదార్థాలను తీసుకొనడం కూడా సరియైన పద్ధతి కాదు.

ఉపవాసం ఉండే దినమున విష్ణుదేవుని పాదోదకాన్ని, తీర్థాన్ని స్వీకరించవచ్చును. వానివల్ల దోషమేమీ ఉండదు. ఈ క్రింది శ్లోకాలను గమనిస్తే నాడు వేటిని స్వీకరించవచ్చునో తెలుస్తుంది—

"విష్ణోః ప్రసాదం తులసీం
తీర్థం చాపి ద్విజోత్తమః
ఉపవాస దినే చాపి
ప్రాశ్నీయా న్నియతః స్వయమ్.
ఉపవాసాది కాలేషు
విష్ణు తీర్థం నివేదితమ్,
ప్రాశ్నా దామలకం మాత్ర
మథవా బదరీ ఫలమ్"

ఉపవసించిన దినంలో విష్ణుదేవుని పాదోదకాన్ని, తులసినీ స్వీకరించ వచ్చును. నాడు నియతుడై ఉండవలెను. నాడు విష్ణుదేవునికి నివేదన చేసిన ప్రసాదాన్ని కూడా స్వీకరించవచ్చును. దోషం లేదు. కాని, ఆ ప్రసాదాన్ని సంతృప్తిగా స్వీకరించ కూడదు. ప్రాణధారణకోసం ఉసిరికకాయంత గాని, లేక రేగుపండంత గాని గ్రహించ వచ్చును. అంతకంటె ఎక్కువగా స్వీకరిస్తే మాత్రం ఉపవాస ఫలం ఉండదు. ఇది ప్రాచీనులు చేసిన ఏర్పాటు.

కన్య:— ఆదాయానికి లోపముండదు. అనుకున్న పనులు నెరవేరకపోవు. ఆరోగ్యం మాత్రం లోపంగానే ఉంటుంది. మంత్ర తంత్రాలు, జపాలు అవసరం కావచ్చు. శాంతికై, ఔషధ, దాన, జపాదులు శాస్త్రసమ్మతం.అనుష్ఠింపదగినవి. ఉద్యోగి, వృత్తులు యథాతథంగా జరుగుతవి. స్త్రీలకు :— సంఘగౌరవం, రాజకీయంగా ఆదరణ లభించగలదు.

తుల:— మాటలతో, మిత్రులతో కలిసిమెలిసి మెలగటంలో, ఎంత సౌమ్యంగా ఉంటే అంతమంచిది. ధనం, ఖర్చు పెట్టే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. అధికవ్యయం అనర్థదాయకం గదా! వ్యాపార వృత్తులలో, చాలాకాలంగా కలసి, మెలసి ఉంటున్న వారు, దూరంగా పోవటం సంభవం. స్త్రీలకు :— గౌరవం పెరగటం, సంపాదనా విషయంలో అనుకూలత సంభవమయ్యేవారం.

వృశ్చికం:— చక్కగా మాటలాడటం, చక్కగా పనులు చేయటం, అనుకున్న వ్యవహారాలు, అనుకున్నట్లు నెరవేర్చటం, మీకు అలవాటు. అలాగే కృషి చేయండి. ఎంత కష్టిస్తే అంతమంచిది. సొంతంగా వ్యాపారం చేయవలెనను తలంపు కార్యరూపం దాల్చడానికి యింకాకొంత కాలం పడుతుంది. ఆదాయం మాత్రం మీ అంచనాను మించి మీకు లభిస్తుంది. స్త్రీలకు :— ఏ విధంగా చూచినా, లోపంలేదు. కళారంగంలో చాలమందికి అవకాశాలుంటాయి.

ధనుస్సు:— మీకు మంచి ప్రకాశం చేకూర్చగల దినాలు. పరుల ప్రకాశానికి కూడా మీరు కారకులవుతారు. మీకు భూముల వల్ల ఆదాయం, జాయింటు వ్యాపారం ఫలవంతం కావటం, మీ ప్రజ్ఞ రాణించటం ఈవార విశేషం. దైవానుకూలత, గ్రహానుకూలత గలవారం. స్త్రీలకు :— సాహిత్య కళారంగ ఖ్యాతి అతిశయిస్తుంది. బంధు సహాయం లభించగల వారం.

మకరం:— విద్యార్థులకు, విద్యార్జనలో, క్రీడా రంగంలో, సాహితీపరమైన పోటీలలో,మంచిగౌరవ లభిస్తుంది.చాలమందికి ఏదోవిధంగా, ఏదోకారణంగా విదేశీపర్యటనావకాశాలులభించగలవు.ధనాదాయంలో, ఏమాత్రం లోపం కనిపించదు. ఇంటిలో శుభ కార్యానుచరణ విషయమై, సంభాషణలుండగలవు. స్త్రీలకు :— నగలు, నూతన వస్త్రసేకరణకు అవకాశం, లభించగలదు.

కుంభం:— కళారంగంలో మీ ఖ్యాతి అతిశయిస్తుంది. ఆర్థికంగా మీకు అనుకూలత ఏర్పడుతుంది. అయిన వారి మూలాన నూతనావకాశాలు లభించగలవు. చేయిజారిపోయిన ధనం గాని, అప్పుగా ఇతరుల కిచ్చిన డబ్బు యింకా చేతికందే అవకాశం లేదు. ఆరోగ్యం యింకా కుదుటబడలేదని చెప్పవచ్చు. స్త్రీలకు :— అధికకార్యభారముండగలదు. ఉద్యోగంలో ఎంతైనా జాగ్రత్తగా ఉండటం అవసరం.

మీనం:— చాలకాలంగా, ఆలోచనతో మాత్రం మిగిలిపోయిన విషయాలు, క్రమంగా కార్యరూపం దాల్చేకాలం దగ్గరపడింది. ఆలోచించి, కార్యరంగానికి దిగండి. అంతా అనుకూలంగా ఆనందదాయకంగా ఉండగలదు. వ్యాపార విస్తరణ కార్యక్రమం ఫలవంతం. స్త్రీలకు :— సర్వవిధాలా అనుకూలతగలదు. వృత్తిలో మేలు సమకూడగలదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఫాలాక్షుని డైరీ

కులాంతర వివాహం

కర్నూలులో ఓ పుస్తకాలషాపు సొంతదారుడు రాములు అనే హరిజన యువకుడు యశోధర అనే ఓ అనాధను కులాంతర వివాహం చేసుకున్నాడట. యశోధర అనాధ శరణాలయంలో పెరిగిపెద్దదయిన ఆమెట. సెట్టిబలిజ కులానికి చెందినదట. రాములు తండ్రి శ్రీ సముద్రపు శ్రీ మహావిష్ణువుగారు రీజనల్ ఎంప్లాయిమెంటు ఆఫీసరుగా పనిచేసి యిటీవలే వుద్యోగ విరమణ చేశారట. ప్రభుత్వం యీ జంటకు తామివ్వ ప్రకటించిన కులాంతర వివాహాల కానుక వెయ్యి రూపాయలూ యిచ్చేసిందట!

సిగరెట్లు అమ్మకం!

దేశంలో సిగరెట్ల అమ్మకం, వుత్పత్తి పెరిగిపోతోందట. "ధూమపానం ఆరోగ్యానికి హానికరం" ముద్రో అనే రొదలో పక్కనవున్నా, ఆహా! అనుకుంటూ తాము సృష్టించే ధూమమేఘాలకు తామే మురిసిపోయే వారెక్కువవుతున్నారట. మన దేశంలో 1978 వ సంవత్సరంలో 7144 కోట్ల 80లక్షల సిగరెట్లు వుత్పత్తి అయ్యాయట. 1977 లో 6780 కోట్ల 65 లక్షలు మాత్రమేనట. స్త్రీలూ ముందంజ వేస్తున్నారు కదా మరి! హవ్వనా!!

కుక్కను చూసి మొరిగితే జరిమానా!

న్యూమెక్సికోలో ట్రోవరెడ్వర్డ్ అనే యువకుడు వాహ్యాళికి వెళ్ళి, అదారిన పోయే ఓ పోలీసుకుక్కను చూసి, ముచ్చటపడి, దాన్ని పలకరించాలనే వుబలాటంతో తానూ కుక్క భాషలో బవుభవు మన్నాడట. దాంతో ఆ కుక్కను పట్టుకు వెళ్తున్న పోలీసుగారాయన మీద కేసుపెట్టే, జడ్జిగారా ట్రోవరెడ్వర్డ్సుకు 50 డాలర్లు అపరాదం విధిస్తూ "ఎడ్వర్డు కుక్కను అవమానించారు. సైగా కుక్క మనుషులను చూసి మొరగడం న్యాయంగాని, మనిషి కుక్కను చూసి కుక్కలా మొరగడం న్యాయంకాదు. ఇందుకే యీ అపరాధం" అని వ్యాఖ్యానించారట. మరి మనిషిని చూసి అరవని ఆ కుక్కకు ఏమి శిక్ష!!

ముసుగు మనుషుల దాడి!

ఖమ్మం జిల్లాకు చెందిన జెళ్ళచెరువు అనే గ్రామంలో మొన్న 9వ తేదీన ఎల్లపు మల్లయ్య అనే ఆయన్ని, ఆయన తండ్రిని ముసుగులు ముఖాలకు వేసుకున్న వ్యక్తులు కర్రలతోనూ, బరిసెలతోనూ బాది చంపేశారట. అడ్డొచ్చిన మల్లయ్య తల్లికి బలమైన గాయాలు తగిలాయట.

గర్భస్థ శిశువులపై పరిశోధనలు!

తల్లిగర్భంలో పెరుగుతూన్న శిశువుకు ఏదైనా చర్మ సంబంధ వ్యాధులున్నాయా అని కనిపెట్టడానికి వైద్యశాస్త్రం పూనుకుని, ఒకరకం పొడుగాటి ఫెటోస్కోప్ అనే సూదివంటి సాధనం కనిపెట్టారట. ఈ సూదివల్ల గర్భస్థ శిశువు చర్మం చిన్న ముక్కను వెలుపలికి లాగి, దాన్ని పరిశీలించి, ఆ శిశువుకు చర్మరోగాలున్నాయేమోనని పరిశీలించవచ్చట. ఇంకా యితర రోగాలు కనిపెట్టే సాధనాలు కూడా కనిపెట్టున్నారట విదేశ, విజ్ఞాన, వైజ్ఞాన నిపుణులు. అయ్యో! శిశువుపుట్టాక ఎలాగూ ఆ శిశువుకు డాక్టర్ల బాధలు తప్పవు. తల్లిగర్భాన వుండగా కూడా చర్మంపీకి, రక్తంలాగి ఆ శిశువును యీ విజ్ఞానం బాధ పెట్టాలా!

లోయలో పడిపోయిన శబరిమలై యాత్రికుల బస్సు!

కొట్టాయం వెళ్తున్న శబరిమల యాత్రికుల బస్సొకటి కేరళకు చెందిన ఎరుమెలి అనే ప్రాంతంలో మెలికలు తిరిగి కొండమీంచి దొర్లిపడిపోయిన కారణంగా భక్తులందరికీ బలమైన గాయాలుతగిలాయట. అయిదుగురు యాత్రికులు అక్కడికక్కడే మరణించారట. మరో యిద్దరు వైద్య సహాయమందేలోగా పోయారట. మిగతా 40 మంది వైద్య సహాయంతో వున్నారట.

ముసుగు దొంగలు!

నల్గొండజిల్లా చల్లూరు గ్రామానికి చెందిన పి. విశ్వనాథం అనే ఆయన యింటిమీద ముఖాలకు ముసుగులేసుకున్న వ్యక్తులు కొందరు పడి, ఆరో తారీఖురాత్రి ఆయన్ని కత్తిలో పొడిచిచంపి, ఆయన భార్యను, అత్తగారినీ కూడా పొడిచి, డబ్బు, నగలు తీసుకొని పారిపోయారట— పారిపోక్కడే కూర్చుంటారా!

కుటుంబంతో ఆత్మహత్యకుపాల్పడ్డ డాక్టర్!

ఆదాయంలేక, ఖర్చుతగ్గక, వేరేమార్గంలేక కర్నాటక రాష్ట్రం మండ్యజిల్లాకు చెందిన 60 ఏళ్ళ సుబ్బయ్యప్ప అనే డాక్టరు తన కుటుంబంతో బెంగుళూరుచేరి, ఓ హోటల్లో రూముతీసుకుని పాలలో ఎక్కువ నిద్రమాత్రలు కలిపి తాను త్రాగి, అందరికీ యిచ్చాడట. ఫలితంగా ఆయన కొడుకు 22 ఏళ్ళ శివశంకరం, భార్య 45 ఏళ్ళ శాంత చనిపోయారట. ఆయన, ఆయనకూతురు 14 ఏళ్ళ పుష్పలత ప్రమాదస్థితిలో ఆసుపత్రిపాలయ్యారట.

ప్రపంచంలో ఎక్కువ అమ్మే పత్రిక!

ప్రపంచంలో అధికంగా అమ్ముడు పోయే పత్రికలలో రీడర్స్ డైజెస్టు ఒకటట. 13 భాషలో అచ్చులయ్యే యీ పత్రిక 2 కోట్ల, 91లక్షల పన్నెండు వేల ప్రతులు అమ్ముడుపోతూందట. ఒక్క అమెరికాలోనే 1 కోటి77లక్షల 50 వేల ప్రతులమ్ముడవుతాయట. బాబురోయ్!

ఉత్తరాలు

ముఖచిత్రం

8—2—80 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం నటి రతి గారి అందంగా కన్పిస్తుంది. ఈ వారం లోకం పోకడ పత్రికకే హైలైట్.

టి. పద్మ, ఎస్ అన్నపూర్ణ, ఎస్. గాయత్రి, కె ప్రమీల [మొగల్తూరు]

8—2—1980 ముఖచిత్రం అందాలరాశి లాగే ఉంది ముఖచిత్ర నిర్ణయంలో మీరా తప్పటడుగేమో— మిగిలా పత్రికలు! కాని కొక్కిరి బిక్కిరి అక్షరాలతో వచ్చే మీ పత్రిక పేరు మాత్రం కొత్త వాసన చెప్తుంది

ఏ ఎస్. [నాయుడుపేట]

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 1 2 80 సంచికను మాధురి ముఖచిత్రంతో ఆకర్షణీయంగా వెలువరించారు. వ్యాసుల్ గారి లోకంపోకడ వారేనా చాలా బాగున్నాయి. పాలడుగు వెంకటేశ్వరరావు గారి "ఖా. కుర్చీ" కథ వెరైటీగా ఉంది. ఫిలింక్విజ్ ద్వారా మేము తెలుసుకోదగ్గ తెలియని విషయాలు ఎన్నో ఉంటున్నాయి.

సుబ్బారావురాజు, కుమారి సుజాత, కమల, లక్ష్మీకుమారి, శాలిని, మాధవి, బాలప్రసాద్, గోపీకృష్ణ [గూడూరు]

ధర్మపథం

అందాలరాశి రతి ముఖచిత్రంతో వెలువడిన 8—2—80వ నాటి పత్రికలో బాలసుగారి ధర్మపథం కథ దక్షిణా— ప్రయోజనం బోధించునంతగా ఉంది. అలాంటి కరుణామయుడు కళ్లల్లో మెదిలిన సామాన్యుని నలుగురు శిక్షకులో ఉషారే—వై— ఏది? మనుషుల్లో ఉన్నంతవరకు ఇంట్లో విద్యుత్ దీపాలు వెలగక వ్యాపారం లేక, ఇల్లంతా కారు చీకటి అలుముకోవటం క్షణంలో జరిగిపోయింది! కరెంట్ పోకడ — వాన రాకడ అను వీరాజీగారి సామెత నిజం అనిపించింది

ఆనాం, రాణి [ఖరగ్‌పూర్]

అందాల రాశి రతి ముఖచిత్రంతో వెలువడ్డ 8—2—80 నాటి పత్రికలో సామాన్యునిలాగు విచారించే వేళ ఈనాడు సామాన్యులే కాక ఎందరూ అనుభవిస్తున్న ఆ సమస్యకు దర్పణం. ఆ నలుగురు ఆ తాపాలకు శాపకు వినిపిస్తుందని, కనువిప్పు కలిగించాలని ఆశిస్తాను.

జి. రమేష్‌కుమార్ [విజయవాడ]

పిరియడ్

నటి రతి ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ఆనందముత్యాలు శ్రీ వెన్నెలకంటి రచించిన పద్యాలు చాలా అంత్రేటింగ్‌గా ఉంది

ఎ. సి. రామనాథరావు [మధిర]

8—2—80 నాటి పత్రిక అందాల రాశి రతి ముఖచిత్రంతో సగం మనస్సును రంజింపచేసింది. ప్రయాణం దిగిరావి శీర్షికలు రసవత్తరంగా నడుస్తున్నాయి. ఆంధ్రా పేపర్స్ లిమిటెడ్ ఏరాడు కరిగి నిజంగా పత్రికకే హైలైట్. కార్టూనులు చాలా గమ్మత్తుగా ఉన్నాయి. ప్రతి వారం ఇన్ని పొంపులతో పత్రిక స్టాండర్డును మెయింటెన్ చెయ్యడం ఎలా గొప్ప విశేషం. ధర్మపథం చక్కని మాణిక్యంలా మెరిసింది.

టి. సూర్యనారాయణ [పాలకొల్లు]

ప్రశిక్షణ వల్లభ రేవు నిర్వహించిన 'అంతర్జాతీయ బాలల సంవత్సరం' పండుగలో అనేకమంది బాలల పాల్గొన్నప్పటి దృశ్యం.



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna



"బుచ్చిబాబు" లో
అక్కినేని, జయప్రద ....


శ్రీ కుమారస్వామి ఫిలింస్
మహాలక్ష్మి
నిర్మాత: జ్యోతి కుమారస్వామి
సంగీతం: సత్యం
దర్శకత్వం: రాజాచంద్ర
ఈస్ట్మన్ కలర్
Bhavani
SREE PUBS
లక్ష్మీచిత్ర
శ్రీలక్ష్మీచిత్ర
విజయవాడ
సికింద్రాబాద్